సాహితీ వనరంగంపై వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

31-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 120, పేజీలు : 10+6 వెల : 6.50

హిమాచల్ సిజెగా జస్టిస్ రామచంద్రరావు
13లో

మణిపూర్ పరిస్థితిపై రాష్ట్రపతి జోక్యం కోరిన కాంగ్రెస్

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

## కుల, ప్రాంత, పార్టీ రహితంగా అభివృద్ధి

## ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు

## 95 శాతంపైగా హామీల అమలు పూర్తి: సిఎం జగన్



**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు నడుస్తోందని సిఎం వైఎస్ జగన్ స్పష్టం చేసారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంలోను. అంతకు ముందు ఎన్నికల ప్రణాళికలోను చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసామన్నారు. అందరికి మంచి జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికి కచ్చితంగా సంక్షేమాన్ని అందిస్తామన్నారు.ఎన్ని సందర్భంలో ఇచ్చిన హామీలన్నింటిని దాదాపు పూర్తి చేసానన్నారు. మెనిఫెస్టోలో చెప్పకుండానే అనేక పథకాలను అమలు చేసామన్నారు. కులం, పార్టీ,ప్రాంతం చూడమన్నారు. గాంధీ కలలుగన్న స్థానిక పాలనను సచివాలయ వ్యవస్థ రూపంలో తెచ్చి ప్రభుత్వ సర్వీసులను ప్రజల గడప వద్దకు చేర్చి చరిత్ర సృష్టించామన్నారు.

సంక్షేమ పథకాలతో సహా ప్రభుత్వంతో ఏ పని అయినా అర్హత ఉన్న ఎవరైనా రైట్ రాయల్‌గా వెళ్ళి తమ పనిచేయమని కోరవచ్చున్నారు. వైకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిఎం జగన్ ట్విటరు వేదికగా చేసిన ట్వీట్‌లోను, సిఎంవో ద్వారా విడుదలైన ప్రకటనల్లో సిఎం జగన్ తన నాలుగేళ్ల పాలనకు ఎంతగానో సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో అఖండ మెజార్టీతో విజయం సాధించి, సంక్షేమ పాలన పూర్తి చేయడం వెనుక నిరంతరం మీ అండ ఉండటం సంతోషంగా ఉందన్నారు.మీరు చూపిన ప్రేమ,మీరు అందించిన ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు అవుతోందన్నారు. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గడిచిన నాలుగేళ్లలో 95 శాతానికిపైగా హామీలు అమలు చేసామన్నారు. ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. రాబోయే రోజుల్లో మీకు మరింతగా సేవ చేస్తానన్నారు. మీ ప్రేమాభిమానాలు నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.మీకు సేవ చేసే భాగ్యాన్ని నాకు కల్పించినందుకు మరొక్కసారి అందరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ట్వీట్‌లో స్పష్టం చేసారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.ఈ నాలుగేళ్లలో పజల ఖాతాల్లోకి నేరుగా రూ.రెండులక్షలకోట్లు వరకు ,పరోక్షంగా సుమారు రూ.1లక్షకోట్లు వరకు జమ చేసామన్నారు.రాష్ట్రంలోని 98శాతం ఇళ్ళకు ఏదో ఒక విధంగా ప్రభుత్వ పథకాలు అందాయని సిఎం జగన్ వివరించారు. ప్రజలకు ఏ కష్ట మెచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందన్న ≫2



## ఈదురు గాలులు..
# భారీ వర్షాలు

### రాష్ట్రంలోని పలు ప్రాంతాలు జలమయం
### విరిగిన చెట్లు, ఒరిగిన విద్యుత్ స్తంభాలు
### స్తంభించిన జనజీవనం

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో మంగళవారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసాయి.దీంతో పలు ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లింది.అత్యంత వేగంగా ఈదురు గాలులు వీయడంతో చెట్లు విరిగి పడ్డాయి,. విద్యుత్తు స్తంభాలు ఒరిగాయి. దాంతో విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. బాపట్ల జిల్లాలో ఈదురుగాలులకు విద్యుత్తు సర ఫరా నిలిచిపోయింది.ఈ ≫2

## మైసూరు వద్ద ఘోర ప్రమాదం...
# 9 మంది దుర్మరణం
### మృతులంతా సంగనకల్‌వాసులే..

**బళ్లారి, మే30, ప్రభాతవార్త ;** వారంతా ఒకే కుటుంబ సభ్యులు. చిన్న వ్యాపారం చేసుకొని జీవనం సాగించే మధ్య తరగతి మనుషులే.... పిల్లలకు స్కూళ్ల సెలవులు ఉన్నందున విహార యాత్రకు తాలూకాలోని సంగనకల్ నుంచి మైసూరుకు వెళ్లారు. తిరిగొస్తుండగా సోమవారం టి.నర్సీపుర వద్ద వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు ఎదురుగా వస్తున్న ఓ ప్రయివేట్ బస్సును ఢీకొనడంతో తొమ్మిది మంది దుర్మరణం చెందిన ఘటన జరిగింది. ఘటనా సమాచారం తెలియగానే సంగనకల్ గ్రామంలో మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు స్థానిక ప్రజలు ఒక్కసారిగా చలించిపోయారు. కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి. ప్రమాదంలో వారు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు ఛిద్రం కాగా, ప్రయాణిస్తున్న మంజునాథ్(35), పూర్ణిమ(30), సందీప్(24), సుజాత(40), కొట్రేష్(45), గాయత్రీ(35), పిల్లలు శ్రేయ(03), పవన్(10), కార్తీక్(08) అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదంతో ఘటనా స్థలంలోని రోడ్డు మార్గం రక్తసిక్తమయ్యింది. పోలీసులు హుటా హుటిన చేరుకొని పోలీసులు ≫2

# ఊర్లుగా జగనన్న కాలనీలు

## ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

## గూడు లేని పేదలందరికి పక్కాగా గృహాలు: మంత్రి జోగి రమేష్



మంగళవారం తిరుపతిలో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

**తిరుపతిరూరల్, మే30 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గూడు లేని పేదలందరికి పక్కా ఇళ్లు అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌లు అన్నారు. నవరత్నాలు సంక్షేమ పథకాలు ద్వారా పేదలందరికి ఇళ్లు అందించి, మెరుగైన జీవితం అందించుటకు కృషి చేస్తున్నారన్నారు. మంగళవారం స్థానిక మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో గృహ నిర్మాణ ప్రగతిపై గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఎండి లక్ష్మీషా, చిత్తూరు, తిరుపతి జిల్లాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లా మంత్రి, ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న గొప్ప కార్యక్రమం 'నవతర్నాలు-పేదలందరికి ఇళ్లు' కార్యక్రమమని తెలిపారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం అని, ప్రజల ముంగిటకు ప్రజా ప్రతినిధులు, అధికారులు వెళ్లి, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోగలుగుతున్నామని తెలిపారు. గ్రామస్థాయి సచివాలయం ద్వారా పరిపాలన ఏర్పాటుతో మంచి సేవలు ప్రజలకు అందిస్తున్నామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల పాలనాను దిగ్విజయంగా పూర్తి చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదర్శ వంతంగా నిలిచారని పేర్కొన్నారు. ≫2



మంగళవారం జమ్మలమడుగు బహిరంగసభలో నారా లోకేష్

# భయం నా బయోడేటాలో లేదు

## సహకరిస్తే పాదయాత్ర.. అడ్డుకుంటే దండయాత్రే..

### జమ్మలమడుగు బహిరంగ సభలో నారా లోకేష్

**జమ్మలమడుగు, మే 30, ప్రభాతవార్త:** టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్నివేధించారు, కొంతమందిని దారుణంగా చంపారు, ఇబ్బంది పెట్టిన వారు కడపలో ఉన్నా కంటోడియా పారిపోయినా వదిలిపెట్టను, పట్టుకొచ్చి లోపలేస్తా అని జమ్మలమడుగు బహిరంగ సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. భయం నా బయోడేటాలో లేదని, సహకరిస్తే పాదయాత్ర లేకుంటే దండయాత్రే అని నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు జగన్ అనేక హామీలు ఇచ్చాడు. గండికోట రిజర్వాయర్ బాధితులకు రూ.10లక్షలు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. తెదేపా ప్రభుత్వం రాగానే పునరావాస కాలనీల్లో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పక్కాగా అమలు చేస్తాం, సిసి రోడ్లు, గుడి, బడి, తాగునీరు, కుటిర పరిశ్రమలు, పాడి పరిశ్రమలు ఇలా అన్ని వసతులు కల్పిస్తామన్నారు. జమ్మలమడుగులో పుట్టా, మా నాన్న ఇక్కడే డాక్టర్‌గా పని చేశారు. పులివెందులకు ధీటుగా జమ్మలమడుగు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన సిఎం గుండు సున్నా చేశారన్నారు.

పులివెందులలో బస్‌స్టాండ్ కట్టలేని వాడు జమ్మలమడుగుని ఏం అభివృద్ధి చేస్తాడని విమర్శించారు. మేము అధికారంలోకి వచ్చినవెంటనే శనగ రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. క్వింటాకు రూ.6500 ఇచ్చి ప్రతి గింజా ≫2

# సిఎం జగన్‌తో జవహార్‌రెడ్డి భేటీ

**విజయవాడ, మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహరరెడ్డి మంగళవారం కలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా నాలుగేళ్ల కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు జగన్‌ను జవహర్‌రెడ్డి అభినందించారు. అధికార యంత్రాంగం పట్ల నిర్మాణాత్మకంగా, ప్రోత్సహ దిశలో అందిస్తున్న సహకారం వలనే పలు అభివృద్ధి పనులను అన్ని స్థాయిల ఉద్యోగులు చేయగలుగుతున్నారని సిఎస్ సిఎం జగన్‌ను అభినందించారు.నిర్దేశిత అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేస్తామన్నారు. సిఎంను సీఎస్ జగన్ కలుసుకున్న తరువాత సీఎంవోలోని సిఎం జగన్ కీలక కార్యదర్శులు పూనం మాలకొండయ్య, కె.ధనుంజయ్‌రెడ్డి,రేవు ముత్యాలరాజు, అదనపు కార్యదర్శి డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా కూడా ఉన్నారు.

సిఎం జగన్ నాలుగేళ్ల పదవి కాలాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రులు బొత్స, ఆదిమూలపు,జోగి రమేష్, మెరుగు నాగార్జున, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, ఉపముఖ్యమంత్రులు కొట్టు సత్యనారాయణ, బూడి ముత్యాలనాయుడు, నారాయణ స్వామి.మంత్రి గుడివాడ అమర్నాథ్, తదితరుల అభినందించారు. సిఎం జగన్ 2024 ఎన్నిక తరువాత 175కి 175 స్థానాలతో అధికారంలోకి వస్తారని తెలిపారు.



ఏలూరులోని బిజెపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాకా సత్యనారాయణ, గారపాటి చౌదరి

# అజేయ ఆర్థిక శక్తిగా భారత్

## గత తొమ్మిదేళ్లలో దేశ బడ్జెట్‌ను 50 లక్షల కోట్లకు పెంచిన బిజెపి

### ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలన పూర్తి సందర్భంగా క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా

**ప్రభాతవార్త-ఏలూరు:** భారత దేశంలో సమర్ధవంతమైన పరిపాలన అందించడమే ప్రధానమంత్రి నరేంద్రమోడీ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రమ శిక్షణా సంఘం చైర్మన్ పాకా సత్యనారాయణ అన్నారు. అంతేకాకుండా బిజెపి హయాంలోనే భారత్ ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. ప్రస్తుతం భారత్ అభివృద్ధి చూసి ప్రపంచ దేశాలు భారత్ అస్తిత్వాన్ని కోరుకుంటున్నాయని చెప్పారు. గత 9 ఏళ్ళ పాలనలో దేశ ఆర్థిక బడ్జెట్‌ను రూ.50 లక్షల కోట్లకు పెంచగలిగిన ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో నరేంద్రమోడీ పాలన చేపట్టి 9 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఏలూరులోని జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరితో కలిసి సత్యనారాయణ మాట్లాడారు. భారత దేశాన్ని ప్రపంచంలోనే 3వ ఆర్థిక వ్యవస్థగా స్థిరపరిచేందుకు మోడీ కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగానే అనేక ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు.

మోడీ అమలు చేసిన సంస్కరణల వల్ల ఏడు దశాబ్ధాల చరిత్ర కలిగిన బ్రిటన్ దేశాన్ని వెనక్కి నెట్టి భారత్‌ను 5వ స్థానంలోకి నిలిపారన్నారు. 2014వ సంవత్సరంలో అప్పటికాంగ్రెస్ ప్రభుత్వం రూ.14 లక్షల 25 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా ప్రస్తుతం 2023వ సంవత్సరంలో దేశ ఆర్థిక బడ్జెట్‌ను మోడీ ఆధ్వర్యంలో రూ.50 ≫2

# పతకాలు 'గంగ' పాలు!

- ఢిల్లీ పోలీసుల వైఖరికి నిరసనగా పతకాలు గంగానదిలో కలిపేస్తామన్న రెజ్లర్లు
- మళ్లీ అడ్డుకున్న పోలీసులు
- ఆమరణ దీక్షకు సిద్ధమన్న ఆందోళనకారులు



మంగళవారం హరిద్వార్ జిల్లాలోని హర్‌కి పౌరి వద్ద రెజ్లర్లు

**న్యూఢిల్లీ, మే 30:** రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరన్‌సింగ్‌కు వ్యతిరేకంగా రెజ్లర్లు తమ పోరాటాన్ని మరింత ముమ్మరంచేశారు. కొత్త పార్లమెంటు ప్రారంభోత్సం సందర్భంగా అక్కడికి వెళ్లేందుకు యత్నించిన రెజ్లర్లను అడ్డుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత వారు ఆందోళన చేస్తున్న జంతర్‌మంతర్‌వద్ద గుడారాలను తొలగించి ధర్నాకు అనుమతి ఇవ్వబోమని ఢిల్లీ పోలీసులు తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలోనే భవిష్యత్ కార్యాచరణపై రెజ్లర్లు కీలక ప్రకటన చేశారు. ఇన్నేళ్లు తాము కష్టపడి సాధించిన పతకాలను ఎటువంటి అర్థం లేకుడా పోయిందని రెజ్లర్లు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకోసమే తాము గెలుచుకున్న పతకాలను హరిద్వార్‌లోని గంగానదిలో కలిపేస్తామని ప్రకటించారు. ఆ తర్వాత ఇండియాగేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని తెలిపారు. మహిళా క్రీడాకారులుగా తమకు ≫2



## పద్మశ్రీలు, ఖేల్‌రత్నలు వెనక్కి!

### మణిపూర్‌లో శాంతి కోసం అమిత్‌షాతో క్రీడాకారులు

**ఇంఫాల్, మే 30:** మణిపూర్‌కు చెందిన జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు తమ రాష్ట్ర ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించి శాంతిస్థాపన జరక్కపోతే తాము సాధించిన పతకాలను వాపసుచేస్తామని హెచ్చరించారు. మణిపూర్‌కు చెందిన 11 మంది విజేతలుగా వచ్చిన క్రీడాకారులు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు రాష్ట్రంలో జరుగుతున్న హింసాకాండపై ఆందోళన ≫2

## మాస్కోపై డ్రోన్ల దాడి, ఉక్రెయిన్ పనే అంటున్న రష్యా

13లో

31-05Pg2exHMNWJQE:Layout 1 5/31/23 12:38 AM Page 1





మంగళవారం రాష్ట్రపతి భవన్‌వద్ద కాంబోడియా రాజు నోరోడోమ్ సిహమోనికి రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ ప్రభృతులు స్వాగతం పలికిన దృశ్యం

# ఊర్లుగా జగనన్న కాలనీలు

పాదయాత్రలో గూడు లేని పేదలు బాధ చూసి, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం 24లక్షల మందికి ఇండ్ల స్థలాలు ఇచ్చి సుమారు 22లక్షల ఇళ్లు కట్టిస్తున్నారని తెలిపారు. జగనన్న కాలనీలు ఊర్లుగా మారబోతున్నాయన్నారు. రానున్న జూలై నెలలో దేశంలో ఎక్కడా లేని విధంగా 5లక్షల ఇళ్లలో సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టడం జరుగుతుందన్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్ల పనితీరు బాగా ఉందన్నారు. ప్రతి శనివారం హౌసింగ్ డేగా మనం తప్పనిసరిగా తక్కువ పురోగతి ఉన్న ప్రాంతాలను సందర్శించి, వారిని మోటివేట్ చేసి ఇళ్ల నిర్మాణంలో పురోగతి ఉండేలా చూడాలన్నారు.

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సామూహిక గృహ ప్రవేశాల లక్ష్యంగా రాష్ట్రంలో 5,10,570 ఇళ్ల నిర్మాణం కాగా తిరుపతి లక్ష్యం 23,663గా నిర్ధేశించారన్నారు. ఇప్పటికే 15,512 పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణం జరిగిందని, జూలై నాటికి జిల్లా లక్ష్యం చేరుకుంటామన్నారు. లబ్ధిదారులకు 35వేల ఋణ సదుపాయం అందించే కార్యక్రమాన్ని పొదుపు సంఘాలు, బ్యాంకుల ద్వారా మెప్మా, డిఆర్డీఎ ద్వారా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో రోజుకు 150 స్టేజీ కన్వర్షన్‌లు జరిగేలా చర్యలు చేపట్టామని, వీటిని 300 స్టేజి కన్వర్షన్‌లు ప్రతిరోజు జరిగేలా ప్రణాళిక బద్ధంగా పని చేయడానికి అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. తిరుపతి జిల్లాలో పిఎంవై గ్రామీన్ కేంద్ర పథకం కింద 5185 మంజూరు కాగా 2000 గ్రౌండింగ్ ఇంకా కావాలని, మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని, పురోగతిపై చర్యలు చేపట్టామని తెలిపారు. ఏప్రిల్ నాటికి చిత్తూరు జిల్లాలో 29,670 పూర్తి చేసినట్లు కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. స్పెషల్ సిఎస్ అజయ్ జైన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదలందరికి 21.20 లక్షల ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, హౌసింగ్ కోసం సుమారు 58000 కోట్లతో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కేంద్రం నుండి ఒక కోటి 20లక్షల ఇళ్లలు దేశంలో మంజూరు చేస్తే మనకు 18శాతం ఇళ్లల కేటాయింపు జరిగింద న్నారు. కేటగిరి 3కింద ఉన్న ఇళ్లకు ఐసిఐసిఐ బ్యాంకు అకౌంట్‌లు కాంట్రాక్టర్లతో అగ్రిమెంట్ ఏర్పాటుతో లబ్ధిదారులకు ఓపెన్ చేయించాల న్నారు. వంద ఇళ్లలు వున్న కాలనీలకు స్వాగత ఆర్చి, ఇంకుడు గుంతలు, విద్యుత్ కనెక్షన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు, మేయర్లు శిరీష, ఆముద, ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఆదిమూలం, సంజీవయ్య, ఎమ్మెల్సీలు, తిరుపతి నగరపాలక కమీషనర్ హరిత, ఇన్‌చార్జి జెసి శ్రీనివాసరావు, చిత్తూరు జెసి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

భరోసా ఇవ్వగలిగామన్నారు. ఇంకా మంచి చేయడానికి మీ ముఖ్యమంత్రిగా, కుటుంబసభ్యుడిగా మరింత తాపత్రాయపడుతున్నామన్నారు. ప్రజా శ్రేయస్సు, రాష్ట్రాబివృద్ధే లక్ష్యంగా పరిపాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి సీఎం జగన్ ధన్యవాదాలు తెలియచేసారు. రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు, రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు. రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెనుకంజవేయదని స్పష్టం చేసారు. రైతు బాగుం టేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఆ ఉద్దేశంతోనే రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామనా న్నరు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లులేని వారి కోసం ఇళ్ల పట్టాల కార్యక్రమం ద్వారా 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేపట్టామన్నారు. రెండో దశలో పేదలకు ఇళ్లు అందించే కార్య క్రమాలు పూర్తి చేస్తామన్నారు. ప్రతి నెలా ఒకటో తేదినే అర్హులందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు. అమరావతిలో ఆర్-5 జోన్‌లో 51వేల మందికి ఇళ్ల పట్టాల స్థలాలను అందించామన్నారు. పేదలకు ఇళ్లపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ల నిర్మాణం కోసం వెచ్చించామన్నారు, రూ.25 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు. టిడ్కో ఇళ్లను నిర్మించి లబ్దిదారులకు అందిస్తు న్నామన్నారు.

తమ పార్టీ ఎన్నికల ప్రణాళికను ఒక పవిత్ర గ్రంథంగా భావించిందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ. క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి, వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరి స్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్త నాలు, పురుగుమందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయ సహాయకులు అందు బాటులో ఉంటున్నారన్నారు. ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు. ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు, సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తకు ్కవ ధరకు పంటను అమ్ముకోవాల్సి న పరిస్దితి ఉంటే, మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టు బాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఇదంతా కుడా జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో జరుగు తుందన్నారు. ఇవన్ని కుడా రైతు భరోసా కేంద్రాల పరిధిలోకి తీసుకుని వచ్చే దిశలో చాలా అడుగులు ముందుకు వేస్తూ వస్తున్నామన్నారు.

# భయం నా బయోడేటాలో లేదు

కొంటామని చెప్పి మోసం చేశారన్నారు. 1500 టిడ్కో ఇళ్లను కడితే మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్‌దన్నారు. టిడిపి గెలిచిన వెంటనే టిడ్కో ఇళ్లు పూర్తి లబ్ధిదారులకు ఇస్తామన్నారు. గండికోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసింది టిడిపి అని కొండాపురం మండలంలోని గండికోట పునరావాస కాలనీల్లో మౌలిక వసతులు కల్పించిందీ టిడిపి అని గుర్తు చేశారు. ఎర్రగుంట్లలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం టిడిపి హయాంలో రూ.109 కోట్లు మంజూరు చేస్తే ఆ పనులు నిలిపివేసింది వైసీపీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. చేనేతపై జీఎస్‌టీ భారం లేకుండా చేస్తాం, మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందజేస్తామన్నారు. గతంలో ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొచ్చి ఉమ్మడి కడప జిల్లాను అభివృద్ధి చేసింది టిడిపి, పులివెందులకు నీల్లు ఇచ్చిన దమ్మున్న నాయకుడు మన చంద్రన్న అని కొనియాడారు.



మంగళవారం పరిద్వార్‌లోని హార్‌కిపౌరి ఘాట్‌దవద్ద గంగానదిలో పుణ్యస్నానాలు చేయడానికి భారీసంఖ్యలో చేరిన భక్తులు

# ఈదురు గాలులు..భారీ వర్షాలు

రోజు పలువురు మూత్ర పిండాల వ్యాధిగ్రస్తులు బాపట్ల ఆస్పత్రికి డయాలసిస్‌కు వచ్చారు. ఈదురుగాలులకు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో డయాలసిస్ సేవలు నిలిచిపోయాయి. ఒంగోలు నగరంతో పాటు ఆ జిల్లాల్లో పలు ప్రాంతాలు ఇటుగాలులు, అటు జోరు వానతో ప్రజా జీవనం స్ధంభించింది. ఎన్టీఆర్ విజయవాడ జిల్లా, కృష్ణాజిల్లా, ఏలూరు, పశ్చిమ గోదావరి, విశాఖ, శ్రీకాకుళం, పల్నాడు జిల్లాల్లో పలు ప్రాంతాల్లో ఈదురు గాలుల ప్రభావం కన్పించింది, చెట్లు, విద్యుత్తు స్ధంభాలు రోడ్లపైకి ఒరగడంతో ఆయా ప్రాంతాల్లో కొద్ది సేపు రాకపోకలకు ఇబ్బంది కలిగింది. స్థానిక సంస్దలు స్పందించి అడ్డంకులు తొలిగించి. వాహనాల రాకపోకలను పునరుద్దరించారు.

**ఒంగోలులో ఉరుములు, మెరుపులతో కూడిన వాన**

**ఒంగోలు కార్పొరేషన్, మే 30, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా ఒంగోలులో వాతావరణంలో ఏర్పడిన మార్పులు కారణంగా నేడు భీకర ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈదురు గాలులు దాటికి పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. ప్రకాశం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఒంగోలులో ఒకేసారిగా వాతావరణంలో మార్పు వచ్చింది. అనుకోని విధంగా భారీ ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాల్లో నీరు చేరి నీటి మడుగులను తలపించాయి. నిన్నటి వరకు 45 డిగ్రీల ఉష్ణోగ్రతలతో వేసవి తాపం ఉక్క పూతలు ఎండ వేడిమితో ఇబ్బంది పడిన ప్రజలకు మంగళవారం ఉదయం నుంచి వాతావరణంలో వచ్చిన మార్పులతో వేడి నుంచి ఉపశమనం లభించింది.

# 9 మంది దుర్మరణం

గాయపడిన వారిని చికిత్సకై ఆస్పత్రిలో చేర్పించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమాచారం తెలుసుకుని ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్న రూరల్ క్షేత్రం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి బి.నాగేంద్ర చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఒక్కసారిగా మంత్రి నాగేంద్ర వద్దకు వచ్చి బోరున విలపించారు. వారిని సముదాయించిన మంత్రి నాగేంద్ర, విహార యాత్రకు వెళ్లి తిరిగిరాని లోకానికి చేరుకున్నారని విచారం వ్యక్తం చేశారు.

**మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు పరిహారం**

మృతిచెందిన వ్యక్తుల కుటుంబాల సభ్యులకు రూ.2 లక్షలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రకటించాయి. ఈనెల 27వ తేదీన బళ్లారి నుంచి మైసూరుకు మంజునాథ్ కుటుంబం రైలులో వెళ్లింది. అక్కడ అద్దెకు కారు తీసుకొని చుట్టుపక్కల పర్యాటక కేంద్రాలను, దేవస్థానాలను సందర్శించి మలేమాదేశ్వర దేవస్థానం దర్శనం చేసుకొని తిరిగి రైలులో బళ్లారికి రావాల్సి ఉంది. అయితే మార్గమధ్యలో ఓ ప్రయివేట్ బస్సు రూపంలో మృత్యుశకటం వారిని బలి తీసుకోవడం క్షణాల్లో జరిగిపోయింది. ఘటనలో గాయపడిన పిల్లలు పునీత్(06), పవన్(07), జనార్ధన్(42) తీవ్రంగా గాయపడ్డారు. మైసూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:30/05/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 759341
2nd Prize Rs.7000/- 91093
3rd Prize Rs.3500/-
05625 11283 12735 26842 27660
38816 53804 55280 76572 89906
4th Prize Rs.200/-
0266 0696 1391 2244 2694 3712 4450
5180 5665 6776
5th Prize Rs.100/-
1571 2394 2449 2600 4196 4866 5549
6632 8668 9102
6th Prize Rs.50/-
0053 1037 2568 3911 5382 6885 9069
0140 1062 2578 4133 5502 6973 9096
0214 1327 2746 4538 5702 7163 9143
0308 1456 2836 4589 5892 7260 9312
0352 1465 2877 4652 5924 7426 9354
0483 1585 3145 4703 5949 7452 9389
0660 1776 3332 4710 5954 7465 9510
0712 1850 3356 4844 6118 7550 9603
0833 1972 3494 4873 6430 7674 9604
0894 2030 3527 4902 6514 8417 9671
0908 2133 3682 4935 6539 8430
0923 2305 3824 5103 6560 8499
0999 2310 3827 5134 6719 8530
1005 2423 3832 5186 6733 8582
1035 2495 3870 5292 6818 8799

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 116279
2nd Prize Rs.7000/- 27920
3rd Prize Rs.3500/-
01588 12285 15242 23916 32755
44337 60389 75983 87348 96753
4th Prize Rs.200/-
0599 0927 1361 2140 4508 6351 6571
6733 7779 8687
5th Prize Rs.100/-
0220 0398 0633 2611 3077 5251 6250
6973 6989 8312
6th Prize Rs.50/-
0178 1170 2979 4506 6157 7762 9140
0230 1339 3003 4591 6215 8048 9262
0323 1446 3197 4872 6285 8265 9338
0499 1582 3401 4874 6312 8468 9539
0501 1596 3677 4932 6469 8474 9549
0605 1847 3712 4984 6812 8554 9559
0768 2031 3898 5110 6885 8563 9628
0903 2033 3999 5184 6970 8635 9664
0997 2041 4005 5326 6985 8719 9702
1041 2220 4041 5524 7011 8741 9959
1059 2277 4109 5615 7209 8749
1135 2286 4197 5618 7246 8834
1158 2294 4304 5638 7450 8982
1163 2359 4371 5907 7467 9101
1166 2625 4440 5909 7733 9117

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:30/05/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 175567
2nd Prize Rs.7000/- 94308
3rd Prize Rs.3500/-
13698 15350 44999 49018 58624
64438 76282 78135 90071 94815
4th Prize Rs.200/-
1568 2173 4842 5171 5256 6083 6958
7182 7725 8237
5th Prize Rs.100/-
0231 0290 0756 2026 2029 6385 7338
7760 8426 8640
6th Prize Rs.50/-
0004 1378 3068 4995 6680 7978 9372
0061 1424 3214 5230 6734 8053 9394
0162 1446 3479 5265 7187 8261 9452
0224 1630 3673 5329 7194 8328 9481
0268 1655 3963 5375 7267 8383 9522
0273 1739 3964 5410 7273 8464 9816
0435 2043 3989 5424 7302 8496 9882
0541 2096 4126 5484 7365 8532 9957
0588 2187 4179 5749 7416 8726 9979
0624 2382 4498 5761 7442 8970 9995
0696 2514 4588 5974 7498 9049
0739 2850 4686 6032 7611 9073
0868 2916 4712 6386 7819 9219
0980 2948 4759 6528 7839 9268
1242 3049 4774 6562 7936 9315

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 853723
2nd Prize Rs.7000/- 96453
3rd Prize Rs.3500/-
11896 35894 48611 53742 53754
56736 58055 79078 84111 91511
4th Prize Rs.200/-
0878 2601 4757 5888 5990 6616 8523
8671 9260 9987
5th Prize Rs.100/-
0902 0986 3957 5659 6598 7817 7828
8154 9370 9810
6th Prize Rs.50/-
0230 1785 3037 4217 5627 7427 8633
0336 1981 3141 4229 5738 7495 8902
0413 2066 3279 4416 5926 7567 9015
0521 2164 3633 4502 6049 7594 9040
0630 2200 3642 4650 6061 7738 9173
0669 2205 3696 4903 6253 7822 9318
0726 2279 3705 4956 6346 7949 9478
0836 2470 3761 5049 6974 7953 9567
0842 2640 3838 5068 7093 8048 9657
0927 2646 3887 5208 7103 8267 9955
1100 2684 3903 5220 7233 8329
1387 2701 3993 5242 7365 8391
1614 2926 4005 5300 7366 8416
1740 2964 4018 5305 7385 8478
1772 2977 4148 5307 7421 8551

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:30/05/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 464184
2nd Prize Rs.7000/- 82541
3rd Prize Rs.3500/-
07774 16767 25816 27315 68482
78950 79401 88403 91132 98427
4th Prize Rs.200/-
0370 2450 4087 4317 4973 7102 7919
8651 8990 9427
5th Prize Rs.100/-
0496 3782 3785 4515 4682 5568 5898
5992 6512 9490
6th Prize Rs.50/-
0236 1691 3447 5209 6390 7304 8825
0357 1866 3599 5264 6395 7329 8829
0532 1886 3619 5298 6401 7394 8975
0759 1934 3808 5464 6425 7525 9057
0831 2127 3872 5505 6436 7642 9204
1022 2243 3995 5928 6501 7746 9226
1077 2471 4038 5952 6690 7908 9228
1282 3020 4114 6027 6871 7949 9388
1365 3071 4513 6149 6959 8141 9653
1447 3121 4754 6173 6984 8376 9705
1474 3128 4783 6180 7064 8388
1528 3169 4903 6286 7067 8557
1600 3223 4959 6355 7167 8560
1606 3323 4982 6363 7220 8564
1644 3426 4990 6388 7232 8646

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 157935
2nd Prize Rs.7000/- 70044
3rd Prize Rs.3500/-
00164 08809 16376 18014 24683
44224 73872 83644 83758 88707
4th Prize Rs.200/-
0193 0656 1103 2924 3624 4266 4455
4924 9331 9642
5th Prize Rs.100/-
1573 2747 3810 3973 4253 4303 5285
6176 7210 8925
6th Prize Rs.50/-
0173 2078 4057 5408 6726 8180 9271
0196 2119 4191 5534 6852 8225 9406
0342 2217 4245 5590 6959 8307 9480
0358 2295 4348 5729 7190 8462 9573
0403 2352 4404 5735 7217 8523 9629
0614 2488 4491 5747 7318 8547 9703
0659 2596 4628 5791 7467 8735 9736
0770 3081 4746 5826 7594 8787 9923
1019 3201 4777 6031 7603 8808 9932
1116 3251 5115 6145 7797 8874 9986
1386 3419 5131 6354 7956 8896
1481 3467 5216 6369 7957 9141
1689 3527 5290 6490 8003 9215
1928 3777 5298 6582 8097 9241
2065 3957 5362 6636 8140 9262

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:30/05/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 168343
2nd Prize Rs.7000/- 15993
3rd Prize Rs.3500/-
07974 23287 28451 32792 57855
67471 67858 68715 71822 89476
4th Prize Rs.200/-
0838 1922 2746 3557 6652 7689 8100
8490 8988 9037
5th Prize Rs.100/-
0191 1149 1272 2912 3547 5395 5539
7789 8424 8737
6th Prize Rs.50/-
0159 1176 3387 4968 6576 7984 9553
0396 1184 3556 4986 6743 8048 9569
0431 1434 4028 5000 6796 8266 9588
0471 1750 4169 5018 6910 8384 9647
0581 2162 4311 5038 7000 8416 9706
0680 2165 4473 5133 7042 8514 9805
0681 2189 4511 5600 7159 8556 9824
0764 2228 4584 5619 7168 8558 9844
0785 2259 4614 5713 7169 8678 9873
0798 2362 4661 5985 7227 8707 9992
0870 2708 4740 6021 7325 8817
0944 2721 4826 6213 7399 9013
1082 2748 4867 6459 7569 9029
1105 2752 4872 6526 7811 9076
1164 3134 4876 6548 7879 9162

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 482726
2nd Prize Rs.7000/- 86479
3rd Prize Rs.3500/-
14915 16164 19937 22126 38442
50064 56922 62986 66072 87413
4th Prize Rs.200/-
1930 3003 3806 4615 5633 6673 7471
7760 8841 9210
5th Prize Rs.100/-
1100 1186 2724 4616 5168 5477 6513
6824 8114 8845
6th Prize Rs.50/-
0061 1607 3128 5014 6460 8269 9260
0173 1658 3154 5189 6802 8417 9393
0213 1834 3456 5278 6871 8454 9402
0310 1862 3816 5671 6875 8487 9529
0312 1876 3844 5687 7022 8510 9619
0341 1901 3856 5690 7061 8585 9664
0546 1936 4091 5728 7345 8675 9729
0576 2208 4192 5730 7509 8859 9791
0674 2363 4224 5915 7734 9078 9819
0908 2418 4262 6068 7753 9083 9982
0945 2438 4371 6087 7772 9163
0980 2529 4533 6111 7938 9238
1033 2607 4583 6155 8001 9239
1069 2744 4803 6193 8107 9244
1269 2806 4806 6206 8118 9247

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:30/05/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 149247
2nd Prize Rs.7000/- 35834
3rd Prize Rs.3500/-
14423 18181 36238 54039 62785
66373 73227 78817 93951 97586
4th Prize Rs.200/-
0932 3599 3641 3956 6098 6334 6638
8315 9504 9689
5th Prize Rs.100/-
2736 2841 3420 3567 4143 4467 4770
4909 5822 7999
6th Prize Rs.50/-
0000 1804 3112 3998 6554 8098 9056
0486 1813 3115 4056 6736 8108 9100
0489 1855 3217 4162 6926 8254 9174
0608 1917 3247 4317 6942 8270 9499
0753 1945 3346 4465 7089 8349 9526
0963 2388 3456 4508 7170 8433 9535
1027 2461 3480 4728 7209 8469 9632
1201 2603 3537 4744 7369 8566 9644
1219 2800 3553 4891 7551 8596 9944
1264 2812 3558 5167 7576 8611 9966
1377 2856 3590 5257 7588 8678
1483 2900 3596 5496 7632 8713
1571 2957 3597 5537 7687 8777
1601 3057 3764 5685 7805 8787
1719 3068 3884 5807 7953 8942

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 554932
2nd Prize Rs.7000/- 42643
3rd Prize Rs.3500/-
18194 19344 52823 57235 59238
63236 72418 84873 89978 91007
4th Prize Rs.200/-
0148 0931 3464 4820 4863 4957 5763
6121 7335 8368
5th Prize Rs.100/-
0429 0514 0596 0934 3313 4210 8209
8359 8632 8956
6th Prize Rs.50/-
0075 1934 3448 4733 5853 7380 8717
0122 1937 3502 4742 5985 7563 8829
0155 2264 3714 4765 5997 7585 9061
0241 2565 3769 4799 6017 7599 9259
0464 2583 3892 4901 6109 7721 9303
0680 2692 3921 4904 6118 7753 9485
0797 2791 4053 4920 6141 7942 9603
1091 2882 4128 5003 6217 7952 9695
1138 2949 4130 5292 6285 7982 9715
1153 2976 4297 5373 6477 8083 9909
1252 3018 4351 5383 6548 8306
1371 3052 4445 5689 6646 8477
1443 3083 4461 5781 6686 8634
1710 3162 4615 5812 7135 8680
1869 3259 4721 5831 7367 8697

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:30/05/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 843635
2nd Prize Rs.7000/- 65412
3rd Prize Rs.3500/-
19736 21640 32434 43242 54146
65952 76925 87484 87840 98316
4th Prize Rs.200/-
0154 0717 1163 2603 3074 3329 4601
7754 7841 8856
5th Prize Rs.100/-
1479 1927 4211 4838 5249 6452 6537
7529 7765 7872
6th Prize Rs.50/-
0019 1624 3192 5003 6749 7652 8725
0103 1977 3271 5253 6841 7661 8729
0518 2074 3404 5668 6929 7722 9008
0522 2100 3490 5832 7114 7766 9048
0692 2229 3550 5854 7119 7792 9193
0703 2272 3697 5871 7133 7858 9272
0738 2407 3705 5950 7262 7993 9417
1161 2521 3960 6081 7269 8050 9828
1362 2525 3985 6302 7306 8078 9842
1369 2653 4527 6304 7338 8091 9980
1387 2669 4706 6305 7382 8256
1423 2676 4717 6315 7415 8464
1424 2796 4723 6505 7466 8560
1430 3016 4901 6588 7537 8669
1449 3148 4947 6648 7648 8720

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 153604
2nd Prize Rs.7000/- 31656
3rd Prize Rs.3500/-
18330 18930 29682 42358 64321
75236 75813 86342 86924 97338
4th Prize Rs.200/-
0010 0579 0730 2170 5025 5415 6848
6891 9137 9523
5th Prize Rs.100/-
0789 1646 4050 4760 5178 6064 7428
8603 8746 9872
6th Prize Rs.50/-
0151 2258 3799 5632 6597 7527 9370
0155 2410 3853 5660 6669 7614 9421
0158 2513 4046 5789 6773 7646 9447
0210 2601 4185 5794 6806 7680 9517
0261 2976 4228 5809 6842 7740 9542
0764 3183 4254 5857 6936 7840 9548
0925 3240 4366 6028 6991 7881 9616
0976 3451 4419 6103 7013 7889 9908
1366 3454 4543 6164 7021 8137 9970
1561 3501 4607 6210 7028 8651 9973
1733 3560 4749 6352 7130 8706
1809 3576 4949 6382 7212 8803
1818 3598 5286 6389 7307 8950
1855 3640 5302 6438 7350 9055
2012 3789 5461 6508 7463 9286

# పతకాలు 'గంగ' పాలు!

న్యాయం చేయాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. ప్రస్తుతం తమ పట్ల ప్రభుత్వం, పోలీసులు వ్యవహరిస్తున్న తీరుతో దేశం తరఫున పతకాలు ఎందుకు సాధించామా అని అనిపిస్తోందని వాపోయారు. ఇప్పుడు వాటికి ఎటువంటి అర్థం లేకుండా పోయిందని విలపించారు. పతకాలను తిరిగి ఇచ్చేయడం అనేది మరణంతో సమానమని బజరంగ్‌పూనియా ట్వీట్ చేశారు. కానీ ఆత్మాభిమానాన్ని చంపుకుని బతకడం కష్టమని పేర్కొన్నారు. తాము గెలుచుకున్న పతకాలను రాష్ట్రపతి, ప్రధానమంత్రికి తిరిగి ఇచ్చేద్దామన్నా మనసు ఒప్పుకోవడం లేదని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ఇద్దరూ తమ సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే హారిద్వార్ వద్ద పవిత్ర గంగానదిలో పతకాలను కలిపేస్తామని తెలిపారు. తాము సాధించిన పతకాలే తమ ప్రాణాలని తమ ఆత్మలని బజరంగ్ పూనియా ట్వీట్‌లో పేర్కొన్నాడు. పతకాలు కోల్పోయిన తరువాత తమ జీవితాలకు అర్థం ఉండదని అయినప్పటికీ ఆత్మగౌరవానికి భిన్నంగా రాజీ పడలేమని సాక్షిమాలిక్ బహిరంగ లేఖను విడుదల చేశారు. పతకాలు సాధించినపుడు అభినందించిన ప్రధాని ఇన్నిరోజులుగా ఆందోళన చేస్తుంటే ఒక్కసారి కూడా తమ గురించి ఆడగకపోవడం బాధాకరమన్నారు. తమను లైంగికంగా వేధించాడని బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణలు చేస్తే ఆయన మాత్రం తెల్లని దుస్తులతో కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారని లేఖలో సాక్షి మాలిక్ ఆవేద వ్యక్తం చేశారు. పార్లమెంట్ భవనం ప్రారంభం సందర్భంగా జరిగిన పరిణామాలను దేశమంతా చూసిందని రెజ్లర్లు అన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న తమపై పోలీసులు దారుణంగా వ్యవహరించారని పైగా తమపైనే కేసులు పెట్టారని ఆరోపించారు.

# పద్మశ్రీలు, ఖేల్‌రత్నలు వెనక్కి!

వ్యక్తంచేస్తూ వినతిపత్రం అందచేసారు. ధ్యాన్‌చంద్ అవార్డుగ్రహీత అనితా చాను, అర్జున అవార్డు గ్రహీతలు ఎన్.కుంజరాణిదేవి, పద్మశ్రీ ఎల్ సరితాదేవి, సంధ్యారాణిదేవి (పద్మశ్రీ గ్రహీతలు)మీరాభాయ్‌చాను పద్మశ్రీ, రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న గ్రహీతలు వంటి వారు ఈ 11 మందిలో ఉన్నారు. శాంతిస్థాపన, మణిపూర్ సమగ్రతకు హోంమంత్రి అమిత్‌షా తమకు హామీ ఇవ్వనిపక్షంలో తామంతా కూడా భారత ప్రభుత్వం ఇచ్చిన అవార్డులు, పురస్కారాలను వెనక్కి ఇచ్చేస్తామని అనితా చాను వెల్లడించింది. తమ డిమాండ్ నెరవేరనిపక్షంలో భవిష్యత్తులో భారత్ తరపున ఎలాంటిక్రీడల్లోకూడాప్రాతినిధ్యం వహించబోమని వారు అన్నారు. ప్రధానికి రాసిన లేఖను కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు అందచేసారు. వినతిపత్రాన్ని మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్‌కు కూడా ఇచ్చామని, అమిత్‌షాను కలిసేందుకు ఏర్పాట్లుచేస్తామని హామీ ఇచ్చారు. చురచంద్‌పూర్‌నుంచి కేంద్ర మంత్రి రాగానే ఈ మెమరాండంను ఆయనకు అందచేస్తామని మీరాబాయ్‌చాను తెలిపింది. రాష్ట్రంలోని అర్జున అవార్టీలుకూడా ఈ వినతపత్రంపై సంతకాలుచేసారు. అంతేకాకుండా కుకీ ఉగ్రవాదులు మణిపూర్‌సమగ్రత, సమైక్యతను దెబ్బతీస్తున్నారని వారు విమర్శించారు. నిరాయుధులైన పౌరులపై కుకీ మిలిటెంట్ల దాడులను వారు తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే రెండవనెంబరు జాతీయ రహదారిని పునరుద్దరించాలని, దీనివల్ల నిత్యాసవర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకినట్లు ఆరోపించారు. అస్సాం, నాగాలాండ్, మణిపూర్; మిజోరమ్ రాష్ట్రాలమీదుగా ఈ జాతీయ రహదారి వెళుతోంది.

# అజేయ ఆర్థిక శక్తిగా భారత్

లక్షల కోట్లకు ప్రవేశపెట్టడం బట్టి భారత్ ఆర్థికాభివృద్ధి ఏ స్థాయిలో నిలదొక్కుకుందనేది తేటతెల్లం అవుతుందన్నారు. కరోనా సమయంలో ఐరోపా వంటి దేశాల్లోనే ఉద్యోగాలు కోల్పోయి తిండికి అల్లాడుతుంటే భారతదేశంలో 3 సంవత్సరాల పాటు రేషన్‌ను బిజెపి ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. జనాభాలో 60 శాతంగా వున్న బిసిలకు రాజ్యాంగ హక్కులు లేకపోతే వారి పరిరక్షణకు బిసి కమీషన్ ఏర్పాటు చేసి బిజెపి ప్రభుత్వం బిసిల ఆత్మగౌరవాన్ని పెంపుదల చేసిందన్నారు. అలాగే ఎస్సీలకు లీడ్ బ్యాంక్ ద్వారా రూ.60 లక్షల నుండి రూ.5 కోట్ల వరకు రుణాలు అందిస్తూ ఆర్థిక పరిపుష్టికి దోహదపడుతుందన్నారు. అదే విధంగా ఎస్టీలకు గిరిజన గ్రామాల్లో పోడు భూములపై హక్కులు కల్పించారని, ఇలా అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూరే విధంగా బిజెపి దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్ట విషయంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రెవెన్యూ రికార్డులను కంప్యూటరైజేషన్ చేయలేదని, కేవలం మాన్యువెల్ బిల్లులను మాత్రమే కేంద్రానికి అందజేసేవారన్నారు. పోలవరం ప్రాజెక్ట తాము నిర్మించు కుంటామంటే కేంద్రం రాష్ట్రానికి అప్పగించిందని స్పష్టం చేశారు. అసంపూర్తి విధానాలతో కేంద్రానికి పోలవరంపై నివేదికలు సమర్పించారన్నారు. అంతేగాని ఆంధ్రప్రదేశ్ పట్ల బిజెపి ప్రభుత్వానికి ఎటువంటి వివక్షత లేదన్నారు. నాడు టిడిపి పార్టీ బిజెపిని అడ్డుపెట్టుకుని ఎదిగి బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. కొల్లేరు కాంటూరు విషయంలో స్పష్టతలేదని, కేవలం శాటిలైట్ సర్వేచేయడం వల్ల కాంటూరు హద్దులు మారుతున్నాయన్నారు. కొల్లేరు సర్వే మాన్యువెల్‌గా చేయాలని చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని విమర్శించారు. ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ గత 9 ఏళ్ళుగా మోడీ అమలు చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రచారం చేసేందుకు జూన్ 30వ తేదీ వరకు బూత్‌లెవెల్ స్థాయి నుండి కార్యక్రమాలు రూపొందించడం జరిగిందన్నారు. మోడీ పాలనపై ప్రజలకు విశ్వసనీయత వుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల బిజెపివైపు వడివడిగా అడుగులు వేసేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు.

## వారం - వర్జ్యం

**31-5-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి

ఏకాదశి ఉ.10-40; చిత్త తె.04-43

వర్జ్యం ఉ.11-56 ల 01-36

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** వృథా ఖర్చులుంటాయి. ఆకస్మిక సంఘటనలు జరిగే అవకాశాలున్నాయి.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**మిథునం:** వృత్తి వ్యవహారాలు సానుకూలం. విద్యార్థులకు విజయం.

**కర్కాటకం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**కన్య:** శారీరక శ్రమ అధికం. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**వృశ్చికం:** వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**ధనస్సు:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** మానసిక అశాంతికి లోనవు తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**కుంభం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. వ్యాపారులకు యథాతథం.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొం టారు. రుణాలు చేయాల్సి వస్తుంది.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

31-05Pg3exHMNWJQER:Layout 1 5/31/23 12:40 AM Page 1



# ఎన్ని కష్టాలొచ్చినా నిరుపేదల పథకాలకు ప్రాధాన్యత



కేక్ కట్‌చేసి నాలుగు సంవత్సరాల సంబరాలు జరుపుకుంటున్న ఎంఎల్ఎ బియ్యపు మధుసూధనరెడ్డి

## శ్రీకాళహస్తిలో నాలుగేళ్ల సంబరాలు

## కేక్ కట్ చేసిన ఎంఎల్ఎ

**శ్రీకాళహస్తి,మే 30 ప్రభాతవార్త:** 'నాలుగేళ్లు ఎన్నో కష్టాలు,ఎన్నో నష్టాలు,ఎదురు దెబ్బలు, ప్రతిపక్షాల విమర్శలు ఎదురైనా వెన్ను చూపని ధీరుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్సీ ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక వైఎస్సార్సీ కార్యాలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సంబరాలను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. పార్టీ కార్యాలయాన్ని చక్కగా ముస్తాబు చేసారు. మహిళలు,మైనారిటి నాయకులు, దళిత,గిరిజన నాయకులకు ఎంఎల్ఎ కేక్ తినిపించారు.

**నిరుపేదల సంక్షేమ పథకాలకే ప్రాధాన్యత:**

విభజన రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమానికే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇచ్చారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. ఆర్థిక ఇబ్బందులున్నా నిరుపేదలకు ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా నిధులు అందిస్తున్నారని వివరించారు.రాష్ట్ర ఖజానాను ఘనత వహించిన దేశం నాయకుడు నారాచంద్రబాబు నాయుడు ఖాళీ చేసి పోతే నిరుపేదల అభ్యున్నతి ఎలా సాధ్యమౌతుందని ప్రశ్నించారు. అయినా తిప్పలు పడి నిరుపేదలకు ఇచ్చిన వరాలను అమలుచేస్తున్న కనిపించే దేవుడు జగనన్న అన్నారు.

రైతులకు ఇచ్చిన వరాన్ని అమలు చేసారు. ఇక విద్యార్థులకు విద్యాదీవెన, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చి దిద్దుటకు కంకణం కట్టుకొని బాగు చేసారన్నారు. ఇక మైనారిటిలకు సకల సదుపాయాలు కల్పించారన్నారు. కరోనా కాలంలో నిరుపేదలను ఆదుకున్న ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలోని నిరుపేదలను ఆదుకొనుటకు పథకాలు రూపొందించి వారి ఖాతాల్లో సరాసరి నిధులు అందిస్తున్న పారదర్శక ముఖ్యమంత్రి దేశంలో మరోకరు లేదన్నారు.ప్రభుత్వం అందించే పథకాల్లో దళారుల ప్రమేయం లేకుండా లబ్దిదారుల ఖాతాలకు సరాసరి నిధులు జమచేసిన జన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు.ఇలా ఒకటేమిటి నాలుగు సంవత్సరాలుగా చెప్పుకోలేనన్ని పథకాలను నిరుపేదల కోసం రూపొందించి విన్నూత్నంగా అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు.

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:**

నాలుగేళ్ల పాటు విన్నూత్న పథకాలతో ప్రజారంజకంగా పరిపాలిస్తున్న జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులు, వాలంటీర్ల మీద ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించారన్నారు. ఈ విషయం లబ్దిదారులను చైతన్యపరచాలని సూచించారు. మళ్లీ జగన్మోహన్‌రెడ్డికే అవకాశం కల్పించాలని నిరుపేదల జీవితాల రూపురేఖలు మార్చేస్తారని వివరించాలన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సభ్యుడు మున్నారాయల్, మైనారిటి నాయకుడు గోరా,వసంత కుమార్ గౌడ్ భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# ఘాట్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు

## 'వార్త'కథనంపై కదిలిన పోలీస్, టిటిడి విజిలెన్స్

## అనంతపురం రేంజ్ డిఐజి ఆదేశాలతో ఇక కఠిన చర్యలు

## వేగనియంత్రణపై వాహనదారులకు అవగాహన

**తిరుమల,మే30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ తిరుమలకు వచ్చి తిరుగు ప్రయాణంలో తిరుపతికి దిగివెళ్లే మొదటిఘాట్‌లో పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టే దిశగా తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం శ్రీకారం చుట్టింది. ఘాట్‌రోడ్లపై ప్రమాదాలు జరగకుండా చూడటమే లక్ష్యంగా రవాణావిభాగం సహకారం తీసుకోనున్నారు. దేశంలోనే అనేక ప్రాంతాల నుంచి సొంత వాహనాల్లో, ట్యాక్సీ వాహనాల్లో తిరుమలకు వచ్చే యాత్రికులు వాహనడ్రైవర్ల అనుభవం, అవగాహన లేకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయనేది స్పష్టమవుతుంది. ఈ నేపథ్యంలో డ్రైవర్ల అనుభవంతో బాటు తిరుమల ఘాట్‌రోడ్లపై వాహనాలునడిపే విధానంపై అవగాహన కల్పించేందుకు తిరుమల పోలీసులు ఇప్పుడు సంసిద్ధమయ్యారు. ఇందుకోసం సంయుక్తంగా అనుసరించాల్సిన వ్యూహంపై మంగళవారం ఉదయం తిరుమలలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, ట్రాఫిక్ డిఎస్పీ కొండయ్య, ఎంవిఐ కుసుమ, ఏవిఎస్ఒలు సాయి గిరిధర్, శివయ్య మీడియా ప్రతినిధులతో సమావేశమయ్యారు. తిరుమల ఘాట్‌లో ప్రమాదాల నియంత్రణకు తీసుకోనున్న చర్యలపై వివరించారు. సోమవారం మధ్యాహ్నం తిరుమల మొదటిఘాట్‌లో కర్ణాటక రాష్ట్రం ముళబాగల్ శ్రీనివాసపురంకు చెందిన 13మంది భక్తుల టెంపోవాహనం అదుపు తప్పడం, ఇద్దరికి బలమైన గాయాలవడంతో ప్రమాదాలపై సంచలనం రేకెత్తించింది. దేవుని దయతో పెద్దప్రమాదం జరగనప్పటికీ వరుసగా మొదటి ఘాట్‌లో ప్రమాదాలు జరుగుతుండటంతో భక్తుల్లో ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో మంగళవారం "వార్త" దినపత్రికలో "నియంత్రణ లేని వేగం-మలుపుల్లో అవగాహనలేక ప్రమాదాలు, తిరుమల మొదటి ఘాట్‌లో అదుపుతప్పుతున్న వాహనాలు"ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి తీవ్రంగా స్పందించారు. వెంటనే ఘాట్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి వస్తున్న యాత్రికులు తమతమ సొంతవాహనాల్లో రావడం, కొందరు ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడి తిరుమలకు వస్తున్నారు. ఈ డ్రైవర్లందరికీ తిరుమల ఘాట్‌లో వాహనాలను ఎలా నడపాలి, ఎంత వేగంతో వెళ్లాలి అనే విషయాలపై అవగాహన లేదు. పైగా కొందరు వాహనాల డ్రైవర్లు తమ ఇష్టారాజ్యంగా వాహనాలను నడుపుతున్నారు. ఇప్పుడు వరుస ప్రమాదాలతో టిటిడి అధికారులేగాక పోలీసుఅధికారులు కూడా ఒకింత అసహనం చెందుతున్నారు. దీనిపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్త పత్రికలో కథనంపై మంగళవారం ఉదయం తిరుమలలో పోలీసు, విజిలెన్స్,రవాణా విభాగం అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించి అలిపిరి తనిఖీ కేంద్రంలో, తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద డ్రైవర్ లైసెన్స్, వాహనం కండిషన్ తదితరాలు తనిఖీ చేసిన తరువాత ఘాట్‌లో వాహనాలను అనుమతించేలా చూడనున్నారు.

వాహనాలను నడిపే సమయంలో సెల్‌ఫోన్ డ్రైవింగ్, వేగంగా నడపడం, లోయలను వీక్షిస్తూ నడపడం వంటివి జరుగుతున్నాయి. మొదటి ఘాట్‌లో మోకాలిపర్వతం దాటిన తరువాత వరుసగా ఆకస్మిక తనిఖీలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఎక్కడైనా, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలను నడిపినట్లు గుర్తిస్తే ఆ వాహనాలను ఎప్పటికీ తిరుమలకు నో ఎంట్రీ చేయాలని నిర్ణయించారు. ఇవన్నీ కఠినంగా అమలు చేస్తే తిరుమల ఘాట్‌లో ప్రమాదాలు జరగకుండా చూసే అవకాశం కలుగుతుంది.

మొత్తంమీద "వార్త"కథనంతో తిరుమల ఘాట్ రోడ్లపై ప్రమాదరహిత ప్రయాణం జరిగేలా చూడటం అభినందనీయం.



# గరుడవాహనంపై గోవిందరాజులు

**తిరుపతి,మే 30 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతినగరంలోని గోవిందరాజస్వామి ఆలయంలో అత్యంత వేడుకగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు మంగళవారం రాత్రి గోవిందరాజులు గరుడుని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. 108 దివ్యదేశాలలో గరుడ సేవకు ఎంతో ప్రాధాన్యత ఉంది. తనను శరణుజొచ్చిన భక్తులకు తానున్నానంటూ గరుడునిపై రావడం ముక్తిదాయకం. రాత్రి వేడుకగా గోవింద నామస్మరణలతో గోవిందాజుని గరుడసేవ జరిగింది. మంగళవారం ఉదయం స్వామివారి వాహనసేవలో భాగంగా మోహినీ అవతారంలో స్వామివారు ఆకర్షిభరితుడూగా భక్తులను కటాక్షించారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగగా భక్తుల గోవిందనామస్మరణలతో కర్పూరనీరాజనం పట్టారు. గజరాజులు ముందు నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు,కోలాటాలతో, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహన సేవ వైభవంగా జరిగింది.

# సిఎం జగన్ పాలనపట్ల ప్రజలు సంతృప్తి



సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి బొకేతో అభినందనలు తెలియజేసిన వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, శిద్ధా వీరవెంకట సుధీర్‌బాబు

## ప్రజలకు సంక్షేమ పాలన అందించడంలో రాజీ పడలేదు

## నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సిఎంకు అభినందనలు

## వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

**ఒంగోలు, మే30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, వైఎస్సార్సీ నేత, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పేర్కొన్నారు.. ప్రజలకు సంక్షేమ పాలన అందించటంలో ప్రభుత్వం ఎక్కడా రాజీపడలేదని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు.. ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూశారని, సిఎం పాలన పట్ల ప్రజలు పూర్తిసంతృప్తితో ఉన్నారని శిద్దా పేర్కొన్నారు. సిఎంగా నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. 2019 ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను దాదాపుగా నాలుగేళ్ల పాలనాకాలంలో అమలు చేసిన జగన్ మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు.. ప్రజలకు ఇచ్చిన మాటను కచ్చితంగా అమలు చేస్తున్న సాహసం ఈ దేశంలో సిఎం జగన్ ఒక్కరికి మాత్రమే ఉందని పేర్కొన్నారు.. 17మంది ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారని, వారిలో కొందరు అట్టడుగు వర్గంలో ఉన్నవారుకూడ ఉన్నారని శిద్దా తెలిపారు. ఇంకా 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆ పదవులు కూడ ఇచ్చారన్నారు. నాడు ప్రజలు జగన్‌పై పెట్టుకున్న నమ్మకాన్ని ఆయన నిలబెట్టుకున్నారని చెప్పారు.. పాదయాత్రలో వచ్చిన సమస్యలన్నీ విని మ్యానిఫెస్టోలో పెట్టారన్నారు.. పరిపాలనను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లటం, రైతు లకు అవసరమైన పథకాలను పొలంగట్టుదాకా తీసుకెళ్లిన ఘనం సిఎం జగన్‌దే అన్నారు.. మాటలు చెప్పి కాలం గడిపే చంద్రబాబు లాంటి మనిషి జగన్ కాదని, ఆయన చేతల మనిషని కొనియాడారు.. ఎన్నడూ, ఎవరూ ఆలోచన చేయని విధంగా సిఎం జగన్ సంక్షేమ పథకాలను అందిస్తూ, సంక్షేమ పథకాల లబ్ధి ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారని అన్నారు. అన్నివర్గాల సంక్షేమం, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ ప్రజారంజక పాలనను అందిస్తున్నారని అన్నారు..సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం, దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. జగన్ సిఎంగా 4 సంవత్సరాల కాలంలో ఎన్నో అవాంతరాలను, ఒడిదుడుకులను ఎదుర్కొన్నా, ప్రజలకు సంక్షేమపాలన అందించటంలో రాజీ పడలేదన్నారు.. అన్నివర్గాలవారికి న్యాయంచేస్తూ ఇచ్చిన మ్యానిఫెస్టోని తూచాతప్పకుండా అమలు చేసిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు.



## త్రిసూర్‌లోని వైద్యరత్న

# ఆయుర్వేద సంస్థల సేవల పరిశీలన

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా తిరుపతిలో నడుపబడుతున్న ఎస్వీ ఆయుర్వేద వైద్యకళాశాల, ఆస్పత్రి, ఫార్మశీలకు సంబంధించి మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుగా టిటిడి అధికారుల బృందం కేరళ రాష్ట్రం త్రిసూర్‌లోని వైద్యరత్న ఆయుర్వేద సంస్థలలో అందించే సేవలను పరిశీలించారు.కేరళలో ఆయుర్వేద ఆస్పత్రులు, ఫార్మశీల సందర్శన, సేవల తీరు, రోగులకు అందించే ఆయుర్వేద వైద్యం తదితర వాటిని పరిశీలించనున్నారు. ఈ మేరకు మంగళవారం టిటిడి తిరుపతి జెఇఒ సదాభార్గవి, సిఎఒ శేషశైలేంద్ర, ఆయుర్వేద ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్‌తో కలిసి సందర్శిస్తున్నారు. ఆస్పత్రి వైద్యసేవల వివరాలు తెలుసుకున్నారు.

# సుబ్రమణ్య స్వామికి విశేషాభిషేకాలు



షణ్ముఖ స్వామికి ప్రత్యేక అలంకారాలు

## విశేషాలంకారాలు, అభిషేకాలు, తన్మయత్వంలో భక్తులు

సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిటలాడుతున్నాయి.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని వల్లిదేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:**

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరు ముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు.

ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.తేరువీధిలోని ఆలయంలో పూజలను పూజారులు ప్రసాద్, మురళిలు చక్కగా నిర్వహిస్తున్నారు.

# జూన్ 7న మహారాష్ట్రలో శ్రీవారి ఆలయానికి భూమిపూజ

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి సేవలు, కైంకర్యాలను మహారాష్ట్ర ముంబైలోని భక్తులకు మరింత చేరువచేయడానికి వీలుగా అక్కడ ఆలయాన్ని నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు 10 ఎకరాల స్థలాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి కేటాయించడం, 70కోట్ల రూపాయల అంచనాతో నిర్మించనున్న దేవదేవుని ఆలయానికి రేమాండ్స్ సంస్థ అదినేత సింఘానియా ముందుకు రావడం విదితమే.గతంలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేయాలని నిర్ణయించినా వాయిదాపడింది. ఎట్టకేలకు జూన్ 7వతేదీ ఆలయ నిర్మాణానికి భూమిపూజ ముహూర్తం ఖరారుచేశారు. తాజాగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి పడ్నీవీస్‌ను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ నిర్మాణ భూమిపూజకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా తిరుమల స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మహారాష్ట్ర నవీముంబైలోని ఉల్వేనోడ్ సెక్టార్ 12లో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు. టిటిడికి మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలం సుమారు 500కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించి మహారాష్ట్ర ప్రాంత భక్తులకు వేంకటేశ్వరస్వామివారి సేవలను మరింత చేరువచేయనున్నారు.

# మోసపూరిత హామీలు ఇవ్వడం చంద్రబాబు నైజం?



మంగళవారం బొబ్బిలిలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యే శంబంగి

## చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా భారీ బైక్ ర్యాలీ

**బొబ్బిలి, మే30 (ప్రభాత వార్త) :**మోసపూరిత హామీలతో ప్రజలను మరోసారి మోసం చేయాలని టిడిపి ప్రయత్నిస్తుందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమరావతిలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంపై చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం బొబ్బిలి నియోజకవర్గ వైఎస్ఆర్సీ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గతంలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఆరు హామీలను కూడా అమలు చేయకుండా మరోసారి ప్రజలను మోసం చేయాలనే దృక్పథంతో మహానాడులో మోసపూరిత మేనిఫెస్టోను విడుదల చేశారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే సమాది పూడ్చడానికి ఉపయోగపడుతుందని మాట్లాడడం చంద్రబాబు అహంకారానికి నిదర్శనమన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే 2024ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మున్సిపాలిటీ/మండలాలు చైర్మన్లు, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జేసిఎస్ కన్వీనర్లు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మళ్లీ రాష్ట్రానికి సిఎంగా జగనన్ననే ఎన్నుకుంటారు



వైఎస్సార్సీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సంబరాల్లో మెరుగ నాగార్జున,సజ్జల, ఉమ్మారెడ్డి,లేళ్ల తదితరులు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకుంది. దీంతో వైకాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా భారీగా సంబరాలునిర్వహించాయి.అన్నదానాలు,రక్తదానాలు చేసాయి. ఈ క్రమంలోనే వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అత్యంత వైభవంగా పార్టీ కార్యకర్తలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయనతో పాటుగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీకేక్‌ను మంత్రి మెరుగ నాగార్జున, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి,శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు,ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నవరత్నాలు కమిటీ వైఎస్ చైర్మన్ నారాయణమూర్తి తదితరులుకోసారు. ఈసందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలు వారికి న్యాయం చేస్తూ, ఇచ్చిన మేనిఫెస్టో తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. చంద్రబాబు మ్యానిఫెస్టోని అమలు చేయలేక చివరికి దాన్ని కనపడకుండా చేసారని విమర్శించారు.జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్రాన్ని ప్రజలను దోచుకున్నారన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నా అడ్డుకుంటున్నా రన్నారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణ మాఫీ,ఇంటికో ఉద్యోగం అంటూ మోసం చేసిన మనిషి చంద్రబాబు అన్నారు.ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ నాలుగేళ్లలో ఏం అభివృద్ధి చేసారో,ఎంత సంక్షేమం అందించారో లబ్దిపొందిన ప్రతి కుటుంబానికి తెలుసునన్నారు, వైఎస్సాఆర్ పార్టీ కార్యకర్తలంతా జగన్ కుటుంబ సభ్యులు అన్నారు. చరిత్ర మనకి ఒక అవకాశం ఇచ్చిందన్నారు. మనం జనానికి ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నందునే మనం జనం ధైర్యంగా జనంలోకి వెళ్లగలుగుతుందన్నారు.చంద్రబాబు పొత్తులతో పాచికలు వేస్తుందన్నారు. ఎపి ప్రజలేకాదు, వైఎస్సార్సీ కార్యకర్తలుకూడా అప్రమత్తంగా ఉండాలినసమయం ఇదన్నారు. ఉమ్మారెడ్డి మాట్లాడుతూ మాటలు చెప్పి కాలం గడిపే నేత జగన్ కాదన్నారు.అందుకే ఆయన నాలుగేళ్ళలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారన్నారు.ప్రజలు మళ్లీ, మళ్లీ సీఎంగా జగన్నే ఎన్నుకుంటారన్నారు.రైతులకు అవసరమైన పథకాలను పొలం గట్టు వరకు తీసుకుని వెళ్ళిన ఘనత జగన్‌దన్నారు.చంద్రబాబు బూటకపు వాగ్దానాలను ప్రజలు నమ్మరన్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోను మంత్రులు, ఎంఎల్ఏలు, స్థానిక సంస్థల నేతల ఆధ్వర్యంలో సీఎం జగన్ పాలన నాలుగేళ్లు ముగిసినందుకు భారీ స్థాయిలో ఉత్సవాలను,వేడుకలు నిర్వహించారు.పలు ప్రాంతాల్లో జగన్ చిత్రపటానికి పాలాభిషేకరం చేసారు.

# రెండోఘాట్‌లో కొండను ఢీకొన్న కారు

**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో రెండవ మలుపువద్ద మంగళవారం రాత్రి యాత్రికుల కారు అదుపుతప్పి కొండను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారునడుపుతున్న భక్తుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. తెలంగాణాకు చెందిన నలుగురు భక్తులు మంగళవారం రాత్రి తిరుమలకు వస్తుండగా రెండో ఘాట్‌లో అదుపుతప్పి కొండగోడను ఢీకొంది. ఈ సంఘటనలో కారు ముందుభాగం ధ్వంసమైంది. ప్రమాదం జరిగిన వెంటనే విజిలెన్స్, రోడ్డు క్లియరెన్స్ పార్టీ సిబ్బందిచేరుకుని కారును తిరుపతికి తరలించారు.

# తిరుపతి-కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ బెలగాం వరకే..

**గుంతకల్లు రైల్వే, మే 30 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా.. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు అయిన తిరుపతి, కొల్లాపూర్‌ల మధ్య తిరిగే హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను బెలగావి-కొల్హాపూర్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని ఉగర్ ఖుర్ద్-విజయనగర్‌ల మధ్య 18.5 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే ప్రీ-నాన్ ఇంటర్ లాకింగ్, ఇంటర్ లాకింగ్‌సాంకేతిక పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నందున ఈ మార్గంలో తిరుపతి నుంచి కొల్హాపూర్ వెళ్లే నెంబర్ 17415 హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 05 వరకు, అలాగే కొల్హాపూర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17416 హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 06 వరకు ఇరువైపులా తొమ్మిదేసి రోజులచొప్పున బెలగాని-కొల్హాపూర్-బెలగావిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.దీంతో తిరుపతి-కొల్హాపూర్-తిరుపతిలమధ్య తిరిగే హరిప్రియ ఎక్స్‌ప్రెస్ జూన్ 6 వరకు తిరుపతి-బెలగాంల మధ్య మాత్రమే తిరుగుతుంది.

వార్త

ప్రార్థనకు ముఖ్యమైంది
హృదయం కాని, కంఠం కాదు.

-షేక్‌స్పియర్

-గాంధీజీ

# ప్రజారోగ్యాన్ని పీల్చేస్తున్న పొగాకు!


'రో'జామొక్కకు ముళ్లు, మొగ్గలుంటాయి. ముళ్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభించినప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికారవికాసాలు ఆయావ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. ప్రజాసంక్షేమం కోసం అభ్యున్నతి కోసం ప్రభుత్వంచేసే చట్టాలు కొందరికి బాధ కలిగించవచ్చు. మరికొందరికి మరెంతో ఊరట చేకూర్చవచ్చు. పాలకులు ఇలాంటి విషయాల్లో సమగ్ర అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం? మరెవరికి నష్టం? నష్టపోయినవారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధక బాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం,అందుకు తగిన సిబ్బంది ఉందా?తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగప్రదేశాల్లో పొగ తాగడాన్ని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం సమగ్ర అధ్యయనం అనంతరమే చేశారా? అనే అనుమానాలు కలుగకతప్పదు. దాదాపు రెండున్నర దశాబ్దాలు దాటినా నేటికీ ఆ చట్టం అమలు కావడంలేదు. అమలయ్యే అవకాశాలు కనుచూపు మేర కన్పించడంలేదు. కానీ ఈధూమపానం ప్రజారోగ్యంపై ఎంతటి తీవ్ర ప్రభావం చూపుతున్నదో, ఎన్నికోట్ల మంది రకరకాల వ్యాధుల బారినపడుతున్నారో, మరెందరు అసువులు బాస్తున్నారో. ధూమపానం, మద్యపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచం. ఇందులో మరో వాదనకు తావులేదు. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ, ఆదాయవనరుగా మలచుకుంటున్న పాలకులు ధూమపాన నియంత్రణ చర్యలకు శ్రీకారం చుట్టడంకొంతలో కొంత మేలని చెప్పొచ్చు. కానీ ప్రభుత్వం చేసిన చట్టాలు ఆచరణకు నోచుకోవడం లేదు. చుట్టా, బీడీ,సిగరెట్, హుక్కా, రూపురేఖవిలాసాల్లో వేరుగా కన్పించవచ్చునేమోకానీ అన్నింటికి మూలం పొగాకు. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలు అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండోస్థానంలోకి ఎగబాకిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. భారత్‌లో సగటున రోజూ ఐదువేల మందికిపైగా కొత్తగా ఈవ్యసనానికి బానిసలవుతున్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికి పైగా ధూమపానంలో మునిగి తేలుతుంటే భారతదేశంలో ఇరవైకోట్ల మంది పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువమంది ఉన్నారు. బీడీలు సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. పొగ తాగేవారే కాదు వారు పీల్చివదిలిన పొగతో వారి చుట్టూ ఉన్న వారికి కూడా ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తున్నాయి. పొగాకు ఉత్పత్తులను నియంత్రించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 2003లోనే చర్యలు ప్రారంభించాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా పొగాకు ఉత్పత్తుల ప్రకటనలకు ఫుల్‌స్టాప్ పెట్టించారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా విషవాయువులున్నాయని ఏనాడో గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయి. ముఖ్యంగా కేన్సర్ విజృంభణకు పొగాకు కూడా ఒక కారణమనేది వెలుగుచూసింది. దేశవ్యాప్తంగా కేన్సర్ కేసుల్లో మూడోవంతు పొగాకువల్లనే వ్యాపిస్తున్నాయని వైద్య ఆరోగ్య నిపుణులే అంగీకరిస్తున్నారు. భారత్‌లో కేన్సర్ మరణాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. 2020లోదాదాపు పధ్నాలుగు లక్షల కేన్సర్ రోగులు నమోదు అయితే 2021 నాటికి పధ్నాలుగు లక్షల ముప్ఫైవేలకుపైగా చేరుకున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే 2026 నాటికి యేడాదికి ఇరవై లక్షల మంది కేన్సర్ వ్యాధినపడే అవకాశాలున్నాయని భారతీయ వైద్య పరిశోధనా మండలి అంచనా వేస్తున్నది. కేన్సర్ ఒక్కటే కాదు ఊపిరితిత్తులు, హృద్రోగాల్లాంటి ఎన్నో రోగాలకు ధూమపానం కేంద్రబిందువు అని వైద్య నిపుణుల అధ్యయనంలో తేలింది. పొగాకును పారద్రోలేందుకు పాలకులు కొంతశ్రద్ధ చూపుతున్నా కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్నవారి గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. బీడీకట్టల మీద భయంకొల్పే పుర్రెబొమ్మ, శవంబొమ్మ ముద్రించాలని ఇరవైఏళ్ల క్రితమే ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకివచ్చారు. వాస్తవంగా బీడీ పరిశ్రమలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నది. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిపుత్రుల కుటుంబాలకు బీడీ ఆకుసేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొకకుటీర పరిశ్రమగా వర్థిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగం తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకమే అనిపిస్తుంది. దీంతో వారంతా సంఘటితమైఆనాడు ఎదురుతిరగడంతో దీనికి రాజకీయ ఒత్తిడులు తోడుకావడంతో విరమించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ చేసిన చట్టంలో ఎన్నో లొసుగులున్నాయి. అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగంలేదు. అసలు ఒక వ్యవస్థే లేదని చెప్పొచ్చు. మరొకపక్క లక్షలాది మంది రైతులు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండాచూడాల్సిన బాధ్యత పాలకులపైఉంది. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ అమలు చేయలేని, ఆచరణసాధ్యం కానీ చట్టాలు చేస్తే పాలకులు నవ్వుల పాలుకాక తప్పదు. పొగాకు విషకోరలనుంచి దేశ ప్రజలను విముక్తి చేసేందుకు జాతీయస్థాయిలో సమగ్ర వ్యూహాన్ని రూపొందించాలి. పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలి.

> శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.



కన్ఫ్యూషియస్

> మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



### గురివిందలు!

**చంద్రబాబు** పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకు వస్తుందా అనిమంత్రి బొత్స సత్యనారాయణ మరోసారి ఓ వెకిలి వ్యాఖ్య చేశారు. నిజానికి బొత్స చంద్రబాబుని విమర్శించిన ప్రతి సందర్భంలోనూ వోక్స్‌వాగన్ వాహన కర్మాగారం గుర్తుకువస్తుంది. ఆయన ఎంతో పట్టుదలతో, శ్రమించి వోక్స్‌వాగన్ కర్మాగార యజమానులను ఒప్పించి ఉత్తరాంధ్రకు ఆ పరిశ్రమను తీసుకువస్తే బొత్స నిర్వాకంతో వాళ్లువచ్చినదారినే పలాయనం చిత్తగించారు. అలాంటి ఘన చరిత్ర బొత్స గారిది. చంద్రబాబు పేరే అభివృద్ధికి చిరునామా! బొత్స బృందం వినాశనానికి బ్రాండ్ అంబాసిడర్లు. మీరాజకీయ చరిత్రలోమీరు, మీ కుటుంబం తప్పితే ఎవరికైనా మేలు జరిగిందా? మీరు నిర్వహిస్తున్న విద్యాశాఖలో ఖాళీలు ఎన్ని ఉన్నాయో చెప్పలేని అసమర్థులు మీరు! మీకు చంద్రబాబును విమర్శించే అర్హత లేదు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### కృత్రిమ మేధస్సును ఆహ్వానిద్దాం

**కృత్రిమ** మేధ గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. దీనివలన విద్య,వైద్యం, ఆరోగ్యం, ఆటోమేషన్, పరిశోధన, రోబోటిక్ సర్జరీ, అంతరిక్షరంగంలో మానవ తప్పిదాలు తగ్గించడం వంటి లాభాలున్నాయి. ఇందులో ఇది రూపొందించడానికి అధిక ఖర్చు, సృజనాత్మక లోపం, ఒక్కోసారి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం, నిరుద్యోగం పెరగడం, మనిషిని సోమరిగా తయారు చేయడం, నీతి నియమాలు లోపించడం వంటి నష్టాలు కూడా ఉన్నాయి. కొత్తలో నష్టాలు చూసి బెదిరిపోవడం ఏ రంగంలోనైనా సహజమే. అందువలన నష్టాలు తగ్గిస్తూ,లాభాలు పొందేవిధంగాదేనినైనా మార్చుకోవడం మన చేతిలోనే ఉంటుంది. కావున కృత్రిమ మేధను ఆహ్వానిద్దాం.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి

**రాష్ట్రంలో** పరిశ్రమలకు ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఎన్నికల కోడ్ తొలగిపోగానే విడుదల చేస్తామని పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ గత ఫిబ్రవరి మాసంలో చెప్పారు. ఎన్నికల కోడ్ తొలగి మూడు మాసాలు అయినా ప్రోత్సాహకాలు విడుదల చేయలేదు. అప్పట్లో పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని, కోడ్ తొలగిన వెంటనే చెల్లిస్తామని మంత్రి నర్మగర్భంగా చెప్పారు. పెట్టుబడులు, పరిశ్రమలు రావాలంటే విశ్వసనీయత కీలకం. పాలకులు ఆ వాస్తవాన్ని విస్మరించరాదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎరువులపై సబ్సిడీ పెంచాలి

**పోషక** విలువలుగల ఎరువులపై ఇస్తున్నసబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతులపాలిట ఆశనిపాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయం వలన ఎరువుల ధరలు పెరుగుతాయి. రైతులు ప్రకృతివైపరీత్యాలవల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాలవర్షాలు, వర్షాభావ పరిస్థితుల వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయ పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్తున్నా, వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళంజిల్లా

### మరింత లోతైన దర్యాప్తు జరపాలి?

**మాజీ** మంత్రి వివేకానంద రెడ్డి హత్యకేసులో రోజురోజుకీ కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ హత్యలో అమాయకులు ఎవరు,దోషులు ఎవరో తెలియని విచిత్ర పరిస్థితి నెలకొంది. న్యాయస్థానం సూచించిన విధంగా హత్య జరిగిన రోజు అక్కడ ఉన్నవారి, వివేకానందరెడ్డి కుటుంబ సభ్యుల ఫోన్లు స్వాధీనం చేసుకొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కుట్రలో భాగస్వాములు ఎవరు, వారికి సహకరించిందెవరు, దోషులను రక్షిస్తున్నదెవరో తేల్చాలి? అమాయకులకు శిక్షపడ కూడదు. అలాగేదోషులు తప్పించుకోకూడదు. దర్యాప్తు తీరు, న్యాయస్థానాల ఉత్తర్వులు వ్యవస్థలపై నమ్మకం సన్నగిల్లేలా ఉన్నాయి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### వీర మరణం

**ఇందిరాగాంధీ** రాజీవ్‌గాంధీలు ప్రధాన మంత్రి పదవుల్లో ఉండి సైనికుల్లా పనిచేశారు. దేశానికి రక్షణ కవచంలా నిలిచారు. సైనికులు యుద్ధంలో మరణించినట్టుగానే వీరు కూడా దేశ సమైక్యత, సమగ్రతల కోసం జరిగిన యుద్ధంలో మరణించారు. దేశ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన వీరిని నేటి పాలకులు అవమానించడం ఇప్పటికీ ధూషిస్తుండడం క్షమార్హంకాదు. మరణించిన వారి గురించి తప్పుగా మాట్లాడడం మంచిదికాదు.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విలువలతో కూడిన విద్య అవసరం!

*విద్య ప్రధాన లక్ష్యం విలువలను పెంపొందించడమే. దేశంలో అక్షరాస్యతను పెంచారు బాగానే ఉంది. కానీ విద్య విలువలు నేర్పించగలుగుతున్నారా? తల్లిదండ్రులు సైతం పిల్లలపై ప్రేమకు బదులుగా మితిమీరిన మొహం పెంచుకొని మా పిల్లలకు కష్టం నేర్పించకండి. విలువలు నేర్పించకండి. వాళ్లు బాధపడితే మేము తట్టుకోలేం అని అంటున్నారు. మా పిల్లలకు మార్కులు, ర్యాంకులు మాత్రమే కావాలని ఉపాధ్యాయులను అడుగుతున్నారు. ఉపాధ్యాయుడు బెత్తం పట్టుకున్న దశాబ్దం ఉపాధ్యాయుడు బెత్తం వదిలివేసిన దశాబ్దం గమనించండి. విద్యార్థులలో విలువలు తగ్గిపోయాయి. నేడు విలువల కోసం గురువు చేతిలో దెబ్బలు తినని విద్యార్థులు రేపు విలువలను పాటించకుండా పోలీసులతో లాఠీ దెబ్బలు తినేపరిస్థితి ఎదురుకావొచ్చు.*

**వి.వి.రమణ**

అమెరికా జాతీయ స్వభావం వ్యాపారం, ధనార్జన. ఆంగ్లేయుల స్వభావం రాజకీయం, ఫ్రాన్స్ స్వభావం సౌందర్యోపాసన, జర్మనీ స్వభావం రాజ్యకాంక్ష. ఇదే కోవలో భారత స్వభావం ఆధ్యాత్మికత. అందుకనే మన విద్య విలువలతో కూడి ఉంటుంది. ఒక దేశం ఎంత పెద్దదైనా, ఎంత ధనం ఉన్నా, ఎంతమంది శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు ఉన్నా వారిలో విలువలు లోపిస్తే సభ్యసమాజంగా పరిగణించబడదు. ప్రపంచంలోనే మొట్టమొదటి విశ్వవిద్యాలయం అయిన తక్షశిల మన అఖండ భారతదేశంలోనే ఉండేది. ఇక్కడ ఎంతో మంది ఇతర దేశాల నుండి సైతం వచ్చి మన గురువుల దగ్గర విలువలతో కూడిన విద్యను అభ్యసించారు. మరి నేడు మన గురువులు మన భావితరాల వారికి విలువలతో కూడిన విద్యను బోధించడానికి స్వేచ్ఛ కలిగి ఉన్నారా, వాటిని ఆచరణతో నేర్పించగలిగేవారేవరు? విలువలతో కూడిన విద్యను విద్యార్థులు, భావితరాల వారు నేర్చుకోలేకపోతే రాబోవు సమాజం అతిపెద్ద ఉపద్రవాన్ని ఎదుర్కొంటుందని ఎంతమంది మేధావులు గ్రహిస్తున్నారు. నేడు సమాజంలో కుటుంబ విలువలు,సామాజిక విలువలు, రాజకీయ విలువలు, మీడియా విలువలు, విద్య విలువలు ఇలా అన్ని రకాల విలువలు పతనం చెందుతూ ఉన్నాయి. వాటిని వ్యక్తి గమనించి మార్పు చెందుతున్నాడు. వ్యక్తి నుండి ప్రారంభమయ్యే మార్పు అతని ఆలోచనల నుండే ప్రారంభమవుతుంది. ఆలోచన ఆచరణగా మారుతుంది. ఆచరణ అలవాటుగా, స్వభావంగా, ఆ స్వభావమే వ్యక్తి వ్యక్తిత్వం అవుతుంది. విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని బోధించడానికి గురువులు మార్గదర్శకులుగా ఉంటారు. ఇక్కడ గమనించవలసిన విషయమేమిటంటే గురువులు బోధన ద్వారా విద్యార్థి లేదా వ్యక్తిలో కొంతవరకు మాత్రమే విలువలు పెంపొందించగలరు. అదే ఆచరణ ద్వారా పూర్తిస్థాయిలో విద్యార్థి లేదా వ్యక్తుల్లో విలువలను పెంపొందించవచ్చు. సామాజిక విలువలను గమనించినట్లయితే ఒక సమాజం ఆమోదించిన అంగీకరించిన, ఆదర్శాలు, నియమాలు, ప్రవర్తనలనే సామాజిక విలువలు అంటారు. మంచి విలువలు గల వ్యక్తుల వలనే మంచి సమాజం నిర్మాణం అవుతుంది. దేశం అభివృద్ధి 'విలువలతో' ముడిపడి ఉన్నది. మంచి విలువలు గల వ్యక్తులే దేశ ఆర్థిక అభివృద్ధికి ఆధారం. అభివృద్ధి చెందిన దేశాల చరిత్ర ఇదే తెలియచేస్తుంది. రెండో ప్రపంచ యుద్ధంలో సర్వనాశనమైన జర్మనీ, జపాన్లు రెండు దశాబ్దాలోనే మళ్లీ శక్తివంతమైన దేశాలుగా అభివృద్ధి చెందాయి. ఇది ఎలా సాధ్యంఅంటే కేవలం సామాజిక విలువలను బాధ్యతగా పాటించడం ద్వారా మాత్రమే సాధ్యమైంది. ఈ సామాజిక విలువల బోధన పూర్తిస్థాయిలో క్లాస్‌రూమ్‌లో బోధించే ఉపాధ్యాయుడే అయినప్పటికీ సమాజంలో ఉన్నత పదవులలో ఉన్నవారు 'విలువలను ఆచరణ ద్వారా' సమాజంలో ఉన్న వ్యక్తులకు నేర్పించాలి. పట్టణ లేదా మండలస్థాయి సమాజంలో పదవులలో ఉన్నవారిని మిగిలిన వ్యక్తులు అనుకరిస్తుంటారు. ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న ప్రదేశంలో ఆ సమాజంలో ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి కారును రోడ్డు మధ్యలో ఆపి తన హోదాను ప్రతిరోజూ ప్రదర్శిస్తుంటే ట్రాఫిక్‌ని నియంత్రిస్తున్నచిన్న ఉద్యోగి భయంతో ఆ పదవిలో ఉన్న వ్యక్తిని ఏమీ అనలేనిస్థితిలో ఉండిపోతే, అది గమనిస్తున్న వ్యక్తులకు సామాజిక విలువల బాధ్యతను ఏవిధంగా నేర్పించినట్లు అవుతుంది. ఆ హోదాలో ఉన్న వ్యక్తి సామాజిక విలువలు నేర్పే గురువు అవ్వలేదు కదా. ఆ హోదాలో ఉన్న వ్యక్తి ట్రాఫిక్ రూల్స్‌ని పాటించి తన కారును పార్కింగ్ ప్లేస్‌లో ఉంచినట్లయితే అతన్ని గమనిస్తున్న వ్యక్తులకు ఆ ప్రాంతం వారికి సామాజిక విలువలు నేర్పించే గురువు ఆ



హోదాలో ఉన్న వ్యక్తే అవుతాడు కదా. ఇది విలువలతో కూడిన బాధ్యత. నేడు సమాజంలో చాలామంది గురువులు కాలేకపోతున్నారు. వీరిని దారిలో పెట్టవలసిన బాధ్యత ఆ హోదా ఇచ్చిన వారిదే. దేశంలో అన్ని రంగాలలో విలువల పతనాన్ని గమనిస్తున్నాం. ఎడ్యుకేషన్ విధానాలలో కూడా విలువలు తగ్గిపోతున్నాయి. ర్యాంకుల కోసమే విద్యను ప్రోత్సహిస్తున్నారు. మార్కుల కోసమే చదివిస్తున్నారు. తల్లిదండ్రులకు విద్య విలువలు అర్థమవ్వడం లేదు. స్వాతంత్య్రం వచ్చినప్పటి కంటే నేడు మనదేశంలో అక్షరాస్యత రేటు పెరిగింది. ప్రస్తుతం 70 శాతం కంటే ఎక్కువే. అయినప్పటికీ అవినీతి కూడా పెరిగింది. విద్యావంతులు అక్షరాస్యత రేటు పెరిగితే అవినీతి తగ్గాలి కదా. మరి ఎందుకు పెరిగింది. విలువలతో కూడిన విద్య లేనందునే. విద్య ప్రధాన లక్ష్యం విలువలను పెంపొందించడమే. దేశంలో అక్షరాస్యతను పెంచారు బాగానే ఉంది. కానీ విద్య విలువలు నేర్పించగలుగుతున్నారా? తల్లిదండ్రులు సైతం పిల్లలపై ప్రేమకు బదులుగా మితిమీరిన మొహం పెంచుకొని మా పిల్లలకు కష్టం నేర్పించకండి. విలువలు నేర్పించకండి. వాళ్లు బాధపడితే మేము తట్టుకోలేం అని అంటున్నారు. మా పిల్లలకు మార్కులు, ర్యాంకులు మాత్రమే కావాలని ఉపాధ్యాయులను అడుగుతున్నారు. ఉపాధ్యాయుడు బెత్తం పట్టుకున్న దశాబ్దం ఉపాధ్యాయుడు బెత్తం వదిలివేసిన దశాబ్దం గమనించండి. విద్యార్థులలో విలువలు తగ్గిపోయాయి. నేడు విలువల కోసం గురువు చేతిలో దెబ్బలు తినని విద్యార్థులు రేపు విలువలను పాటించకుండా పోలీసులతో లాఠీ దెబ్బలు తినేపరిస్థితి ఎదురుకావొచ్చు. అందుకనే మా పిల్లలకు విలువలు నేర్పించండి అని గురువులను అడగండి. తరువాత చదువు దానంతట అదే వస్తుంది. రాజకీయ రంగంలో విలువలను మనం గమనించినట్లయితే ప్రజాసేవకు రాజకీయరంగం ఒక మార్గం. విలువలతో కూడిన రాజకీయం ఉండాలి అని గాంధీజీ ప్రబోధించారు. ఇప్పటి కంటే గతంలో నిస్వార్థపరులైన రాజకీయ నాయకుల సంఖ్య ఎక్కువగా ఉండేది. స్వార్థం కోసం పార్టీలు మారే వారి సంఖ్య తక్కువగా ఉండేది. ప్రభుత్వ నేతలు విలువలు గలవారైతే మంచి జరుగుతుంది. రాజకీయంలో రావాలని వాటిలో విలువలు పెంచాలని డాక్టర్ అబ్దుల్ కలాం భావించేవారు. రాష్ట్రపతి పదవికి ఆయన ఎంత వన్నె తెచ్చారో మనమనందరం చూశాం. రాజకీయాల విలువలను ఆచరణ ద్వారా భావితరాల వారికి నేర్పిన వారిలో ఆయన కూడా ఒక గురువే. 'నీవు ఒక వ్యక్తిని మార్పు చేయదలుచుకుంటే అతనికి ఉపన్యాసాలు ఇవ్వకు. అతనితో కలిసి పనిచేయి అన్నారు స్వామి వివేకానంద. ఇది కదా నిజమైన రాజకీయ విలువ. క్లాస్‌రూమ్‌లో గురువులు బోధించే రాజకీయ విలువలకు బయట కనపడే రాజకీయ విధానాలకు పొంతనే లేదు. సిద్ధాంతం పరంగా ఒక పార్టీ మరొక పార్టీపై విమర్శించుకోవడం సహజం. కానీ నేడు సిద్ధాంతంపరంగా విమర్శలు చేసుకోకుండా పూర్తిస్థాయిలో వ్యక్తిగత ద్వేషాలతో విమర్శలకు దిగుతున్నారు. వీటిని భావితరాల విద్యార్థులు గమనిస్తున్నారని అనుకోవడం లేదు. భావితరాల వారు వీళ్లను అనుకరిస్తారని రాజకీయ విలువలు పతనం అవుతున్నాయని పార్టీవాళ్లు గమనించాలి. మీడియాను అడ్డుపెట్టుకొని హెచ్చరికలు చేస్తున్నారు. ఒకరిపై ఒకరు పగ తీర్చుకోవడం కోసమే అధికారం కోసం పోటీపడుతున్నట్లుగా మీడియా ముందు మాట్లాడుతున్నారు. పార్టీ నాయకుల దృష్టిలోకి పడేందుకు ఆ పార్టీ అభ్యర్థులు ఎదుటి పార్టీ అభ్యర్థులకు వ్యక్తిగత ద్వేషాలతో కూడిన విమర్శకు దిగుతున్నారు. అన్ని రంగాల్లో విలువలను ఆచరణాత్మకంగా చేసి భావితరాల వారికి గురువుగా మారాలి. విలువలతో కూడిన మీడియాను మనం చూసినట్లయితే సాంకేతికత పెరిగిన ఈ కాలంలో మీడియా అత్యంత శక్తివంతంగా సమాజాన్ని ప్రభావితం చేసే సాధనం. ఇక్కడ సమాజంలో విలువలను పాటిస్తూ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా, నిజాయితీగా, నిస్వార్థంగా వ్యవహరించి ఆచరణాత్మక విలువలను ప్రజలకు అందించాలి. స్వీయనియంత్రణ పాటిస్తూ ప్రజాప్రయోజనం, దేశప్రయోజనం కోసం పాటుపడాలి. విలువల గురించి సుప్రీంకోర్టు 2002లో వ్యక్తులు ఉన్నతులు కావాలంటే విలువల బోధన అవసరమని చెప్పింది. మనదేశంలో పుట్టినంతమంది మహానుభావులు మరేదేశంలో కూడా పుట్టలేదు. అయినా విలువలను ఆచరణలో ప్రస్తుత కాలంలో చూపించలేకపోతున్నారు. ●

# కార్మిక చట్టాల మార్పిడితో లాభమేనా?

**ఆళవందార్ వేణు మాధవ్**

ప్రపంచంలోని అతిపెద్ద పారిశ్రామికవేత్తలు భారతదేశంలో మరింతగా వ్యాపారాభివృద్ధి కొరకు కార్మిక చట్టాలను మార్చాలని ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సంవత్సరంలో పారిశ్రామిక సంబంధాలు, కార్మికుల హక్కులకు సంబంధించిన 44 చట్టాలను కలిపి కేవలం నాలుగు చట్టాలను లేబర్ కోడ్‌లుగా మారుస్తామని ప్రకటించింది. నాలుగు ప్రతిపాదిత కోడ్‌లు ఒకటి పారిశ్రామిక సంబంధాలకు సంబంధించినవి. రెండు వేతనాలు, మూడు సామాజిక భద్రత, నాలుగు, భద్రత ఆరోగ్యం, పని పరిస్థితులు సరళీకృతం చేయడం అంటే కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికేందుకే అని ప్రజలు గ్రహించాలి. ఈ చట్టాల మార్పిడికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు గళం పెంచి కేంద్ర కార్మిక కోడ్‌ల అమలును అడ్డుకున్నారు. బిజెపికి అనుబంధంగా ఉన్న ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ కూడా ప్రతిపాదిత కోడ్‌లను వ్యతిరేకించింది. అయితే చివరకు కొవిడ్ పరిస్థితిని సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికవివాదాలు, వృత్తిపరమైన భద్రత,సామాజిక భద్రతపై లేబర్ కోడ్‌లు అనే మూడు చట్టాలను 2020 సెప్టెంబర్ 22న లోక్‌సభలో 23 సెప్టెంబరు 2020న రాజ్యసభ ఆమోదించింది. ఈప్రతిపాదిత చట్టాలకు వ్యతిరేకంగా చాలా సంవత్సరాల క్రితం నుండి దేశవ్యాప్తంగా నిరసనలు చేస్తున్న కోట్లాది మంది కార్మికుల గొంతులను ఎటువంటి చర్చ లేకుండా పట్టించుకోకుండా ఆమోదించారు. వేతనాలపై లేబర్ కోడ్ 2019లో అమల్లోకి వచ్చింది. అయినప్పటికీ కేంద్ర కార్మికసంఘాల నాయకత్వంలో అనేక ప్రదర్శనలు, ప్రభుత్వరంగ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల నిరసనల వలన కేంద్ర సర్కార్ ఈ విషయంలో నెమ్మదిగా అడుగు వేయవలసి వచ్చింది. కానీ పెట్టుబడిదారీ వర్గం ఇతర వ్యూహాలను ఉపయోగించి నాలుగు లేబర్ కోడ్‌ల తరహాలో చట్టాలు, నియ



మాలను రూపొందించడానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చింది. కార్మిక చట్టాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి అంశం. 13 డిసెంబరు 2022 నాటికి, 31రాష్ట్రాలు వేతనాలపై కోడ్ కింద, 28రాష్ట్రాలు పారిశ్రామిక సంబంధాలకోడ్ కింద 28 రాష్ట్రాలు సామాజిక భద్రతపై కోడ్ కింద, 26రాష్ట్రాలు వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ కింద ముసాయిదా నిబంధనలను ముందే ప్రచురించాయి. సహజంగానే బిజెపి మాత్రమే కాదు. మనదేశంలోని అనేక ఇతర ప్రధాన రాజకీయ పార్టీలు బడా పెట్టుబడిదారుల ఆదేశానుసారం ప్రవర్తించాయి. పెట్టుబడిదారీ సంఘాలు,ఒకదాని తర్వాత ఒకటి, అలాగే అనేక భారతీయ, విదేశీ కంపెనీల అధినేతలు కూడా ఈ సవరణలను అభినందించారు. ఉదాహరణకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ అధ్యక్షుడు పని గంటలకు సంబంధించిన నిబంధనలను ప్రశంసించారు. దీనివలన ఫ్యాక్టరీ యజమానులు కార్మికులను పీక్ పీరియడ్స్‌లో ఎక్కువ ఓవర్‌టైమ్‌లో ఉంచడానికి వీలు కల్పిస్తుంది. వాస్తవానికి వారు ఓవర్ టైం వేతనాలు, కార్మిక ఒప్పందాలు రద్దు చేయబడవచ్చు. చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్‌ను సప్లయ్ చైన్ బేస్‌గా ఏర్పాటు చేయాలని భారత, విదేశీ పెట్టుబడిదారులు కోరుకుంటున్నారు. చైనాలో ఉత్పాదక స్థావరాలు కలిగి ఉన్న చాలా కంపెనీలు భారతదేశంలో తమ సొంతంగా లేదా టాటా,అంబానీ, అదానీ, బిర్లా మొదలైన భారతీయ బడాపెట్టుబడిదారుల సహకారంతో తయారీ సౌకర్యాలను స్థాపించడానికి ఆసక్తిగా ఉన్నాయి. ఇటీవలి సంవత్సరాలలో తమిళనాడు భారతీయ, విదేశీ ప్రధాన ఉత్పాదక సంస్థల కేంద్రంగా ఉద్భవించింది. ఇది ప్రపంచ గుత్తాధిపత్యసంస్థల నుండి బిలియన్ల డాలర్ల పెట్టుబడులను ఆకర్షించింది. వీటిలో చాలా కంపెనీలు అటువంటి సవరణ కోసం గట్టిగా లాబీయింగ్ చేసినట్లు సమాచారం. పనిగంటలు పెంచడం అనేది ఈ సవరణలో అతి ముఖ్యమైన, హానికరమైన నిబంధన. ఈ ముఖ్యమైన రాజకీయ సమస్యపై తమిళనాడు కార్మికులు చేసిన విజయవంతమైన ఐక్యపోరాటం చాలా ముఖ్యమైనది. రాజకీయ, కార్మిక సంఘాల విభేదాలను పక్కనపెట్టి శ్రామికవర్గ ఐక్యతను పటిష్టం చేసుకోవాలి. ●

# ప్రజారవాణా పెంచి రోడ్డు ప్రమాదాలు తగ్గించాలి

**టి.సాంబశివరావు**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో వాహన తయారీ సంస్థలకు చౌకగా ఇచ్చే భూములు, నీరు, విద్యుత్ వంటి రాయితీలతో కార్లు, ట్రక్కుల వంటి తయారీ రంగంలో పురోగతి, మరోవైపు ఐటి, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో అనూహ్య ఆర్థిక అభివృద్ధితోపాటు, చౌక వాహన రుణాలతో తోటి వారికి ఉందని పోటీగానో, లేదని గొప్పల కోసమో కార్లు కొనడం ఎక్కువైంది. వాహన రుణాలు, పెట్రోలు అలవెన్సులు వంటి రాయితీలతో ఉద్యోగుల్లో కూడా కొనుగోళ్లు పెరిగాయి. వీటివల్ల దేశంలో ఇంధన వాడకం భారీగా పెరుగుతుంటే వాయుకాలుష్యం కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. రోడ్డు ప్రమాదాల వలన యేటా లక్షల మంది ముఖ్యంగా యువత మరణించడం, అంతకంటే అధికంగా గాయపడటం జరుగుతుంది. రోడ్డు ప్రమాదాల్లో మనదేశం ప్రథమ స్థానానికి చేరబోతుంది. అంతేకాకుండా త్వరలో ట్రాఫిక్ సమస్యలను ప్రభుత్వ యంత్రాంగం నియంత్రించలేని స్థాయికి చేరుకుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజల ప్రతినిధులు, కోటీశ్వరులు కూడా పర్యావరణ పరిరక్షణకు తమవంతుగా విధులకు సైతం సైకిల్స్ విరివిగా వాడుతూ ఉంటే ఇక్కడ మన ప్రజాప్రతినిధులు కబుర్లు చెప్పటమే కానీ కార్యాచరణ ఉండదు. ఒక మంత్రి బయటకు వెళ్లాలంటే వెనుక ఐదారు కార్లు వెళ్లాల్సి ఉంటుంది. ప్రజలేమో వేలంవెర్రిగా, అవసరం లేకపోయినా అప్పులు చేసి మరీ కార్లు కొని పార్కింగ్ లేని తమ ఇళ్ల ముందు, ఇరుకు సందుల్లో సైతం రోజుల తరబడి రోడ్లపైనే నిలిపి ఉంచడం వలన ఎప్పటికప్పుడు రోడ్లను విస్తరిస్తున్నా, ప్రధాన రోడ్లు కూడా ఇరుకుగా మారి ప్రజలు అవస్థలు పడుతూ ఉన్నారు. విమానాలు, కాన్వాయ్‌ల్లో తిరిగే మంత్రులకేమో ఆ ట్రాఫిక్ సమస్యలు తెలియదు. ఒకప్పుడు వీధికొక ద్విచక్ర వాహనం, పిమ్మట ఇంటికొకటి, ఆ పిమ్మట మనిషి కొకటి దశ పోయి ఇప్పుడు అమెరికా వలె ఇంటికొక కారు అనే స్థితి వచ్చేస్తుంది. ఇంట్లో ఎక్కువ మంది ఉంటే కార్ల సంఖ్య కూడా పెరుగుతుంది. అయితే అమెరికా జనాభా తక్కువ. విశాలమైన గృహాలు. ఇక్కడ అత్యధిక జనాభా మాత్రమే కాక సందు గొందులు, పార్కింగ్ లేని గృహాలే అత్యధికం. ఈ తీవ్ర సమస్యను ప్రభుత్వాలు గుర్తించి ఇకనైనా వ్యక్తిగత వాహన వినియోగం తగ్గడానికి ప్రభుత్వాలు వాహన రుణాలు నిలిపివేయాలి. అందు



వల్ల బ్యాంకుల వద్ద నగదు మిగిలిపోతే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ రుణాలకు వెళ్లకుండా వడ్డీ ఎక్కువైనా, మన బ్యాంకుల నుండి తీసుకుంటే మన ప్రజలకే ఉపయోగపడుతుంది. నగరం, పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై రోజుల తరబడి కార్ల వంటి పెద్ద వాహనాలను నిలిపి ఉంచితే పార్కింగ్ ఫీజ్ విధించాలి. (సామాన్యులు వాడే సైకిళ్లపైన కూడా గతంలో మున్సిపాలిటీలు రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ ఫీజు వసూలు చేశాయి) ఇక మన ప్రభుత్వాలు బస్ ఛార్జీలను తరచూ పెంచుతూ ఉంటే కుటుంబాలతో కార్ల ప్రయాణం ఎక్కువైంది. కనుక లాభనష్టాల సంగతి పక్కన బెట్టి పర్యావరణ రక్షణకు, కొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో వలె మనకి నామమాత్రపు బస్ ఛార్జీలతో ప్రజారవాణా పెంచితే వ్యక్తిగత కార్ల వాడకం, ట్రాఫిక్ రద్దీ కూడా తగ్గుతాయి. సంచి లాభం చిల్లి పూడ్చిందన్న సామెతలా మన విదేశీ మారక నిల్వల్లో అత్యధిక భాగం చమురు దిగుమతులకే ఖర్చుపోతుంది. కనుక ఇకనైనా ఇంధన పొదుపు కోసం ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలి. కాగితాలకే పరిమితమైపోతున్న గ్రామీణాభివృద్ధిపై దృష్టిసారించి అక్కడ లభ్యమయ్యే బయోగ్యాస్, గోబర్ గ్యాస్, చెరుకు నుండి తీసే ఇథనాల్ ఇంధనం వంటి స్వదేశీ ఉత్పత్తులను పెంచడం, గృహాలకు సౌర విద్యుత్ పరికరాలను చౌకగా అందించడం వంటి చర్యలతో విదేశీ చమురు దిగుమతులను తగ్గించాలి. కనీసం అన్ని మండల కేంద్రాల్లో విద్య, వైద్యం, వంటి కనీస అవసరాలను ఏర్పాటు చేస్తే పట్టణాలు, నగరాలకి నిత్య వాహన ప్రయాణాలు, కాలుష్యం తగ్గుతాయి. గ్రామాల్లో నివసించేవారికి కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తే వారు పట్టణాలకు వలస రాకుండా ఉంటారు. పులిని చూసి నక్కవాతలు పెట్టుకున్న విధంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి గడ్కరీ సంపన్న అమెరికా దేశం కంటే గొప్పగా రోడ్లు నిర్మిస్తామని ఈ మధ్య ప్రకటిస్తూ భారీ హైవేలు, డిజిటల్ హైవేలు, ఫ్లైఓవర్లకి ఉదారంగా లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు గాని అతిచౌక రవాణా వ్యవస్థలైన బ్రిటిష్ కాలం నాటి జల, రైలు, మార్గాలపై శీతకన్ను వేశారు. కనుక ఖర్చుతో కూడుకున్న ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డు రవాణా కంటే చౌక, రవాణా సాధనాలైన జల, రైలు మార్గాల వృద్ధికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక ప్రభుత్వ రంగంలో కూడా వాహన, ఇంధన వినియోగం భారీగా పెరిగిపోతుంది. కనుక ముందు మన మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసేవకులన్న సంగతి గుర్తుంచుకొని వివిఐపి కార్ల, కాన్వాయ్‌ల సంస్కృతి తగ్గించుకొని అభివృద్ధి చెందిన దేశాల్లో వలె సాధ్యమైనంత వరకు నిరాడంబరంగా, ఆదర్శంగా ఉంటూ ప్రజలకు మార్గదర్శకంగా నిలిస్తే ప్రజల్లో కూడా మార్పు వస్తుంది. ●

# ఉల్లంఘనల నిర్మాణానికి నోటీసులు

గోపాలపట్నం, మే 30, ప్రభాతవార్త

వార్త ప్రభావం

ప్లాన్ మంజూరులో, నిర్మాణంలోను అవకతవకలకు పాల్పడిన కట్టడంపై జివిఎంసి టౌన్‌ప్లానింగ్ సిబ్బంది చర్యలు షురూ చేసారు. "లేనిది వున్నట్టు... అంతా కనికట్టు..." పేరిట వెలువడిన 'వార్త'కు స్పందించిన 8వ జోన్ టౌన్‌ప్లానింగ్ ఇంఛార్జి అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణమూర్తి నోటీసులు జారీచేసారు. రహదారి విస్తరణలో జివిఎంసిని తప్పుదారి పట్టించినట్టు, అలాగే సెట్‌బ్యాక్‌ల విషయంలో నిబంధనలు ఉల్లంఘించినట్టుగా పేర్కొంటూ తదుపరి అనుమతి వచ్చే వరకు పనులను నిలుపుదల చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసారు. ఈమేరకు నోటీసులను 471 సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి సుశీల్‌కుమార్ నిర్మాణదారులకు అందజేసారు. క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదికను జివిఎంసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని, వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడతామన్నారు. ఇరుకు రహదారిలో బహుళ అంతస్తుల భవన నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న స్థానికులు దీంతో సంతోషం వెళ్ళబుచ్చుతున్నారు. వాస్తవాలను వెలుగులోకి తీసుకు వచ్చి తమకు న్యాయం చేసిన 'వార్త'కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# హామీలను నెరవేర్చే ఘనత జగనన్నదే



గోపాలపట్నం, మే 30, ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టి పరిశీలకుడు ఎస్ఎ రహ్మాన్ అన్నారు. జగనన్న ప్రభుత్వం గద్దెనెక్కి నాలుగేళ్ళు పూర్తి కావస్తున్న దృష్ట్యా మంగళవారం నియోజకవర్గ పరిదిలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా రహ్మాన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం చేసే విధంగా పరిపాలన చేపడుతున్న జగన్మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికలలో కూడా భారీ విజయం సాధిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ సంధర్భంగా కేక్ కట్ చేసి జరుపుకున్న వేడుకలలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, క్లస్టర్ ఇంఛార్జి గేదెల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం సహించం

## జివిఎంసి కమిషనర్ వర్మ



గోపాలపట్నం, మే 30, ప్రభాతవార్త

నగరంలో పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే తప్పకుండా చర్యలను ఎదుర్కోవాల్సి వుంటుందని జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ హెచ్చరించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విఐపి రోడ్డు, మెడికవరు జంక్షన్, జూపార్క్, ఎండాడ నుంచి ఋషికొండ ప్రాంతాలలో కలియతిరిగారు. ప్రధాన రహదారులతో పాటు వీధి రహదారులను కూడా పరిశుభ్రంగా వుంచేలా సిబ్బంది భాధ్యత వహించాలన్నారు. ఎండాడలోని ప్రజా మరుగుదొడ్లను పరిశీలించిన ఆయన వాటి నిర్వహణను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# ప్రజలను మభ్యపెట్టేందుకే టిడిపి మేనిఫెస్టో

## సంక్షేమం,అభివృద్ధి వైసిపితోనేసాధ్యం-దమ్ముంటే చర్చకు రండి

## అనుచితవ్యాఖ్యలు సహించం-'నాలుగేళ్లు' సంబరాల్లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



కొయ్యూరు, మే30, ప్రభాతవార్త

ప్రజలను మభ్యపెట్టి ఎలాగైనా అడ్డదారిలో గెలవాలనే లక్ష్యంతోనే టిడిపి మేనిఫెస్టో తయారుచేసినట్టుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి ఎద్దేవాచేసారు. వైసిపిఅధికారంలోనికి వచ్చి పాడేరు ఎమ్మెల్యేగా భాగ్యలక్ష్మి,అరకుఎంపిగా గొడ్డేటిమాధవి గెలుపొంది నాలుగేళ్లు పూర్తయిన సంధర్భంగా మంగళవారం మండలకేంద్రంలోని జెడ్పీగెస్టుహౌస్‌లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పార్టీశ్రేణుల సమక్షంలో కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ-నవరత్నాలుపేరుతో ఇచ్చిన హామీలను 98శాతం వైసిపిప్రభుత్వం అమలుచేసిందన్నారు. దేశంలో ఇచ్చినహామీలను 98శాతం పూర్తిచేసిన ఏకైక ప్రభుత్వం వైసిపియేనన్నారు. కేవలం గెలవడమే లక్ష్యంగా టిడిపిమేనిఫెస్టో ఉందని, గతంలో కూడా ఎన్నికలముందు హామీలను గుప్పించి అధికారంలోనికి వచ్చాక ఇచ్చిన హామీలను చంద్రబాబు ప్రక్కనబెట్టారన్నారు. సంక్షేమం,అభివృద్ధేకాకుండా పరిపాలనావ్యవస్థలో సమూలమార్పులు తీసుకువచ్చి ఇంతవరకు భ్రష్టుపట్టించిననేతలకు జగన్ గుణపాఠంచెప్పారన్నారు. అమ్మఒడి, చేయూత, భరోసా, దీవెన, కానుక తదితర సంక్షేమపధకాలతో ప్రతిపేదకుటుంబానికి ఆర్ధికచేయూతనిచ్చిన ఘనత వైసిపిప్రభుత్వానిదేనన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయరంగాలను అధికప్రాధాన్యతనిచ్చి ఆయారంగాల్లో సమూలమార్పులు తీసుకొచ్చామన్నారు. నాడునేడుతో విద్యావ్యవస్థలో పెనుమార్పులు వచ్చాయని, కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్య అందుతుందన్నారు. ఇక వైద్యరంగంలో ఫ్యామిలీఫిజీషియన్ కాన్సెప్ట్ [illegible]. సచివాలయవ్యవస్థ తదితరాలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆరులక్షలమందికి ఉపాధికల్పించిన ఘనత సిఎంజగన్‌దేనన్నారు. టిడిపి గ్రామాల్లోనికెళ్లి చెప్పుకోవడానికికూడా ఏమీ లేదన్నారు. అందుకే ఆమోదయోగ్యంకాని [illegible] సిఎంజగన్‌పై అనుచితవ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని, అభివృద్ధి,సంక్షేమంపై దమ్ముంటే చర్చకు రావాలని ఆమె సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, [illegible], ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, వైసిపినేత గాదిసత్యనారాయణ, దొనూరుఎంపిటిసి [illegible], పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వైసిపినేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యఅధికారులను ఇక సహించేది లేదు-ఎమ్మెల్యే

## సర్పంచ్‌ల అభిప్రాయాలను గౌరవించాలి-ఏకపక్ష ధోరణిలో వాలంటీర్లు

## కినుకవహించిన సర్పంచ్‌లు, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి బుజ్జగింపు

## వాదోపవాదనల నడుమ ఆసక్తిగా సర్వసభ్యసమావేశం



కొయ్యూరు, మే30, ప్రభాతవార్త

[illegible] విధులలో నిర్లక్ష్యంవహిస్తున్న అధికారులను ఏమాత్రం సహించబోనని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి



బడుగురమేష్ అధ్యక్షతన నిర్వహించిన మండలసర్వసభ్యసమావేశానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె వైద్య, [illegible], విద్యుత్, హార్టికల్చర్, వ్యవసాయ [illegible] తదితర వివిధ శాఖలవారీగా రివ్యూనిర్వహించారు. గత సర్వసభ్యసమావేశంలో సభ్యులు వివిధ శాఖలవారీగా లేవనెత్తిన సమస్యలు ఏమేరకు పరిష్కారమయ్యాయో సంభందితశాఖల అధికారులను ఆరాతీసారు. సమస్యల పరిష్కారానికే సర్వసభ్యసమావేశాలు, ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు విన్నవించిన సమస్యలపరిష్కారానికి అధికారులు చొరవచూపాలన్నారు. కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా ఉంటూ [illegible] ఉంటున్నారు. అలాగే పంచాయితీకార్యదర్శులంతా స్థానిక సర్పంచ్‌ల అభిప్రాయాలను గౌరవించాలన్నారు. ప్రజాప్రతినిధులతో అధికారులు అనుసంధానంగా పనిచేసినప్పుడే అభివృద్ధి,సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. గ్రామవాలంటీర్లు కొంతమంది ఏకపక్షధోరణితో వ్యవహరిస్తున్నారని, అటువంటివారిని నియంత్రించాల్సిన ఆవశ్యకతెంతైనా ఉందన్నారు. మూలపేట, కినపర్తిలలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వాలంటీర్లపై చర్యలకై అధికారులను ఆదేశించారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి కొంతమంది అధికారులు గైర్హాజరవడంపై ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తీవ్రఅసహనం వ్యక్తంచేసారు. కాగా కొంతమంది సభ్యులు సమస్యలు లేవనెత్తిన క్రమంలో సభలో కొంతవాదోపవాదనలు చోటుచేసుకుని గందరగోళం ఏర్పడింది. కాగా సమావేశానికి ముందు తమకు ఎటువంటి నిధులు కేటాయించడంలేదన్న కారణంతో సర్పంచ్‌లు సభకు [illegible] ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి బుజ్జగించి సభకు రప్పించారు. ఇదిలా ఉండగా జెడ్పీటిసి వారానూకరాజు వ్యవసాయశాఖపై మాట్లాడుతూ-అధికారులు [illegible] ప్రస్తావించడంతో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి కలుగజేసుకుని ప్రజాప్రతినిధులు బహిరంగంగా మాట్లాడేటప్పుడు జాగ్రత్తవహించాలని, మాటతీరు సక్రమంగాలేకపోతే ప్రభుత్వంపై మచ్చపడుతుందని సభలో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా కొంతమంది సభ్యులు [illegible] తప్ప, మిగతా ఎక్కువమంది సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సమస్యలను లేవనెత్తడంవలన ప్రయోజనంలేదంటూ మౌనంగా ఉండిపోయారు. ఆసక్తిగా సాగిన ఈ సర్వసభ్యసమావేశంలో వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, [illegible], ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, ఎంపిడిఒ మేరీరోజ్, తహశీల్దార్ తిరుమలరావు, [illegible] రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్‌జెఇ విశ్వతేజ, ఎంఇఒ బోడనాయుడు, వెలుగుఏపిఎం శ్రీనివాసరావు, [illegible], పిహెచ్‌సివైద్యాధికారులు, తదితరశాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో సర్పంచ్‌లపై వివక్ష చూపుతారా..

## ఎమ్మెల్యే సాక్షిగా సర్వసభ్యసమావేశంలో కినపర్తిసర్పంచ్ ఫైర్



కొయ్యూరు, మే30, ప్రభాతవార్త

అభివృద్ధినిధుల కేటాయింపులోనూ, పనుల కేటాయింపులోనూ సర్పంచ్‌లపై అధికారులు, మండలస్థాయి ప్రజాప్రతినిధులు వివక్ష చూపుతున్నారంటూ, సర్వసభ్య సమావేశంలో పలుమార్లు సర్పంచ్‌లు లేవనెత్తిన సమస్యలను ఏఒక్కటి పరిష్కరించడంలేదంటూ మండలసర్వసభ్యసమావేశంలో కినపర్తి పంచాయితీ సర్పంచ్ రీమెలశ్రీనువాస్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. సర్వసభ్యసమావేశం జరుగుతుండగా మద్యలో లేచిన సర్పంచ్ శ్రీనువాస్ తమ పంచాయితీలో పంచాయితీభవనంలేదని, కేవలం 1కి.మీ.దూరంలో ఉన్న రిట్టమానుపాలెం గ్రామానికి రోడ్డు నిర్మించడంలేదంటూ చెబుతూనే, తమకు అడ్డొస్తున్న నిబంధనలు, ఎంపిపి,జెడ్పీటిసి,వైస్ఎంపిపిలకు అడ్డురావడంలేదా? వారిగ్రామాలకు రోడ్లు ఎలా నిర్మించారంటూ ప్రశ్నించారు. స్వయానా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి వారించినా సర్పంచ్ శ్రీనువాస్ ఆగకుండా తమకు సమాధానంచెప్పితీరాలని డిమాండ్‌చేసారు. సర్పంచ్ తీరుపై ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ఆగ్రహం వ్యక్తంచేయడంతోనూ, అలాగే సభలో మాట్లాడేతీరు అలాకాదంటూ ఎంపిపి బడుగురమేష్ అభ్యంతరం వ్యక్తంచేయడంతోనూ ప్రజాసమస్యలపై మాట్లాడనివ్వని సమావేశంలో తానెందుకంటూ, ఇది తానొక్కడి అభిప్రాయంకాదని, సర్పంచ్‌లందరి అభిప్రాయమంటూ సభను బహిష్కరించి బయటకు వెళ్లిపోవడం సభలో ఆసక్తిపరిణామంగా మారింది. ఇదిలా ఉండగా సభలో అధికమంది సర్పంచ్‌లు సర్పంచ్ రీమెలశ్రీనువాస్ వాదనను సమర్ధిస్తున్నప్పటికీ మొహమాటంతో ఎవరూ బయటపడలేనట్టు తెలుస్తోంది. అయితే సర్పంచ్ రీమెలశ్రీనును బుజ్జగించి సభలోనికి రప్పించేందుకు జెడ్పీటిసి వారానూకరాజు, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ సంఘటనను సభికులంతా ఆసక్తిగా తిలకించారు.

# 'మహానాడు' భయంతో బైక్‌ర్యాలీలు, మతిభ్రమించిన ప్రకటనలు-టిడిపి



కొయ్యూరు, మే30, ప్రభాతవార్త

రాజమండ్రిలో జరిగిన మహానాడు విజయవంతమవడంతో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి భయంతో బైక్‌ర్యాలీలు నిర్వహించి మేకపోతుగాంభీర్యం ప్రదర్శిస్తూ, మతిభ్రమించిన ప్రకటనలు చేస్తున్నారంటూ మండల టిడిపినేతలు ఒకప్రకటనలో ఎద్దేవాచేసారు. మంగళవారం మండలటిడిపి అధ్యక్షుడు గొలిసింగిసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, కొర్రురామమూర్తి, వై.వరహాలబాబు, పుల్లయ్య, పొటుకూరి సన్యాసిరావు విలేకరులతో మాట్లాడుతూ ఇలా విమర్శించారు. నాలుగేళ్లు మూలన కూర్చుని, ఇప్పుడు మంగళగిరిలో పట్టాలిస్తున్నామంటూ వైసిపి కొత్తడ్రామాకు తెరతీసిందన్నారు. ఎక్కడో గుంటూరులో ఇళ్లపట్టాలు గూర్చి ఎమ్మెల్యేభాగ్యలక్ష్మికి ఎందుకని ప్రశ్నించారు. పాడేరునియోజకవర్గంలో గడపగడపకు తిరుగుతున్న ఎమ్మెల్యే, ఇప్పటికి ఒక్క పక్కాఇళ్లయినా కట్టించారా?అని ఎద్దేవా చేసారు. సొంతూరుకు ఏమీచేయలేని ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, అమరావతిలో పట్టాలగూర్చి ర్యాలీలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. టిడిపిమేనిఫెస్టో గూర్చి మాట్లాడుతున్న ఎమ్మెల్యే, వైసిపి మేనిఫెస్టోలోని హామీల్లో ఎన్ని అమలుచేసారో తెలుసుకోవాలన్నారు. అమ్మఒడి, ఫింఛన్ ఇలా ప్రతిపధకం అమల్లో చెప్పిందొకటి, చేసేదొకటని విమర్శించారు. మద్యపాననిషేధం, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు మాటేమైందన్నారు. ఏజన్సీలో నివాసులకు 45ఏళ్లకే పింఛన్ ఏమైందన్నారు. టిడిపి అమలుచేసిన ఎన్నో సంక్షేమపధకాలకు వైసిపి తూట్లు పొడిచిందన్నారు. నిత్యావసరధరలు. వంటగ్యాస్, విద్యుత్, బస్‌ఛార్జీలు అకాశాన్నంటాయన్నారు. నిరుద్యోగులకు జాబ్‌క్యాలండర్ ఊసేలేదన్నారు. ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి అంతస్థు కట్టుకుంటేచాలదని, పేదోళ్లకు కనీసగూడు కట్టించాలని వ్యంగ్యాస్త్రం విసిరారు. పేదోడికి ఎంతో ఉపయోగకరంగా ఉండే చంద్రన్నబీమా రద్దుచేయడంతో యజమానులు ఆకస్మికంగా మృతిచెందిన ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయని ఇది ఎమ్మెల్యేకు కనబడలేదా?అన్నారు. తప్పును కప్పిపుచ్చుకునేందుకే వైసిపినేతలు ర్యాలీలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

# పెదమాకారం 'గడపగడప'లో అపశృతి

## బైక్‌పైనుండి జారిపడ్డ ఎఎంసిచైర్మన్ రాజులమ్మ



కొయ్యూరు, మే30, ప్రభాతవార్త,

గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో స్వల్పఅపశృతి చోటుచేసుకుంది. కార్యక్రమానికివెళ్లి తిరిగివస్తూ చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతి రాజులమ్మ బైక్‌పై నుండి జారిపడటంతో గాయాలపాలయ్యారు. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం మండలంలోని పెదమాకారం సచివాలయం పరిధిలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతి రాజులమ్మ తిరుగుప్రయాణంలో ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్ బైక్‌పై ఎక్కి, భీమవరం సమీపంలో రోడ్డుగతుకులమయమై ఉండటంతో దురదృష్టవశాత్తూ రాజులమ్మ బైక్‌పై నుండి జారిపడటంతో మొఖంపైనా, చేతులపైనా గాయాలయ్యాయి. వెంటనే ఆమెను ఎంపిపి బడుగురమేష్, వైస్ఎంపిపి అప్పనవెంకటరమణ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, ధోనిబాబ్జీ తదితరులు కేడిపేట పిహెచ్‌సికి తరలించి చికిత్స చేయించారు. కాగా రాజులమ్మ పరిస్థితిని ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు.

# ప్రాణాలతో పోరాడుతున్నవారికి ప్రాణాలు పోస్తారు

## కానీ ఆరుబయటే అయోమయంలో 104 సిబ్బంది జీవితాలు-పనిఉన్నాలేకపోయినా నిద్రలేని రాత్రులతో 104సిబ్బంది

## వరండా ఆరుబైటే వీరి నివాసం -ఎందుకు బ్రతుకుతున్నామో ఎందుకు ఉద్యోగం చేస్తున్నామో తెలియని వీరి పరిస్థితి

## 104లో పనిచేసే మహిళాసిబ్బంది జీవితాలు మరింత దుర్భరం

పాయకరావుపేట, మే 30 ప్రభాతవార్త

పాయకరావుపేట 104 వాహనాల్లో పనిచేసే సిబ్బంది కనీస వసతులు లేక ఆసుపత్రి వరండాలో నిద్రిస్తూ సవాలక్షసమస్యలతో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. వీరి సమస్యలు పట్టించుకునే నాదుడే కరువయ్యాడు. ఎక్కడైనా ప్రమాదం జరిగిందని ఫోన్‌వస్తే కుయ్ కుయ్ మంటూ అత్యంత వేగంగా ప్రమాదాలు సైతం లెక్కచేయకుండా వాహనాలు నడుపుతూ ప్రమాదాలు జరిగిన చోటికి చేరుకుంటారు. అక్కడ ప్రాణాలతో పోరాడుతున్న వ్యక్తులను ఎంతో భాద్యతగా 104 వాహనం ఎక్కించి మళ్లీ అదేవేగంతో చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువెళ్ళి వాళ్ళను బ్రతికించే ప్రయత్నం చేస్తుంటారు. వీరు తీసుకువచ్చిన వాహనంలో ఎవరైనా వ్యక్తి



మరణిస్తే వీరిమనసు చివుక్కుమంటుంది. ఆరోజంతా ఏదో పోగొట్టుకున్నట్లే జీవితం గడుపుతారు. ఎంతో భాద్యతాయుతంగా భాద్యతలు నిర్వహిస్తున్న సున్నితమైన మనసుకలిగిన వీరికి ప్రభుత్వం పడుకునేందుకు పాయకరావుపేట ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో కనీసం వసతిసౌకర్యం కూడా



కలిగించలేదు. గతంలో పాత ఆసుపత్రి ఉండేది. అప్పుడు ఎలాగూ సౌకర్యాలు లేవు. వీరికి నిభందనల ప్రకారం కొత్త ఆసుపత్రిలో వీరికి కూడా వసతిసౌకర్యం లేదు. దీంతో రాత్రిసమయాల్లో ఆసుపత్రి వరండా తదితర ప్రాంతాల్లో దోమల మద్య ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. రాత్రిసమయంలో ప్రమాదాలు జరిగితే ఎలాగో పరిగెత్తుకుని వెళ్ళి వారిప్రాణాలను కాపాడాలి. 104 సిబ్బంది ప్రతిరోజూ పాయకరావుపేట పిహెచ్‌సి ప్రాంగణంలోనే ఉండాలి. ఎక్కడికో రూమ్‌కు వెళ్ళి నిద్రించడానికి వీలులేదు. అక్కడనుంచే ఏదైనా ప్రమాదం జరిగినట్లు ఫోన్‌వస్తే 104 వాహనంలో పరిగెత్తుకు వెళ్ళాలి. కాగా ఎలాంటి ప్రమాదాలు జరగని రోజుల్లో వీరు ఆసుపత్రిలో వీరికి కేటాయించిన గదుల్లో రెస్టుతీసుకుంటూ కొద్దిసేపు



పడుకోవచ్చు. కానీ 104సిబ్బందికి ఎలాంటి రూములు ఆసుపత్రిలో కేటాయించకపోవడంవల్ల ఆరుబైటే రెస్టుతీసుకుంటూ కొద్దిసేపు నిద్రిస్తూ అనారోగ్యం పాలవుతున్నారు. మొత్తం 6గురు 104సిబ్బంది ఉండగా వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. మహిళల పరిస్థితి మరింతదుర్భరంగా ఉంది. మహిళలు ఆరుబైట నిద్రించడం అంటే వారికి ఎంత ఇబ్బందిగా ఉంటుందో ఊహించుకుంటేనే ఎంతో భాదగా ఉంటుంది. ప్రభుత్వం ఉద్యోగులకు సౌకర్యాలు కల్పిస్తూ వారిచేత సేవలు చేయించుకోవాలి తప్ప వారిని ఇబ్బందిపెడుతూ సేవలు చేయమంటే ఎలా చేస్తారు. ఇది ప్రభుత్వఅధికారులు అర్ధం చేసుకోవాలి. తక్షణమే ఉన్నతస్థాయి అధికారులు స్పందించి 104 సిబ్బందికి ఆసుపత్రి ఆవరణలో వసతిసౌకర్యం కల్పించాలని సిబ్బంది కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా పాయకరావుపేటకు కేటాయించిన 104 వాహనం కొత్తగా సియం జగన్ ప్రవేశపెట్టిన ఆధునికటెక్నాలజీతో కూడిన వాహనం కాదు. ఈవాహనంలో అన్నిసౌకర్యాలు లేవని తెలిసింది. పాయకరావుపేట హెడ్‌క్వార్టర్సు లో ఉన్న ఆసుపత్రికి అన్ని సౌకర్యాలు లేని 104 వాహనం కేటాయించడం దారుణం. తక్షణం అధికారులు, ఎమ్మెల్యే గొల్లబాబూరావు జోక్యం చేసుకుని అన్ని ఆదునికసౌకర్యాలు ఉన్న వాహనాన్ని పాయకరావుపేటకు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఊరకాలువ పనులకు డెక్కన్ తోడ్పడాలి



పాయకరావుపేటరూరల్, మే 30 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం సత్యవరం ఊరకాలువ పనులకు సిఎస్ఆర్ నిదులతో చేపట్టేందుకు సహకరించాల్సిందిగా ఢెక్కన్ ఫైన్‌కెమికల్‌ను ఎంపీడీఓ సాంభశివరావుకోరారు. దీంతో మంగళవారం ఎంపీడీఓ సాంభశివరావు ఊరకాలువ పనులకు సంభందించిన ఎస్టిమేషన్‌ను ఢెక్కన్‌సంస్థ ప్రతినిది సూర్యనారాయణరాజుకు అందచేసారు. ఈకార్యక్రమంలో కార్యదర్శిసత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# శ్రీ సీతారాములు విగ్రహ ప్రతిష్ఠకు..యజ్ఞహోమాలు..



గొలుగొండ మే 30, ప్రభాతవార్త

చీడిగుమ్మల గ్రామంలో పునర్‌నిర్మణం జరిగిని అలయంలో శ్రీ సీతారాముల అలయంలో విగ్రహ ప్రతిష్ఠకు సోమవారం గణపతిపూజలో మఖహోమాలు ప్రారంభించారు. రెండు రోజులుగా నిర్వహిస్తు ప్రత్యే పూజలల్లో గ్రామపెద్దలు పాల్గోని హోమం చేస్తున్నారు. గ్రామ పురోహితులు అనపిండి ఫణికుమార్, కిషోర్‌వర్మ అధ్వర్యంలో మూడురోజులు పాటు ప్రత్యేక పూజలు అంనతం బుదవారం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సం ఉంటుదని మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ,కామిరెడ్డి గోవింద తెలిపారు. గ్రామంలో శిదిలాస్థలో ఉన్న అలయ ఒను పునర్ నిర్మాణం కోసం గత ప్రభుత్వం హయాంలో దేవాదయ దర్మాదయ శాఖ నుండి మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్వర్యంలో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనిధులతో పునర్ నిర్మాణం చేసిన అలయంలో ఈనెల 31 బుదవారం ఉదయం 8గంటల 9నిమిషములకు శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ఠకు వేదపడితులు శుభముహుర్తం నిర్ణయించారని తెలిపారు. సోమవారం, మంగళవారం రెండు రోజులు యఖహోమాలు చేసి బుదవారం ప్రతిష్ఠ నిర్వహిస్తామన్నారు. ఈ కార క్రమంనకు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు,పద్మావతి దంపతులు ప్రత్యేక అవ్వానితులుగా పాల్గో ప్రతిష్ఠలో పాల్గొంటారని తెలిపారు. అనతరం భారీ అన్నసంతర్పణ కార్యక్రయం ఉంటుదని భక్తులు,పరిసరగ్రామ ప్రజలు పాల్గోని సీతరామస్వామి వారిని దర్శించికోని ప్రసాదం స్వీకరించాలని కోరారు. బుదవారం ఉదయం తప్పెడగుళ్ళు, సాయంత్రం ప్రత్యేక సాంసృతికి కార్యక్రమాలు, రాత్రికి సీతారాములవారి కళ్యాణం నాటకం, డ్యాన్సు బేబి డ్యాన్సు (బాలురైడర్సు) ఏర్పాటు చేసామన్నారు. విగ్రహ ప్రతిష్ఠకు ప్రతీఒక్కరు హజరై స్వామివారి అశీస్సులు పోందాలని అలయ కమిటీ సభ్యులు కోరారు.

# వైకాపా ప్రభుత్వ నాలుగేళ్ళ పాలనపై కార్యక్రమం



రాజవొమ్మంగి, మే 30, ప్రభాతవార్త

వైయస్ఆర్ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ళు పాలన పూర్తయిన సందర్భంగా రాజవొమ్మంగిలో వైకాపా నాయకులు కార్యక్రమాలను నిర్వహించారు. పిహెచ్‌సిలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలును మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, పార్టీనాయకులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేసారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వై.యస్.రాజశేఖర్‌రెడ్డి కలలుగన్న సంక్షేమ పాలనను ఆయన తనయుడు వై.యస్.జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చుతున్నారన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో సామాన్యులకు కూడా ఉచిత కార్పోరేట్ వైద్యం పొందుతున్నారని, 108 సేవలు, ప్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గ్రామాలకు వెళ్ళి మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నారని రామకృష్ణ వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైకాపా జిల్లా నాయకులు దాట్ల వెంకటేష్‌రాజు, యంపిటిసి కనిగిరి గంగదుర్గ, సప్పా ప్రసాద్, యువజన నాయకులు నాగులపల్లి కుశరాజు, మండల మహిళా పార్టీ అద్యక్షురాలు చీడిపల్లి శాంతకుమారి, బంటుపల్లి చంద్రరావు, కనిగిరి వీరబాబు, చింతలపూడి వెంకటరమణ, మంతెన ముసలయ్య, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐక్యపోరాటమే సిఐటియు నినాదం : సిఐటియు జిల్లా నాయకులు పుట్టా రామరాజు




రాజవొమ్మంగి, మే 30, ప్రభాతవార్త

ఐక్యపోరాటమే సిఐటియు నినాదమని సిఐటియు రంపచోడవరం జిల్లా ఉపాద్యక్షులు పుట్టా రామరాజు అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలకేంద్రంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రామరాజుఆద్వర్యంలో జరిగాయి. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రామరాజు మాట్లాడుతూ 1970సం. మే 30 తేదీన మొట్టమొదటిగా సిఐటియు ఏర్పడి నేటికి 53 సం.లు పూర్తయ్యిందన్నారు. కార్మికుల హక్కులు సమస్యలు పరిష్కారానికి భవిష్యత్తులో సిఐటియు మరిన్ని పోరాటాలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రాజు, నాగరాజు, దేవుడు, బాలరాజు, సూర్య, చిన్నతల్లి, పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం పంపిణీ

పి.ఎం.పాలెం, మే 30, ప్రభాతవార్త




క్షయ వ్యాది నియంత్రణ కార్యాలయం నందు ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాదిగ్రస్తుకు పోషకాహార పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు హాజరై మాట్లాడుతూ విశాఖ జిల్లాలో ఉన్న తొమ్మిది టి.బి.కేంద్రాల ద్వారా జిల్లా వ్యాప్తంగా 514 మంది క్షయ రోగులకు పోషకాహారం అందచేయడం జరిగింది. మన జిల్లాలో ఉన్న వివిధ పరిశ్రమలు ఎన్.జి.ఓ.లు ఇతర సంఘాల ద్వారా క్షయ రోగులకు పోషకాహార నిమిత్తం సహాయం చేయడం జరిగింది. ఇందులో భాగంగా అరబిందో ఫార్మా, ఫార్మాజెల్ కంపెనీ వారి సహకారంతో మన జిల్లాలో ఉన్న 514 మంది క్షయ రోగులకు పోషకాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ పోషకాహారంలో ఒక కేజీ కందిపప్పు, ఒక కేజీ రాగిపిండి, అర కేజీ పల్లీలు, ఒక లీటర్ ఆయిల్ ప్యాకెట్, 300 గ్రాముల ప్రోటీన్ పోడర్, 15 కోడిగ్రుడ్లు, 6 నెలల కాలం పాటు ఇవ్వడం జరుగుతుంది. ఇవన్ని క్రమం తప్పకుండా మందులతో పాటు వాడాలని, ఈ పోషకాహారం తీసుకోవడం వలన క్షయ రోగులకు వ్యాది నిరోధక శక్తి పెరుగుతుందని డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డా.పూర్ణేంద్ర బాబు, జిల్లా క్షయ నివారణ అధికారి, డా.సత్యవేణి, డా.బి.ఉమాపతి, మహిళా ఆరోగ్య అధికారి, శ్రీ బి. నాగేశ్వర రావు డెమో మరియు శ్రీ నాగభూషణం, ఎమ్ పి హెచ్ ఈ ఓ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


# మేనిఫెస్టోలో మహిళలకు సముచిత స్థానం కల్పించినందుకు పాలాభిషేకం

జగదాంబ, మే30, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ మహిళల భవిష్యత్‌కు పెద్దపీట వేసినందుకు హర్షం వ్యక్తంచేస్తూ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా. ఈతలపాక సుజాత 55వ వార్డు కార్యాలయం వద్ద నారాచంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకంచేసారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో 55వ వార్డు అధ్యక్షులు గంట్యాడ వీరుబాబు, ప్రధానకార్యదర్శి ఎం.అప్పలనాయుడు, మహిళా అద్యక్షురాలు వి.అప్పలనర్స మ్మ, కార్యదర్శి ఎందేవి, ఎం.ఈశ్వరమ్మ, జి.అప్పలనర్స మ్మ, జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాంజనేయస్వామికి సింధూర అర్చన



జగదాంబ, మే 30, ప్రభాతవార్త

జాతీయరహదారి పక్కన గల సూర్యనగర్‌లో వేంచేసి ఉన్న శ్రీయోగ సిద్ధాంజనేస్వామి ఆలయ అర్చకులు శ్రీమాన్ శ్రీకాంత్ ఆచార్యులు సాంప్రదాయరీతిలో సింధూర అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో భక్తులచేసామూహికంగా సుందరకాండ పారాయణం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు యశోద దంపతులు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయకమిటీ సభ్యులు,పరిసరప్రాంతవాసులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు.

# చిరునవ్వులు చిందించే సీఎం జగన్మోహన్‌రెడ్డి

5వ పేజీ తరువాయి

అమలుచేశారు. కోవిడ్ సంక్షోభం ఆర్థిక కష్టాలను అధిగమించి మరీ పథకాలు అమలు చేసి విశ్వసనీయతకు మారుపేరుగా పాలన సాగుతోందన్నారు. అందుకే ధైర్యంగా గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఎన్నికలు రాకముందే ఎమ్మెల్యేలను ప్రతి ఇంటికి పంపించే కార్యక్రమం చేపట్టారన్నారు. నాలుగేళ్ల పాలనతో ఇంటింటికి మనిషి మనిషికి ఏం మేలు జరిగిన విషయాన్ని ఎమ్మెల్యేలు స్వయంగా వివరించారని అంతటి ధైర్యం వారికి సీఎం జగన్మోహన్‌రెడ్డిని చూసి నేర్చుకోవచ్చున్నారు. ప్రజా ప్రతినిధులను ఎల్లప్పుడు ప్రజల మధ్య వుండాలని కోరారు. గతంలో లాగ ఒక ఎమ్మెల్యేను కలవాలి అంటే చాలా పెద్ద తతంగం ఉండేదని తెలిపారు. ఏ ఒక్క సర్టిఫికేట్స్ కావాలని అన్నా ఆఫీసుల చుట్టు తిరాగాల్సి వచ్చేది ఇప్పుడు సచివాలయం సిబ్బంది ద్వారా మన ఇంటికే ప్రతినిధి ద్వారా సర్టిఫికేట్ చేరుతుందని గుర్తు చేశారు. ఇటువంటి సీఎంను మరల 2024లో తిరిగి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపడతారని ప్రజలు కూడా ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డినే కోరుకుంటున్నారని అన్నారు.

## మంత్రి గుడివాడ అమర్నాధ్ వైఫల్యంవల్లే అనకాపల్లి అభివృద్ధి కుంటుపడింది



అనకాపల్లి, మే 30, ప్రభాతవార్త

టిడిపి ప్రభుత్వంలో లక్ష్మీదేవిపేట ఆర్ఒబి ప్లైఓవర్ నిర్మానంకోసం 53.8 కోట్లను మంజూరుచేసి పనులు ప్రారంభిస్తే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను నిలిపివేసారని మాజీ ఎమ్మెల్యే నియోజకవ్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవిందసత్యనారాయణ ఆరోపించారు. మంత్రిగుడివాడ అమర్నాధ్ వైఫల్యం వల్లే ఈ బ్రిడ్జిపనులు నిలిచిపోయాయన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆర్ఒబిని పూర్తి చేయకపోతే మంత్రి గుడివాడ అమర్నాధ్ రాజీనామా చేయాలని డిమాండ్‌చేసారు. ప్యాకేజిలపై ఉన్న శ్రద్ధ నియోజకవ్గ అభివృద్ధిపై ఉండడం లేదని ఆరోపించారు. మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు చిత్తశుద్ధి ఉంటే సెల్ఫీ ఛాలెంజ్‌ను స్వీకరించాలనిఅన్నారు. కమిషన్ల కోసమే రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎసీ్స సెల్ ప్రధానకార్యదర్శి సబ్బవరపు గణేష్, యాండ్రా రామకృష్ణ, సిమిది రామకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ పిట్ల హరీష్,భానుచంద్ర అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టో అద్భుతం



అనకాపల్లి, మే 30, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు కార్యాలయంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారిమంజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధిగా పార్లమెంట్‌అధ్యక్షులు బుద్దనాగ జగదీశ్వర రావు మాట్లాడుతూ ఇటీవలజరిగిన మహానాడులో జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు ఎన్నికల మెనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేసారని 18 సంవత్సరాలు వచ్చిన ఆడబిడ్డకు 59 సంవత్సరాల వరకు నెలకు 1500 రూపాయలు ప్రకటించారని సంవత్సరానికి ప్రతి మహిళకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ప్రకటించారని బస్సులో ప్రయాణంచేసే మహిళలకు ఉచిత బస్స ప్రయాణం ఏరా ్పటు చేసారన్నాఉ. ఈ సందర్భంగా మంజు మాట్లాడుతూ టిడిపి హయాంలో మహిళలకు రక్షణ, గౌరవం చట్టసభల్లోసీట్లు కేఆయించి మమిళలను ముందకు నడిపారని మొది విడత ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాలవారికిఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. జిల్లా తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి సుకలా రమనణమ్మ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు దీపం పథకం ప్రవేశపెట్టి డ్వాక్రా సంఘాలు ఏర్పాటుచేసి ప్రతి మహిళ కుటుంబానికి ఆసరాగా మహిళలను తీర్చిదిద్దారన్నారు. ఈ సమావేశంలో కోటా నీలవేణి, చోడవరం నియోజకవర్గం తెలుగు మహిళ ఇన్‌చార్జి రేబాక మాలతి, జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి రేబాక మాలడి, రాంబిల్లిమండలం మహిళా అధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కాయల ప్రసన్న లక్ష్మి జిల్లా తెలుగు మహిళా ఉపాధ్యక్షులు భీశెట్టిహేమజిల్లా తెలుగు మహిళా కార్యనిర్వహణా కార్యదర్శి శంకర్ల పద్మలత విశాఖ అర్బన్ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు వేదుల సూర్యప్రభ, జిల్లాకార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, సైకిల్ రావాలి...సైకో పోవాలి అని నినదించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఉపయోగంలోకి తీసుకురండి



అనకాపల్లి, మే 30, ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో అధ్యక్షతన గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల మీద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్‌అధ్యక్షులు గొర్లె సూరిబాబు ఎంపిపి మాట్లాడుతూ వినియోగంలేని అంగన్వాడీ కేంద్రాలను ఉపయోగంలోకి తీసుకురావాలని వాటి మరమ్మతులకు అవసరమైన నిధులను మండల పరిషత్ నుంచి అందిస్తామన్నారు. గ్రామాల్లో జగనన్న కాలనీలకు సంబంధించి పలు సమస్యలను సర్పంచ్‌లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వీటిలో పరిష్కారానికి అధికారులకు ఆదేశించారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకుంటున్నవారు వాళ్ళకు ఎల్పీసీలు త్వరగా అందించాలని చెప్పారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, ఎంపిటీసీలు భాగం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ భీశెట్టి వరాహ సత్యవతి , జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు పెతకంశెట్టి జోసెఫ్, వైస్ ఎంపిపిలు అయితా ఆనందరావు, విల్లూరి చంద్రశేఖర్, ఎంపిడివో కె.రాధ్రారావు, డిఇ వేణుగోపాల్, మండలస్థాయి అధికారులు ,గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ తమ్మినేని ఖబడ్దార్.. నోరు అదుపులో పెట్టుకో

### విశాఖ తెలుగు తమ్ముళ్ళ హెచ్చరిక



అనకాపల్లి, మే 30, ప్రభాతవార్త

అనకాపల్లిలో జరిగిన టిడిపి ముఖ్యనాయకుల సమావేశంలో విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నెల్లిమర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన స్పీకర్ స్థానంలో ఉన్న తమ్మినేని సీతారాం అసెంబ్లీ పరిధిలో ఎమ్మెల్యేలు, మంత్రులకు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు పార్టీలకు అతీతంగా రక్షణ కల్పించే విధంగా ఆ స్థాయిలో ఉన్న తమ్మినేని ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడి బ్లాక్ క్యాటగిరీమెంటలు లేకపోతే చంద్రబాబు ఫినిష్ అని చెప్పడం స్పీకర్ దిగజారుడుతనం, స్పీకరుపదవికి కళంకం అని, తక్షణమే స్పీకర్ పదవికి రాజీనామా చేయాలని నెల్లిమర్ల శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. అంతేకాకుండా వైసిపి అధినేత వైఎస్‌జగన్‌రెడ్డి ఆ పార్టీ నాయకులు చంద్రబాబును చంపడానికి కుట్రపన్నుతున్నారని అనడానికిస్పీకర్ మాటలో అనుమానం కల్గుతున్నాయన్నారు. రోజుకో పార్టీ, పూటకో పార్టీ మారే ఊసరవెల్లి నువ్వా మా నాయకుడు చంద్రబాబు గురించి మాట్లాడేది. దమ్ముంటే రావాలని స్పీకర్‌కు సవాల్ విసిరారు. ఖబడ్దార్ తమ్మినేని నోరు అదుపులోపెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. జిల్లా టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ, జిల్లాకార్యదర్శి దాన బాల పైడికొండ మాట్లాడుతూ మహానాడులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు టిడిపి మినిమేనిఫెస్టో ప్రకటించాక అన్ని వర్గాల ప్రజల్లో హర్షాతిరేకం చూసి, మహానాడుకు ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా మహానాడు ఘన విజయం సాధించడంతో ఓర్వలేనే వైస్సార్సిపి నాయకులకు మతిభ్రమించి జగన్మోహన్‌రెడ్డి దగ్గర మెప్పు పొందడానికి పిచ్చివాగుడు వాగుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే వైస్సార్సీపికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్న నాడే నవసమాజం ఏర్పాటు

### బిఎస్‌డిపి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు చింతాడసూర్యం



జగదాంబ, మే 30, ప్రభాతవార్త

రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును సద్వినియోగంచేసుకున్న నాడే నవ సమాజం ఏర్పడి ప్రజల న్యాయబద్దమైన హక్కులు సాధించబడతాయని భారత్ సమాజోవికాస్‌పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చింతాడ సూర్యం పేర్కొన్నారు. రామటాకీస్‌వద్దగల అంబేద్కర్ భవన్‌లో పార్టీప్రథమ ఆవిర్భావ సభ జరిగింది. ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తమ పార్టీ వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టంచేసారు. భారతసమాజ పార్టీలో క్రియాశీలక కార్యకర్తలుగా, నాయకులుగా, మేధావులుగా, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులుగా ప్రజలకే అవకాశం ఇస్తామన్నారు. సంపూర్ణమైన ఉచిత విద్య, సంపూర్ణ మద్యపానిషేధం, ఉచిత ఆరోగ్యభద్రత, ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ చేసే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, వైట్‌రేషన్‌కార్డు మీద సరుకులు మరియు గ్యాస్ ఉచితం, నిత్యావసర సరుకుల ధరలు దశల వారీగా తగ్గించడానికి, ఉచిత గృహమ్,ఇంటికి ఒక ఉద్యోగం వంటి అనేక సంక్షేమ పథకాలు అందించడమే తమ పార్టీ లక్ష్యంగా చెప్పారు. ఈకార్యక్రమంలో పలువురు మేధావులు, విద్యావంతులు, పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీతంలో పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

రుషికొండ, మే 30, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం హైదరాబాద్ బెంగళూరు ప్రాంగణాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గీతం రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డైరెక్టర్ ప్రొ.రాజా ఫణి పప్పు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్, సైన్స్ ఫార్మసీ, మేనేజ్‌మెంట్ లా, సామాజిక శాస్త్ర విభాగాలలో పిహెచ్‌డి ఫుల్‌టైమ్ ప్రవేశాలకు రీసెర్చ్ ఎంట్రన్స్ టెస్ట్ (ఆర్ఈటి) ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలో లభించే మార్కుల ఆధారంగా వ్యక్తిగత ఇంటర్వ్యూ చేసి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. గీతం వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని జూన్ 10వ తేదీలోగా ఆన్‌లైన్ లో దరఖాస్తులు సమర్పించాల్సిందిగా సూచించారు.

**ఎమ్.వి.వి.ఎస్.మూర్తి రీసెర్చి ఫెలోషిప్**

గీతం పిహెచ్‌డి ప్రవేశాలు పొందిన వారిలో ప్రతిభ గల వారిని ఎంపిక చేసి వారికి నెలకు రూ. 40వేల చొప్పున డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి ఎక్సలెన్స్ రీసెర్చి ఫెలోషిప్‌ను మూడేళ్ళ పాటు అందజేస్తామని తెలిపారు.

## జగనన్న సంతకానికి నాలుగేళ్లు

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం ఆనందపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆనందపురం, జంక్షన్ వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీ తగరపువలస జంక్షన్ వ్ద చేరుకుని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో సుమారు 50శాతం పైగా ఓట్లతో మునుపెన్నడు లేనివిధంగా 151 స్థానాలతో ప్రజలు మెచ్చిన ప్రజలకు నచ్చిన నాయకులుతో ప్రజా ప్రభుత్వం స్థాపించి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేడు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుస్తూ ముందుకు సాగుతున్న మీ ప్రయాణంలో మీతో ప్రయాణం చేస్తున్నందుకు గర్వంగా ఉందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆనందపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందించారు.

## శ్రీకనకమాంబ అమ్మవారి పండుగ మహోత్సవంలో కాయల

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త

విశాఖ 25వ వార్డు సీతంపేటలో శ్రీ కృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సుమారు 100 సంవత్సరాల క్రితం నుంచి వెలసియున్న శ్రీకనకమాంబ అమ్మవారి (గ్రామదేవత) పండుగ జూన్ 11నుంచి 13 వరకు జరుగు పండుగ మహోత్సవంను ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఉపాధ్యక్షులు నమ్మి వెంకట్ ప్రధాన కార్యదర్శి సారిపల్లి గంగరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ జాయింట్ సెక్రటరీ సారిపిల్లి సంతోష్ శ్రీకృష్ణ యువజన సేవా సంఘం సభ్యులు కాయల వెంకటరెడ్డిని ప్రత్యేక పూజా నిమిత్తం ఆహ్వానించడం జరిగింది.

## జగనన్న ప్రభుత్వానికి నాలుగేళ్లు పూర్తి

గాజువాక, మే 30, ప్రభాతవార్త

బీసీ రోడ్డు టీఎన్‌ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద గాజువాక నియోజకవర్గ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని 4సంవత్సరాలు కాలం పూర్తి చేసుకొని 5వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎన్నికల పరిశీలకులు బొడ్డేటి ప్రసాద్ ఇక్ కట్ చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలు కొరకు క్యాపిటల్ రాజధాని ప్రకటించి ఈ ఉత్తరాంధ్ర ప్రజల కోసం భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు శంకుస్థాపన చేసి ఈ విశాఖ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ఉత్తరాంధ్ర దినదిన అభివృద్ధి చెందడానికి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చైర్మన్లు, డైరక్టర్లు ఈ ప్రకటించి ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో దళిత బడుగు బలహీన వర్గాలకు మహిళా సోదరీమణులకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొని వచ్చే ఘనత జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, బొడ్డు నరసింహపాత్రుడు, మహ్మద్ ఇమ్రాన్, గుడివాడ లతీష్, పల్లా చినతల్లి, గొందేశి మహేష్‌రెడ్డి, నక్క వెంకటరమణ, గొందేశి వెంకటరమణారెడ్డి, సంపంగి ఈశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, యువశ్రీ, బోగాది సన్యాసిరావు, ములకలపల్లి వెంకటేశ్, బొడ్డ గోవింద్, ఏకుల వెంకటేశ్‌గౌడ్, గొందేశి పైడిరెడ్డిరెడ్డి, కాకినాడ పెంటారావు, బోనెల జోసఫ్, నేలపాటి సత్యవతి, మంత్రి మంజుల, జెర్రిపోతుల గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టోపై అసూయ పడుతున్న వైసీపీ నేతలు

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త

టీడీపీ మేనిఫెస్టోపై వైసీపీ నేతలు అసూయ పడుతున్నారని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుమంగళవారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ మేనిఫెస్టో పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది అని అన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల మనస్సు దోచుకుందని అన్నారు. మానిఫెస్టో పవిత్ర గ్రంథం లాంటిది అని చెప్పారు. మానిఫెస్టో తయారీకి ఓ కమిటీ ఉంటుంది. అందరి అభిప్రాయాలతోనే రూపుదిద్దుకుంటుందని అన్నారు. మరికొన్ని అంశాలతో సరికొత్త మానిఫెస్టో మళ్లీ ప్రకటిస్తాం అని చెప్పారు. టీడీపీ మానిఫెస్టోపై వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. మేనిఫెస్టోలో ఆరు అంశాలు సూపర్ సిక్స్ లాంటివి అని అన్నారు. నాలుగేళ్ల పాలన అద్భుతమని డప్పు కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు జగన్ 4ఏళ్ల పాలనలో రాష్ట్రం ఆఫ్ఘనిస్తాన్ లా తలపిస్తుందని అన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామని మోసం చేశారు. ప్రత్యేక హోదా కోసం కేంద్రం మెడలు వంచుతానని జగన్ అన్నారు. కాని వెళ్లిన ప్రతిసారి జగన్ మెడలు వంచుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేదం మాట తప్పాడు మడమ తిప్పాడు పేదలకు ఇళ్ల నిర్మాణమని ఉక్కిళ్ళు ఇవ్వని పరిస్థ్ధితి రైల్వే జోన్ ఊసెత్తడం మానేశారు. నాలుగేళ్లయినా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారు. ఏడుసార్లు కరెంట్ చార్జీలు పెంచడారు అని దుమ్మెత్తి పోసారు కాపు కార్పొరేషన్ నిధులు మార్చిపోయారూ సన్నబియ్యం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక అనతలేదని మాయ మాటలు చెప్పాడు. ప్రజా వేదిక కూల్చివేత నుంచి అధికారం ప్రారంభించారు సేవ్ ఆంధ్రా పేరుతో నరకాసుర పాలనకు చరమ గీతం పాడాలి తల్లి, చెల్లిని ఇంటి నుంచి వెల్లగొట్టారు. మరోచెల్లి సునీత న్యాయం కోసం కోర్టులు చుట్టూ తిరిగేలా చేశారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఇక జగన్‌ని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు అని అన్నారు. వైసీపీ మానిఫెస్టో లాంటిది కాదు టీడీపీ మానిఫెస్టో నూటకి నూరుపాళ్లు చంద్రబాబు అమలు చేస్తారు అని చెప్పారు. సమావేశంలో ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి చిక్కాల విజయబాబు, పార్లమెంట్ పార్టీ అకిరెడ్డి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## 2019 మే 30న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్కారు ప్రమాణం

5వ పేజీ తరువాయి

చేసుకుని వారి కన్నీళ్లు తుడవడానికి అవసరమైన రీతిలో ఎన్నికల ప్రణాళికను ఆయన రూపొందించారు. నవరత్నాలు వంటి వినూత్న పథకాలు లేదా హామీలతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగునాట ఒకేసారి వచ్చిన ఏపీ శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసి చరిత్రాత్మక విజయం సాధించింది. 2019లో 150రోజు అయన మే 30, గురువారం జగన్ నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి రావడంతో ప్రతి ఇంటా లక్ష్మిదేవి అడుగుబెట్టినట్టయింది. గురువారం వచ్చిన ప్రభుత్వంతో జనానికి డబ్బుకు ఇబ్బందే లేదు. రాష్ట్ర ప్రభుత్వ వినూత్న విధానాలతో పేదలు, బడుగు వర్గాల కొనుగోలు శక్తిని వరదలు, వానలు వంటి ప్రకృతి వైపరీత్యాల కాలంలోనే గాక కోవిడ్-19 వంటి విశ్వవ్యాప్త మహమ్మారి రాష్ట్ర ప్రజలను వేధిస్తున్న సమయంలో కూడా పెంచడానికి వైఎస్సార్ సీపీ సర్కారు నగదు బదిలీ పథకాలు ఉపకరించాయి. ఇలాంటి అనేక సంక్షేమ కార్యక్రమాల వల్ల ఆంధ్రజనం డబ్బుకు ఇబ్బంది పడలేదు లక్ష్మివారం అధికారం చేపట్టిన జగన్ ప్రభుత్వానికి ఎంతటి క్లిష్ట సమయంలోనైనా ప్రజలను ఆదుకోవడానికి డబ్బు ఏదోవిధంగా సమకూరుతూనే ఉంది వైఎస్సార్సీపీ అధినేత ముఖ్యమంత్రి బృందం నిరంతర కృషితో రాష్ట్రం అభివృద్ధి మార్గంలో పరుగులు తీస్తోంది. తమ జీవితాల్లో ఇలా తాము ఊహించని మంచి మార్పులకు దోహదం చేసిన వైఎస్సార్సీపీ ఇలాగే మరో ఏడాది కాలం ముందుకు సాగాలని తమను మరింత మెరుగైన జీవనస్థాయికి తీసుకెళ్లడానికి ఈ పార్టీ 2024 ఎన్నికల్లో విజయదుందుభి మరోసారి మోగించాలని ఐదున్నర కోట్ల ఆంధ్రులు కోరుకుంటున్నారు. ప్రజల అవసరాలకు అంచనాలకు అనుగుణంగా పనిచేయాలని కలలు కనే ఏ ప్రభుత్వానికైనా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమే ఆదర్శంగా నిలుస్తుంది. నేడు 2023 మే 30 మంగళవారం ఐదో ఏట అడుగిడిన రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిలో జరిగే శాసనసభ ఎన్నికల్లో బ్రహ్మాండమైన విజయం సాధించి ప్రజాసేవకు పునరంకితం కావడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గొప్ప అవకాశం కల్పిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రజా కళ్యాణమే లక్ష్యంగా పనిచేసే ప్రభుత్వాన్ని నడిపే రాజకీయ పక్షానికి ప్రజలు వరుసగా నాలుగైదు ఎన్నికల్లో గెలిపిస్తారని ఇది వరకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రుజువైంది. అదే ఒరవడి నవ్యాంధ్ర ప్రదేశ్‌లో కూడా 2019 నుంచి కొనసాగుతుందని రాజకీయ పండితులకు అర్థమౌతోంది.

## సంక్షేమమే జగనన్న లక్ష్యం

5వ పేజీ తరువాయి

మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె ప్రభుత్వ బాలుర వసతి గృహంలోని చినగదిలి నందు సింహాద్రి అప్పన్న ప్రచార సమైక్య వ్యవస్థాపకుడు సహపల నారాయణస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి జగనన్న ప్రమాణస్వీకారం చేసి నాలుగు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా విద్యార్థులతో కలసి కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు పరీక్షలు ప్యాడ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి నేటికి నాలుగు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రాష్ట్రంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి వారి మన్ననలు పొందారు అన్నారు. ఒక పక్క అభివృద్ధి ఎంతో పాటు పడుతున్నారని కొనియాడారు. దేశ చరిత్రలో ఎనలేని విధంగా సచివాలయం వ్యవస్థను స్థాపించి మహాత్మా గాంధీ కన్న కలలను నేరవేర్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రజల మన్ననలను పొందారన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి ఆహోరాత్రులు కష్టపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరో 30 సంవత్సరాలు పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగుతారని జోష్యం చెప్పారు. ప్రతి పేదవాడికి కూడా గుడ్డ కల్పించాలనే లక్ష్యంతో ఆనాడు ఇచ్చిన పాదయాత్రలో హామీలను 98.5 శాతం అమలుచేసి దేశ చరిత్రలో ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ పి రమణ, అరుకు ఏఎంసీ డైరెక్టర్ కె రామదాస్ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల శ్రేయస్సు ముఖ్యం

5వ పేజీ తరువాయి

అందిస్తున్నామని తెలిపారు. నగర పరిధిలో ప్రతి వార్డులో ఆయా కార్పొరేటర్లుని భాగస్వామ్యం చేస్తూ వార్డులోని పనిచేసే ప్రతి పారిశుద్ధ కార్మికులతో పాటు ఫీల్డ్ సిబ్బందికి టోపీలు అందించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. వేసవిలో ఎండలు అధికంగా ఉన్నందున పారిశుద్ధ్యం కార్మికులు వేడిని తట్టుకోలేక అవస్థలు పడుతన్నారని ఈ టోపీలు వలన కొంతవరకు ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం వార్డు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన త్రిబుల్ ఆర్ రెడ్యూస్ రియూజ్ రీసైకిల్ సెంటర్‌ను పరిశీలించి వార్డు సచివాలయం కార్యదర్శులు వాలంటీర్లు పారిశుద్ధ కార్మికులు ఎస్టీవోస్కు ఈ సెంటర్ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. నగర పరిశుభ్రత కొరకు ప్రతి ఒక్కరూ తాము వాడిన ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను గాజుసీసాలు పనికిరాని బట్టలు మొదలైనవి ఈ సెంటర్‌కి అందించినట్లయితే అవి రీసైక్లింగ్ చేయబడతాయని తెలిపారు. ఇటువంటి ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ను రపత్రి వార్డులోనూ ప్రవేశపెడతామని తద్వారా నగర పరిశుభ్రతతో పాటు స్వచ్ఛత చేకూరుతుందని విశాఖ నగరం ఎంతో సుందరమైన నగరం అని ఈ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మనదేనన్నారు. ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు మనందరికీ తెలుసని ప్లాస్టిక్ వలన మానవాళికి కాకుండా జల జీవరాశులు కూడా ముప్పు వాటిల్లుతుందని అనేక రోగాలకు కారణం అవుతుందని ప్లాస్టిక్ నిరూ ్మలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి సీఎం హెచ్ ఓ నరేష్‌కుమార్, ఏఎంఓ హెచ్చ కిషోర్ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు లోడగల రామ్మోహనరావు, శానిటరీ సూపర్వైజర్లు శానిటరీ ఇన్స్పెక్టర్ వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెండోవ రోజు నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు... నిరాశ పడ్డ వినియోగదారులు...

నక్కపల్లి, మే 30, ప్రభాతవార్త

నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రెండో రోజు కూడా సర్వర్లు పనిచేయకపోవడంతో రిజిస్ట్రేషన్‌లో నిలిచిపోయాయి. ముందు రోజైనా సోమవారం సర్వర్ మొరాయింపుతో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు రెండోరోజు అనుకొని ఎదురు చూడగా నిరాసే మిగిలింది. జూన్ ఒకటో తేదీ నుంచి నూతన రిజిస్ట్రేషన్ ధరలు అమలులోకి వస్తున్న నేపథ్యంలో భూములు కొనుగోలు అమ్ముకొందారులు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఎగబడ్డారు. కానీ సర్వర్లు పనిచేయకపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏ క్షణమైనా పని చేస్తే అనుకున్న వారికి నిరాశ మిగిలింది. రెండు రోజుల నుంచి ఇదే పరిస్థితి కనిపిస్తుంది ఒకవేళ సర్వర్లు ఏ క్షణమైనా పనిచేస్తే రిజిస్ట్రేషన్ పని ముగించుకొని వెళ్లిపోదాం అనుకొని దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఎదురుచూసినప్పటికీ నిరాశ మిగిలింది. ఉదయం నుంచి కరీం లోపలికి బయటికి తిరుగుతూనే కాలం గడిపారు. రిజిస్ట్రేషన్ ఎప్పుడు మొదలవుతాయో అనేది క్రయ విక్రయ దారులకు అధికారులు చెప్పలేని పరిస్థితి. జూన్ ఒకటో తేదీ నుండి మార్కెట్ విలువలు పెరుగుతాయి అన్న కారణంతో రిజిస్ట్రేషన్లకు క్రయవిక్రయదారులు పెద్ద ఎత్తున కార్యాలయం చుట్టూ జాతరగా తయారైంది. రిజిస్ట్రేషన్ జరగకపోవడంతో సాయంత్రం వరకు ఎదురుచూసిన వారికి, దూర ప్రాంతాల్లో వచ్చిన వారు ఉన్నదొకరోజేనని ఆ రోజు కూడా అవుతాయో లేదో తెలియదని అధికారులు కూడా నమ్మకం కలిగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క మండుటెండ మరోపక్క దూర ప్రాంతాల నుంచి వచ్చి రిజిస్ట్రేషన్ కోసం ఎదురు చూడటం ఇదే పరిస్థితి మూడో రోజు కూడా కొనసాగితే క్రయ విక్రయ దారులు ఆందోళన బాట పట్టే పరిస్థితి కనిపిస్తుంది. మరి అధికారులు ఈ సర్వర్ సాంకేతిక లోపాలను సరిచేసి పాత మార్కెట్ విలువను బట్టి రిజిస్ట్రేషన్లకు అనుమతి కల్పించాలంటూ కోరుతున్నారు.

## కేజీపురంలో ప్రారంభమైన వెంకన్న కళ్యాణోత్సవాలు



మాడుగుల, మే 30, ప్రభాతవార్త

మాడల్ మండలం కేజీపురం జంక్షన్‌లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నుంచి స్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలు ఈ సంద ర్భంగా ఉదయం ప్రజలంతా ఊరేగింపుగా పుట్ట మట్టి తెచ్చుట, ఎదురు సన్నాయి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం నవకలశ స్నపణం, కార్యక్రమం శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి నవకలస పూజాసామగ్రితో అభిషేకం, నిజరూప దర్శనం, అలంకరణ, అంకురార్పణ, ధ్వజారోహణం, కార్యక్రమాలు ఈ నెల 31న స్వామివారి వార్షిక కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించినట్టు ఆలయ కమిటీ చైర్మన్ ఆర్ రామ కొండారావు చెప్పారు.

## వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించిన సీపీ త్రివిక్రమ వర్మ

### -డివిజన్ పరిధిలో పోలీస్ స్టేషన్ల పనితీరుపై ఆరా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగర పరిధిలో గల పోలీస్ స్టేషన్లలో వాస్తవికతను తెలుసుకోవడంతో పాటూ సిబ్బంది పనితీరు తెలుసుకోవడంలో భాగంగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆకస్మిక సందర్శనలు చేస్తగున్నారు. అందులో భాగంగా మంగళవారం ఆయన వెస్ట్ ఎసిపి కార్యాలయాన్ని సందర్శించారు. వెస్ట్ సబ్- డివిజన్ ఏ.సి.పీ ఆఫీసు సందర్శించిన సీపీ ఏయిర్ పోర్ట్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఏ.సి.పీ ఆఫీసు అధికారులు, సిబ్బంది పని తీరు సమీక్షతో పాటుగా ఇతర అంశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెస్ట్ సబ్ డివిజన్‌లో నమోదు అవుతున్న పలు కేసుల వివరాలు తెలుసుకున్నారు, రౌడీ షీటర్లపై పూర్తి నిఘా ఉంచాలని, మహిళలపై ఎటువంటి దాడులు జరగకుండా దిశ యాప్‌పై మరింత అవగాహన తేవాలని, సబ్ డివిజన్ పరిధిలో ఎన్డిపిఎస్‌లో నమోదు కాబడిన కేసులు, పలు మార్లు అరెస్టు అయిన పెడ్లర్లపై పి.డి యాక్టు నమోదు చేసే చర్యలపై చర్చించారు. డివిజన్ పరిధిలో అన్ని స్టేషన్ల ప్రస్తుత పనితీరును ఏసీపీ అన్నపు నర్సింహమూర్తిని అడిగి తెలుసుకొన్నారు.

## పాండ్రంగిలో ఘనంగా జట్లమ్మ తల్లి పండుగ



పద్మనాభం, మే 30, ప్రభాతవార్త

పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీలో మంగళవారం కుమ్మరి వీధిలో ఘనంగా పాండ్రంగి జట్లమ్మ తల్లి అమ్మవారి పండగను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మే నెల ఆ చివరన లేదా జూన్ మొదటి వారంలో చెట్లమ్మ తల్లి పండగని నిర్వహిస్తుంటారు. వీరిలో చాలామంది వలస కూలీలు గాను ఒప్పంద కార్మికులు గాను ఇతర గ్రామాలకు ఇతర జిల్లాలకు వలస వెళ్లి అందరూ తిరిగి మే నెల చివరన స్వగ్రామానికి తిరిగి వస్తారు. అందరూ స్వగ్రామానికి వచ్చిన ఆనంద సమయంలో అమ్మవారి పండుగను ఘనంగా నిర్వహించటం ప్రతి ఏడాది జరుగు తున్న ఆచారం ఈ క్రమంలో నేల తాళాలతో డప్పు వాయిద్యాలతో. ఊరేగింపుగా భక్తులందరూ వెళ్లి అమ్మవారి గుడి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి సాంప్రదాయమైన సంబరాలతో జట్లమ్మ తల్లికి తమ మొక్కుబడులను చెల్లించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిఎసిఎస్ చైర్మన్ అమజూరి అప్పారావు, స్థానిక ఎంపిటిసి పిన్నింటి రమణ, సర్పంచ్ పల్లి ఝాన్సీ మహేష్, పొట్నూరు అప్పలరాజు, కొత్తూరు వీర్రాజు, నాగవరపు కృష్ణ, తాటిపూడి కృష్ణ, గ్రామ ప్రజలు ఈ పండగను ఘనంగా జరుపుకున్నారు.

## ప్రేమోన్మాది ఘాతుకం ..!

***రక్తపు మడుగులో యువతి. యువతి శరీరంపై కత్తిపోట్లు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో దారుణం జరిగింది. ఓ లాడ్జిలో యువతి అనుమానాస్పద స్థితిలో మరణించింది. అసలేం జరిగింది.. పక్కా ప్రణాళికతో హత్య చేశారా..? హంతకుడెవరనేది తేల్చడానికి రంగంలోకి దిగిన పోలీసులు సంచలన విషయాలను తెలుసుకొన్నారు.***

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లాలో ప్రేమ జంట ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందనే వార్త జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. అచ్చుతాపురం మండలం ఎస్‌కేఆర్ లాడ్జిలో జరిగిన ఘటనలో యువతి చనిపోయిందని.. యువకుడు కొనఊపిరితో ఉన్నట్టు ప్రచారం జరిగింది. దీనిపై విచారణ చేసిన పోలీసులకు సంచలన విషయాలు తెలిశాయి. అక్కడ జరిగింది ఆత్మహత్య కాదని హత్యేనని నిర్ధారించారు. గాయాలతో ఉన్న వ్యక్తిని చికిత్స నిమిత్తం మొదట అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. తర్వాత విశాఖ కేజీహెచ్‌కు తీసుకెళ్లారు. యువతి మృతదేహాన్ని కూడా తొలుత ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఎంఎల్‌సీ కేసు కావడంతో కేజీహెచ్ మార్చురీకి పంపారు. అచ్యుతాపురం సీఐ మురళీరావు, లాడ్జి సిబ్బంది చెప్పిన వివరాలు పరిశీలిస్తే ఇది హత్యేనని స్పష్టమవుతోంది. అచ్యుతాపురం జంక్షన్ నుంచి యలమంచిలి వైపు వెళ్లే రోడ్డులో ఎస్‌కేఆర్ లాడ్జి ఉంది. గాజువాక ప్రాంతం అరుణోదయ కాలనీకి చెందిన ఎం.శ్రీనివాస కుమార్(28) అనే యువకుడు సోమవారం ఉదయం 10.40 గంటలకు లాడ్జికి వచ్చాడు. సిబ్బందికి తన ఆధార్ కార్డు చూపించి రూమ్(303) అద్దెకు తీసుకున్నాడు. కొంతసేపటి తరువాత కూర్మన్నపాలేనికి చెందిన మహాలక్ష్మి (26 ఏళ్లు) అనే యువతి లాడ్జికి వచ్చి శ్రీనివాసకుమార్ వున్న గదిలోకి వెళ్లింది. సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో వీరు ఉన్న గదిలో నుంచి పెద్దగా శబ్దాలు రావడాన్ని సిబ్బంది గమనించారు. బాబోయ్ చంపేస్తున్నాడు అంటూ యువతి కేకలు వేసింది. దీంతో సిబ్బంది వెంటనే రూమ్ వద్దకు వెళ్లి తలుపులు కొట్టారు. తాము దుస్తులు మార్చుకుంటున్నామని శ్రీనివాసకుమార్ చెప్పి తలుపులు తీయలేదు. దీంతో అనుమానం వచ్చిన సిబ్బంది కిందకు వెళ్లి లాడ్జి మేనేజర్‌కు విషయం చెప్పారు. మేనేజర్‌పైకి వెళ్లి తలుపులు తట్టగా ఎటువంటి సమాధానం రాలేదు. ఏదో తేడాగా ఉందని గ్రహించిన లాడ్జ్ మేనేజర్ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సీఐ మురళీరావు, సిబ్బంది వచ్చి గది తలుపులు పగలగొట్టారు. అప్పటికే యువతి రక్తపు మడుగులో పడి ఉంది. శరీరంపై పలు చోట్ల కత్తిపోట్లు ఉన్నాయి. శ్రీనివాసకుమార్‌కు చేతిపైన, కడుపు మీద గాయాలు ఉన్నాయి. యువతిని పరిశీలించిన పోలీసులు అప్పటికే మృతిచెందినట్టు గుర్తించారు. గదిలో కూరగాయలు తరిగే కత్తిని గుర్తించారు. దీంతో యువతిని శ్రీనివాసకుమార్ హత్య చేసినట్టుగా భావించారు. మహాలక్ష్మి మృతదేహంతోపాటు గాయపడిన శ్రీనివాసకుమార్‌ను పోలీసులు అంబులెన్స్‌లో అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. శ్రీనివాసకుమార్‌కు ప్రాథమిక చికిత్స చేసి అనంతరం విశాఖ కేజీహెచ్‌కి రిఫర్ చేశారు. అతనితోపాటు మహాలక్ష్మి మృతదేహాన్ని కూడా విశాఖ తరలించారు. శ్రీనివాసకుమార్ ఆధార్ కార్డులోని చిరునామా ప్రకారం పోలీసులు విచారణ చేపట్టి కొంత సమాచారాన్ని సేకరించారు.

**ప్రేమ పెళ్ళి చేసుకుని.. విడిపోయారు**

గాజువాక ప్రాంతానికి చెందిన ఎం.శ్రీనివాసకుమార్, కూర్మన్నపాలెం వాసి మహాలక్ష్మి గతంలో ప్రేమించుకుని కులాంతర వివాహం చేసుకున్నారు. ఆమె రాంబిల్లి మండల కొప్పుగొండుపాలెం రైతు భరోసా కేంద్రంలో పనిచేస్తోంది. అయితే ఇద్దరి మధ్య స్పర్థలు రావడంతో ఏడాది నుంచి విడిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం శ్రీనివాసకుమార్ అచ్యుతాపురం వచ్చి లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నాడు. మహాలక్ష్మి ఎన్ని గంటలకు లాడ్జికి వచ్చిందో సిబ్బంది చెప్పలేకపోతున్నారు. సీసీ టీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా ఆమె వచ్చినట్టు ఎక్కడా నమోదుకాలేదు. కరెంటు సరఫరా నిలిచిపోయిన సమయంలో వచ్చి ఉంటుందని భావిస్తున్నారు. శ్రీనివాస్‌కుమార్ ఏం చేస్తుంటాడు, ఇద్దరి మధ్య గొడవ ఎందుకు జరిగింది..? మహాలక్ష్మిని అతను ఎందుకు హత్య చేశాడు? వంటి విషయాలను ఇరువురి కుటుంబ సభ్యులను విచారించిన తరువాత వెల్లడిస్తామని పోలీసులు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కిందకు ఈ కేసు వస్తుందని, అందువల్ల డీఎస్పీ దర్యాప్తు చేస్తారని స్టేషన్ అధికారులు తెలిపారు.

**పథకం ప్రకారమే హత్య చేశారు : మృతురాలి తల్లిదండ్రుల ఆవేదన**

పథకం ప్రకారమే తమ కూతురు మహాలక్ష్మిని శ్రీనివాస్ హత్య చేశాడని మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. కేసు నుంచి తప్పించుకోవడానికే తనపై కూడా దాడి జరిగినట్టు శ్రీనివాస్ డ్రామా ఆడినట్లు చెబుతున్నారు. మహాలక్ష్మిపై కక్ష పెంచుకుని ఇంతటి దారుణానికి పాల్పడ్డాడని కన్నీటి పర్యంతం అయ్యారు. తమ బిడ్డను తమకు కాకుండా చేసిన శ్రీనివాస్‌ను ఉరి తీయాలని మహాలక్ష్మి తల్లిదండ్రులు, బంధువులు పోలీసులు డిమాండ్ చేశారు.

## పాండ్రంగిలో జూన్ 1న జిల్లా స్థాయి రైతు భరోసా కార్యక్రమం

పద్మనాభం, మే 30, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీలో జూన్ 1వ తేదీన 10గం.కు స్థానిక శాసనసభ్యులు ముత్యం శెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఐదో సంవత్సరం మొదటి విడత వైయస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ కార్యక్రమం జరుగుతుందని భీమిలి వ్యవసాయ సంచాలకులు బి విజయ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలలో ఉన్న 27995 మంది రైతులకు 5వ సంవత్సరం మొదటి విడతగా రూ.20.97కోట్లు వ్యవసాయానికి పెట్టుబడి సహాయంగా ఈ ఖరీఫ్ 2023 సంవత్సరానికి ఐదవ సారీ అందించనున్నారని తెలిపారు. కార్యక్రమానికి భీమిలి ఆనందపురం పద్మనాభం పెందుర్తి చినగదిలి గాజువాక పెదగంట్యాడ మొదలగు మండలాల నుండి రైతులు మహిళా రైతులు కౌలు రైతులు తప్పక హాజరుకావాలని తెలిపారు.

# ప్రజా సంక్షేమ పాలనకు నాలుగేళ్లు

## - ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, మే 30 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే పరమావదిగా ప్రజారంజకంగా పాలిస్తున్న వైఎస్ఆర్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పాలన పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేపట్టి నాలుగేళ్ళ ముగిస్తున్న సందర్భంగా పట్టణ పరిధిలో 1000 బైక్‌కులతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే సోదరులు ఏర్పాటు చేసిన కేక్‌కట్ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన నాటినుండి అనేక సవాళ్ళు ఎదుర్కొంటు తనదైన శైలిలో పరిపాలనదక్షత చూపుతూ జనరంజకమైన పాలన ప్రజలకు అందిస్తున్నారన్న విషయం ప్రజలకు తెలిసిన విషయం తెలిచినదేనన్నారు. చంద్రబాబునాయుడు మోసపూరితమైన హామీలు ప్రజలకు చెప్పడం అలవాటుగా చేసుకొన్నారన్నారు. అవి ప్రజలు నమ్మరన్నారు. నాలుగేళ్ళ పాలనలో 98.4 శాతం హామీలు నెరవేర్చడంలో అధికార పార్టీనేత ప్రతీ గడపకు వెళ్ళగలి గలిగారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి జడ్పీటీసిలు, ఎంపిటీసీలు సర్పంచులు, వివిద కార్పోరేషన్ల చైర్మన్లు, ఎంపిపి శంబంగి లక్ష్మి, శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు, బుడా చైర్మన్ ఇంటి పార్వతి, ఇంటి గోపాలరావు, జెడ్పీటీసీ సంకిలి శాంతకుమారి తదిరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే మహిళాభివృద్ధి

## - మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**శృంగవరపుకోట, మే 30 ప్రభాతవార్త :** చంద్రబాబుతోనే మహిళాభివృద్ధి జరుగుతుందని రానున్న ఎన్నికల్లో టీడీపీపార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఇటీవల జరిగిన మహనాడులో టీడీపీపార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో మహిళలకు వరాల జల్లులు కురిపించిన నేపథ్యంలో మంగళవారం ఎస్.కోట శ్రీనివాసకాలనిలో కుసుమహరినాథ్ ఆలయం వద్ద బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళలు, తెలుగు మహిళా కమిటీలతో మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలో తల్లికివందనం పథకం ద్వారా కుటుంభంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి ఏటా 15,000వేల రూపాయలను తల్లి ఖాతాలో జమ చేస్తామని, 18నుంచి59 సంవత్సరాల లోపు ఉన్న ఇంట్లో ఎంతమంది ఉంటే మహిళలు అంతమందికి ప్రతీనెల 1500 రూపాయలు ఇస్తామని అలాగే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చంద్రబాబు భరోసా ఇవ్వడంతో మహిళలందరూ సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో అపుడే వైసీపీ ప్రభుత్వానికి ముచ్చెమటలు పడ్డాయని ఇక పూర్తి స్థాయిలో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రకటిస్తే వైసీపీకు దిమ్మ దిరుగుతుందని ఆమె తెలిపారు. అధికారంలోకి వస్తే సీపీసీ రద్దు చేస్తామని ప్రత్యేక హోదా కోసం కృషి చేస్తమని, ప్రతీ ఏటా జాబ్ కేలండర్ రిలీజ్ చేస్తామని, 45ఏళ్లకే పెన్షన్ ఇస్తామని, 30లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడతామని, మధ్యనిషేదం ఇలా ఎన్నో హామీలు గుప్పించి అమాయక ప్రజలను మోసగించి, మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం జగన్ ప్రజలను నట్టేట ముంచేశాడని కోళ్ల విమర్శించారు. ఇక రాష్ట్రంలో జగన్ పరిపాలించే అర్హతను కోల్పోయేడని ప్రస్తుతం ఎక్కడ చూసినా వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజలు వ్యతిరేకత ఎదురవుతోందని తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ఎంపీపీ రమణాజీ, మండలం పార్టీ కార్యదర్శి జిఎస్ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు మల్లేశ్వరరావు, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ కిరణ్, విశాఖ టీడీపీ పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.శ్రీనువాసరావు, మహిళా నేతలు అరుణ, బంగారమ్మ, లక్ష్మి, ప్రభ, నాగమణి తెలుగు మహిళల టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం



**రాజాం, మే 30 ప్రభాతవార్త :** రాజాం పట్నంలో గెడ్డవీధికి చెందిన చిడి లక్ష్మణరావు (65) మంగళవారం తెల్లవారుజామున తన పని నిమిత్తం సైకిల్‌పై వెళుతుండగా ఆర్టీసీ కాంప్లెక్స్ అవుట్‌గేట్ సమీపంలో అతి వేగంగా వస్తున్న బొలెరో లగేజ్ వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ప్రభుత్వ హైస్కూల్ పక్కన ఉన్న పూల కొట్టులో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనకు భార్య, ఇద్దరు కుమార్తెలు కలిగి ఉన్నారు. ఆయన మరణవార్త వినగానే కుటుంబ సభ్యులు బోరును విలపించారు. మృతుడు తమ్ముడు గురుమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాహనం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

# వాలంటరీలే ప్రభుత్వానికి రథసారథులు

## - ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు



**దత్తిరాజేరు, మే 30 (ప్రభాత వార్త) :** గ్రామ వాలంటరీలే రాష్ట్ర ప్రభుత్వానికి రథసారథులని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. సోమవారం ఇంగిలాపల్లి, మరడాం గ్రామాల్లో జరిగిన వాలంటీర్లకు పురస్కార ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలో అమలు చేసిన వాలంటరీ వ్యవస్థ దేశానికి అత్యంత ప్రాధాన్యతను సంతరించిందన్నారు. అవినీతి లంచాలకు తోవ లేకుండా సీఎం జగన్ ఎంతో ముందుచూపుతో గ్రామ వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం జన్మభూమి కమిటీలు ద్వారా చేసిన అవినీతి పనులను అటుకట్టు వేయడానికి వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లుకు సేవా మిత్రా పుష్కరాలు ఇచ్చి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, మరడాం సర్పంచ్ పోతల రామలక్ష్మి, వైసీపీ నాయకులు కొత్తల తౌడు, లెంక సత్తిబాబు, పోతల శంకరరావు, క్రిష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జూన్ 30 కల్లా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## - నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు



**విజయనగరం టౌన్, మే 30 ప్రభాతవార్త :** నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు జూన్ 30వ తేదీ కల్లా పూర్తి నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఛాంబర్‌లో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డివిజన్ వారీగా ఎక్కడెక్కడ ఏ ఏ పనులు జరుగుతున్నాయో, వాటి యొక్క స్థితిగతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పనులు త్వరితగతిని పూర్తి చేయాలని, అందుకు కాంట్రాక్టర్లు సహకరించాలని సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో గుర్తించిన పనులు ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన అంశాన్ని ప్రస్తావించారు. అలాగే నగరంలో అసంపూర్తిగా ఉన్న ప్యాచ్ వర్క్ లను పూర్తి చేయాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో కాంట్రాక్టర్లకు సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కొత్తగా చేపట్టాల్సిన పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అందరి సహకారంతో నగరం అభివృద్ధి దిశగా పయనించేందుకు సహకరించాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఈఈ కె.శ్రీనివాసరావు, టెక్నికల్ అధికారి పట్నాల వెంకటేశ్వరరావు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమ పాలనకు నాలుగేళ్ల : డిప్యూటీ సీఎం



**సాలూరు, మే 30 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందించి నాలుగేళ్లు పూర్తి చేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర నేతృత్వంలో వైఎస్సార్ పార్టీ శ్రేణులు సంబరాలు జరిపారు. మంగళవా రం ఉదయం డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద నాలుగేళ్ల పరిపాలన కేక్‌ను ఏర్పాటు చేయగా రాజన్నదొర చేతుల మీద కట్ చేసి కార్యక్రమంలో పాల్గొన్న యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జ్ అవనాపు విక్రమ్ నాయకులకు తినిపించి పరస్పర అభినందనలు తెలుపుకున్నారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతు ఏ ప్రభుత్వం ప్రజలకు అందించలేని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవ రత్నాల ద్వారా నాలుగేళ్ల పాలనలో అందించి దేశంలోనే నెంబర్ వన్ సీఎంగా కీర్తినార్జించారన్నారు. అనంతరం 500 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వైకాపా నాయకులు జరజాపు ఈశ్వరరావు, సూరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, గిరి రఘు, డిసిఎంఎస్ డైరెక్టర్ పిరిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుజ్జంగవలసలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**గుర్ల, మే 30 ప్రభాతవార్త :** మండలంలో గుజ్జంగివలస గ్రామంలో గతవారం రోజులుగా పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామంలో గల ఎస్సి కోలని, యాదవ కోలని, తదితర వీధి కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించే పనులు చేపడుతున్నారు. సర్పంచ్ ప్రతినిది రెడ్డి అప్పల నరసయ్య దగ్గరుండి పారిశుధ్యం పనులు పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా గ్రామంలో వీది దీపాల పనులుచేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చి దిద్దేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. వీది కాలువుల్లో చెత్తా చెదారాన్ని వేయకుండా సుదూర ప్రాంతాలలో వేయాలని సూచించారు. దీంతో గ్రామంలో దోమలు, ఈగలు బెడద తగ్గుతుందన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. ప్రతీ ఒక్కరూ పారిశుద్యరహిత గ్రామానికి సహకరించాలని కోరారు.

# తండ్రికి మించిన తనయుడుగా నిలిచిన సీఎం జగన్



**కురుపాం, మే 30 ప్రభాతవార్త :** అభివృద్ధి, సంక్షేమాన్ని చేతల్లో చూపించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి తండ్రికి మించిన తనయుడిగా ప్రజల గుండెల్లో నిలిచారని కురుపాం శాసన సభ్యులు పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ నాలుగేళ్ల పాలనా పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైస్సార్‌సిపి అధ్యక్షులు శత్రుచర్ల పరిక్షిత్ రాజు, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి కలసి కేక్ కట్ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్నా చెప్పరంటే చేస్తారని తన నాలుగేళ్లలో నిరూపించారన్నారు. దేశంలో ఈ రాష్ట్రం అమలు చేయని విదంగా నాలుగేళ్లలో 98.5 శాతం మేనిఫెస్టో అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిదేనన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ధైర్యం చేయని.. గాంధీ కలలుగన్న స్థానిక పాలనను సచివాలయ వ్యవస్థ రూపంలో తెచ్చి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల గడప వద్దకు చేర్చి చరిత్ర సృష్టించారన్నారు. నేరుగా మహిళల ఖాతాలలో బటన్ నొక్కి డబ్బులు వేస్తే బటన్ సీఎం అన్న చంద్రబాబు మహానాడులో బటన్ నొక్కి మహిళల ఖాతాలో డబ్బు వేస్తానని అన్న అతనిని ఇప్పుడు ఏమి అనాలన్నారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమాన్ని కాపీ కొట్టి మహానాడులో గొప్పగా చెప్పుకొన్నరన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా వైస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిక్షత్ రాజు, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, కోమరాడ గరుగుబిల్లి ఎంపీపీలు శెట్టి పద్మావతి, శెట్టి శ్యామల, దినమయ్య, జెడ్పీటీసీలు గొర్లి సుజాత, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్ విజయ్, గిరి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు జిల్లా అధికారి ప్రతినిధి నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ కోటేశ్వరరావు, వైస్ సర్పంచ్ ఆదిల్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ మేనిఫెస్టో చూసి జగన్ అండ్ కో గజగజ

## - పొలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి



**సాలూరు, మే 30 ప్రభాతవార్త :** సాలూరు మండలం మరిపల్లి పంచాయతీ గంగన్నదొర వలస గిరిజన మహిళలు టీడీపీ మేనిఫెస్టోపై చాలా సంతోషంగా ఉన్నారని నియోజవర్గ ఇన్‌చార్జ్, పొలిట్ బ్యూరో సభ్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మంగళవారం ఉదయం ఆ గ్రామానికి చేరుకున్న సంధ్యారాణి టిడిపి నాయకులను కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్‌కు గ్యారెంటీ అనే పేరుతో టీడీపీ మేనిఫెస్టోని టీడీపీ అధినేత చంద్రబాబు మహానాడు వేదికపై విడుదల చేసారని మహిళల కోసం మహాశక్తి, యువత కోసం యువగళం, రైతుల కోసం అన్నదాత వంటి అంశాలు పొందుపరిచారని తెలిపారు. జగన్ సలహాదా రులకి ఇచ్చే జీతాలతో, కేసుల కోసం లాయర్లకిచ్చే డబ్బులతో, తిరిగే ప్రత్యేక విమా నాల ఖర్చుతో, ఎక్కడపడితే అక్కడ వేయించిన మూడు రంగుల ఖర్చుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయవచ్చని ముందు ముందు అంతా తెలుసుకుంటారని స్పష్టం చేసారు. సర్పంచ్ తొత్తడి. నారాయణమ్మ, కసినిబోను. వెంకటరమణ, అన్నపూర్ణ, శారద, లక్ష్మి, నారాయణ, నూకరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.


# ముగిసిన ఉద్యోగుల బదిలీ కౌన్సెలింగ్



**సీతంపేట, మే 30 ప్రభాతవార్త :** సీతంపేట ఐటిడిఎ పరిధిలోని ఉపాధ్యాయులు, 4వ తరగతి ఉద్యోగు లకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. మంగళవారం స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ఐటిడిఎ పిఒ ఆదేశాల మేరకు ఈబదిలీల ప్రక్రియ చేపట్టారు. దీంట్లో బదిలీల కోసం 77 మంది కౌన్సిలింగ్‌కు హాజరు కాగా 40 మందికి బదిలీలు అయ్యాయి. ఈ కౌన్సిలింగ్‌లో డీడీ నగేష్, ఓఎస్డి యుగంధర్, ఎఎంఒ కోటిబాబు, సిఎంఒ చిరంజీవులు, జిసిడిఒ రాములమ్మ, ఎటిడబ్ల్యుఒ శ్రీనివాస్, మంగవేని సూపరింటెండెంట్ దేష్, కమిటీ మెంబర్లు సూర్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వేణుగోపాలస్వామి

# విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు ప్రారంభం



**గరివిడి, మే 30 ప్రభాతవార్త :** గరివిడిలో నూతనంగా నిర్మించిన శ్రీ వేణు గోపాలస్వామి శ్రీగోదాదేవి, భగవద్రామానుజా చార్యుల ఆలయ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు ఈ నెల 31 నుంచి జూన్ 3 వరకు జగనున్నాయి. కొండపాలెం (గరివిడి) మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ బమ్మిడి కృష్ణవేణి, మాజీ ఉప సర్పంచ్ బమ్మిడి అప్పలస్వామి దంపతులు సుమారు రెండు కోట్ల వ్యయంతో సువిశాల ప్రదేశంలో నిర్మించిన వేణుగోపాలస్వామి, గోదాదేవి, భగవద్రామానుచార్యుల ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలుకి శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ మనానరాయణ రామానుజ చినజీయర్‌స్వామి హాజు కానున్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ క్రతువు చినజీయర్‌స్వామి జూన్ 3న నిర్వహించనున్నారు. వేదపండితులు, రుత్విక్కులు పెద్ద సంఖ్యలో పాల్గొనే విగ్రహ ప్రతిష్ట ఉత్సవంలో హోమ, యాగాలు ఇతర ఆద్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నా శాస్త్రోక్తంగా నిర్వహించే విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మంత్రులు, పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్ పాలకులు, అధికారులు, నాయకులు భక్త జనులు పెద్ద సంఖ్యలో పాల్గొనున్నారని ఆలయ వ్యవస్థాపకులు బమ్మిడి దంపతులు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. చినజీయర్‌స్వామి ఆగమనంతో గరివిడి భక్తజనులు ఆనంద పరవశులు కానున్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 31 మే 2023

# వాత్సల్య పథకం అర్హులందరికీ అందాలి

## - ఫ్యామిలీ డాక్టర్‌పై గ్రామాలవారీగా షెడ్యూల్ ప్రకటించాలి

## - జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం, మే30 (ప్రభాత వార్త) :** మిషన్ వాత్సల్య పథకం అర్హులందరికీ అందేలా చూడాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశించారు. సాంకేతిక కారణాలతో ఈ పథకం ఎవరికీ దూరం కాకూడదని స్పష్టం చేశారు. జెడ్‌పి సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన 1,2,4,7 స్థాయి సంఘ సమావేశాలకు ఆయన అధ్యక్షత వహించారు. 3వ స్థాయి సంఘ సమావేశానికి వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు, 6వ స్థాయి సంఘ సమావేశానికి వైస్ ఛైర్మన్ కొర్రజన్ని సింహాచలం, 5వ స్థాయీ సంఘానికి ఆ సంఘం ఛైర్‌పర్సన్ బి.శాంతకుమారి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయం, మహిళా సంక్షేమం, సాంఘిక సంక్షేమం, వైద్యారోగ్యం, గృహనిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. మిషన్ వాత్సల్య పథకానికి విజయనగరం జిల్లాలో సుమారు 14,000, పార్వతీపురం మన్యం జిల్లాలో సుమారు 9,500 ధరఖాస్తులు వచ్చాయని, ఆయా జిల్లాలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్లు తెలిపారు. కొన్ని రకాల ధృవపత్రాలను జత చేయకపోవడంతో, వీటిలో కొన్నితిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అవసరమైన ధృవపత్రాలను జతచేయడానికి దరఖాస్తు దారులకు మరో అవకాశం ఇవ్వాలని ఛైర్మన్ శ్రీనివాసరావు సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను ఆయా మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటీసీలు, ఎంఎల్‌ఏలతోపాటు సచివాలయాలకు కూడా అందించాలని ఆదేశించారు. భర్త వదిలేసిన, విడాకులు తీసుకోని మహిళలకు విఆర్ఓ లేదా ఇతర అధికారులనుంచి ధృవీకరణ తీసుకొని, దరఖాస్తుకు జతచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం ద్వారా పేద ప్రజలకు మేలు చేకూర్చాలని ఛైర్మన్ కోరారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంపై మరింత విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం నెల రోజుల ముందుగానే గ్రామాల వారీగా వైద్యులు వెళ్లే షెడ్యూల్‌ను ప్రకటించాలని ఆదేశించారు. గ్రామంలోకి డాక్టర్ వస్తున్న విషయాన్ని ముందుగానే గ్రామాల్లో దండోరా వేయించాలని, ఆశా ఎఎన్ఎంల ద్వారా కూడా సమాచారం పంపించాలన్నారు. ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ పలు సమస్యలను ప్రస్తావించారు. ప్రకృతి వ్యవసాయంపై ప్రజలకు తగినంత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఐసిడిఎస్ అధికారులు తమకు సక్రమంగా సమాచారం అందించడం లేదని ఫిర్యాదు చేశారు. కొన్ని హాస్టళ్లలో మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు లేవని వాటిని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం, మన్యం జిల్లాల అధికారులు, జెడ్‌పిటిసిలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాణిజలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు



**మెంటాడ, మే 30 ప్రభాతవార్త :** మండల పరిధిలో మధుర వాణిజ గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ ఉచిత వైద్య సేవలు అందజేశారు. గ్రామంలో ఉన్న రచ్చబండ వద్ద ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లోకప్రియ, డాక్టర్ పుష్పాంజలి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వైద్య సేవలు అందజేశారు. రోగులకు తనిఖీలు జరిపి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు పరిశీలించారు. ఏఎన్ఎం పార్వతి, ఎమ్మెల్ హెచ్‌పి రూప, ఆశా వర్కర్లు శ్రావణి, పాల్గొన్నారు.

# దుకాణదారులు సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలి

## - బొబ్బిలి డిఎస్పీ శ్రీధర్



**రామభద్రపురం, మే 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రతి దుకాణ దారుడు లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని బొబ్బిలి సబ్ డివిజన్ డిఎస్పి శ్రీధర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారము మండల కేంద్రంలో బైపాస్ జంక్షన్ నుంచి బొబ్బిలి రోడ్డు వరకు ఇరువైపులా ఉన్న దుకాణ యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన చాలా ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు వర్తకులకు డబ్బులు ఖర్చయినా వెనుకాడ వద్దని అన్నారు. ఒకవేళ దుకాణంలో ఎవరైనా అగంతకులు చోరీకి పాల్పడితే సిసి ఫుటేజీలు పరిశీలిస్తే దుండగులను తొందరగా గుర్తించడానికి ఎంత తోడ్పడతాయన్నారు. రోడ్డుకి ఇరువైపులా దుకాణదారులు ఆక్రమిస్తే ఆక్రమణలను తొలగించ వలసి వస్తుందన్నారు. రోడ్డు కిరువైపులా, వాహనాల పార్కింగ్ చేయడం వలన మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని అందువలన దుకాణదారులు దుకాణాలకు వచ్చే కొనుగోలుదారులకు వాహనాలను రోడ్డుపై నిలపవద్దని తెలపాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే అలాంటి వాహనదారులపై, దుకాణదారులపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపుదల చేస్తే రోడ్డు నిబంధన ప్రకారం చలనాలు ఆ వాహనాలపై విధించవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరుమలరావు, స్థానిక ఎస్సై సురేంద్ర నాయుడు, పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకాపా నాలుగేళ్ల సంబరాలు



**గజపతినగరం, మే 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. తొలిత ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. అలాగే స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పల నరసయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజారంజకపాలనకు నాలుగు ఏళ్ల పూర్తి కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఈ నాలుగేళ్లలో అమలు చేసి చూపిన ఘనత తమదేనన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను నూటికి నూరు శాతం తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ప్రతిపక్ష తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు మహానాడులో మరో కొత్త నాటకానికి తెర తీశారన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కాపీ కొట్టి, అదే రాబోయే ఎన్నికల మేనిఫెస్టోగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు మోసకారి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, ఎంపీపీలు చల్లా చల్లమనాయుడు, సింహాద్రి అప్పలనాయుడు, జడ్పిటిసిలు రాపాక సూర్యప్రకాష్, రౌతు రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, ఈదుబిల్లి కృష్ణ, వైకాపా నాయకులు సామంతుల పైడిరాజు, బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, కర్రి రామనాయుడు, కర్రి నానాజీ, రేగ సురేష్, రెడ్డి పద్మావతి గేదెల జగదీష్, గేదెల ఈశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమృత సరోవర పేరుతో చెరువుల అభివృద్ధి



**సంతకవిటి, మే 30 ప్రభాతవార్త :** మండలంలో పలు గ్రామ పంచాయతీలో అమృత సరోవర పేరుతో చెరువుల అభివృద్ధి పరిచేందుకు రూపొందించమని అధికారులు తెలిపారు మంగళవారం కృష్ణ వలస పంచాయతి నాయుడుపేట వద్దగల మంచినీటి కోనేరును అమృత సరోవర్ కార్యక్రమంలో భాగంగా ప్రారంభించారు. మాజీ మండల ఉపాధ్యక్షుడు కేసరి డిఇ రాజేష్, ఏడి కె.సుందర్రావు, డిఆర్పి సురేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మంచినీటి కోనేరులను అమృత సరోవర్ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేసి ఆహ్లాదకరంగా తీర్చే దగ్గర అంత పాటు చిన్నపాటి పార్కుల రూపొందించేందుకు పలు సిరులను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీవో త్రినాధ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ సింహాద్రి సిబ్బంది పాల్గొన్నారు.

### చంద్రబాబు పాలనలో

## పేదలకు ఒక్క సెంటు భూమి ఇచ్చాడా?

### – ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు



**శృంగవరపుకోట, మే 30 ప్రభాతవార్త :** చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో పేదలకు ఒక్క సెంటు భూమి ఇచ్చాడా అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదలకు ఉచితంగా ఇళ్ల పట్టాల విషయంలో టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలుపై నిరసనలు వ్యక్తం చేస్తూ మంగళవారం ఎమ్మెల్యే కడుబండి ఆధ్వర్యంలో కొత్తవలస నుండి ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహించారు. ముందుగా కొత్తవలస ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళ పూర్తయిన సందర్భంగా కేకే కట్ చేసి సంభరాలు జరుపుకున్నారు. అనంతరం బైక్ ర్యాలీలుతో ఎస్.కోట చేరుకుని దేవిబొమ్మ జంక్షన్ వద్ద ఉన్న వైస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ పాదయాత్రలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళలో 98శాతం పైగా సీఎం జగన్ అమలు చేశారని తెలిపారు. సచివాలయం,వాలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి సీఎం జగన్ నేరుగా ప్రజల వద్దకే పరిపాలన అందించి ఈరోజు ప్రజల హృదయాలను దోచుకున్నారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చంద్రబాబు ఎన్ని మాయమాటలు చెప్పినా ఈరోజు ప్రజలు వినే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ పెన్షన్‌లపెంపు అమ్మఒడి, వసతి దీవెన, విద్యాదీవెన,రైతుభరోసా,నాడునేడు లాంటి పథకాలును అమలు చేసి సీఎం జగన్ దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారన్నారు. ఈరోజు ఏప్రాంతంలో చూసినా మళ్లీ సీఎం జగనన్నే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడు, రాష్ట్ర, జిల్లా స్థాయి డైరెక్టర్లు, ఎఎంసి చైర్మన్లు, ఐదు మండలాల జడ్పీటీసీ, ఎంపీపీలు, వైస్ఎంపీపీలు, సర్పంచ్, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డమెంబర్లు పాల్గొన్నారు.

## సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవం



**బలిజిపేట, మే 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం సీనియర్ నాయకులు గేదెల సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970వ సంవత్సరం మే 30న కలకత్తా నగరంలో సిఐటియు ఆవిర్భవించిందన్నారు. 53 సంవత్సరాలుగా కార్మికుల సమస్యల మీద రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద నిజాయితీగా నిక్కచ్చిగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు, పబ్లిక్ సెక్టార్ అమ్మేయడం, కార్మిక హక్కులు కాలరాయడంచేస్తున్నదని వారు ఆరోపించారు. రైల్వే బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, డిఫెన్, విశాఖ స్టీల్ ప్లాంట్ బ్యాంక్స్ వివిధ రకాల ప్రభుత్వ సంస్థలైన,రత్నం లాంటి కంపెనీలను అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు ఎప్పటికప్పుడు ఆందోళన చేస్తున్నది. ఇప్పటివరకు కార్మికుల పక్షాన దాదాపు 26 సమ్మెలు నిర్వహించిందని తెలిపారు. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం రెండు కలిపి కాంట్రాక్టు ఉద్యోగులను, స్కీం వర్కర్లను అన్యాయానికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మినెంట్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేయడం పెన్షన్ సౌకర్యం లేకుండా చేయడం వారికి రక్షణ లేకుండా, భద్రత లేకుండా ఇబ్బందులు గురిచేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, రాజు, కార్మికులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తాం




**మక్కువ, మే 30 ప్రభాతవార్త :** మండలంలోని సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రచ్చబండ దగ్గర జెండా ఎగరవేయడం జరిగింది. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు నాయకులు గునాల కృష్ణ ఆధ్వర్యంలో జెండా ఎగురవేయడం జరిగింది. సిఐటియు సీనియర్ సభ్యురాలు ఎల.దాలమ్మ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.వై.నాయుడు వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా నాయకులు సిహెచ్ తవిటినాయుడు పాల్గొన్నారు. భవిష్యత్‌లో ఐక్యపోరాటం కోసం అందరం సిద్దం అవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పద్మ, అలేఖ్య, గంట సాంబమూర్తి, పవన్‌కల్యాణ్, రవి, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## వీధికుక్కల దాడిలో వికలాంగుడికి తీవ్ర గాయాలు



**రేగిడి, మే 30 (ప్రభాత వార్త) :** మండలంలోని మీసాల డోలపేట గ్రామానికి చెందిన పాలకొండ సురేష్‌కు వీధికుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. రేగిడి 108 సిబ్బంది ఈఎంటి మీసాల ఈశ్వరరావు, పైలెట్ నారాయణరావులు తెలిపిన వివరాల ప్రకారం మీసాల డోలపేట గ్రామానికి చెందిన పాలకొండ సురేష్‌కు వీధికుక్కల దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు 108కు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకోవడం జరిగిందని తక్షణమే ప్రథమ చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. సురేష్‌కు కుడి కాలుకు తీవ్రంగా వీధికుక్కలు గాయపరిచాయని తెలిపారు. సమీపంలో గల ప్రాథమిక వైద్యశాలకు తీసుకుని వెళ్లడం జరిగిందని వైద్యసేవలు అందించడం జరిగిందని అయితే గాయాలు ఎక్కువగా అవ్వడం వల్ల పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

## గడప గడపకు మన ప్రభుత్వం



**బాడంగి, మే 30 ప్రభాతవార్త :** నాలుగళ్ళ పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. సోమవారం సాయంత్రం మండలంలోని భీమవరం గ్రామంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలతో కలిసి ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి నాలుగేళ్ళలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ది తెలియజేసిన బుక్‌లెట్లను పంపిణీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు పొందిన లబ్దిని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, జడ్పీటీసీ పెద్దింటి రామారావు, ఎంపిటిసి వంగపండు దివ్య, ఎంపిపి ప్రతినిధి తెటు మధు, మాజీ సర్పంచ్ దాలినాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ మరిపి శంకరరావు, సచివాలయ కన్వీనర్ తెగ్గి శ్రీనివాసరావు, వివిధ గ్రామ వైసిపి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

### సేవా భావం కలిగిన సంస్థలకు

## సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుంది

### – జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం టౌన్, మే 30 ప్రభాతవార్త :** సేవా భావం కలిగిన సంస్థలకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పేర్కొన్నారు. పట్టణంలోని సాయి హాస్పిటల్‌లో మంగళవారం ప్రతిభావంతులైన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని డాక్టర్ శ్రీరామమూర్తి ఆసుపత్రి సేవా తత్పర్థకు మారుపేరని పేర్కొన్నారు. సాయి ఆసుపత్రి ద్వారా ప్రతి ఏడాది జిల్లాలోని పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం ఆనవాయితీ గా వస్తోందన్నారు. సమాజంలోని పేద, మధ్యతరగతి వర్గాల వారికి ఉచిత వైద్య సేవలు అందించడం హర్షణీయమన్నారు. సేవా కార్యక్రమాల నిర్వహణ లో సాయి ఆస్పత్రి జిల్లాలో పేరుగాంచిన విషయం అందరికి తెలుసన్నారు. ఈ సందర్భంగా సుమారు 5 లక్షల రూపాయలతో 50 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా అధ్యక్షుడు బీసెట్టి బాబ్జీ, పులి రాజు, కుసుమంచి సుబ్బారావు, పట్నాల పద్మనాభం, అచ్చిరెడ్డి, అల్లాడి శివరామకృష్ణ, ఆర్.ఎస్.ప్రసాద్, ప్రవీణ్ అంచాలియా, కన్నంనాయుడు మాస్టారు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## కొడాలి నాని కాపులకు క్షమాపణ చెప్పాలి : జమ్ము



**గరివిడి, మే 30 ప్రభాతవార్త :** మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వర రావు (నాని) కాపు కులస్తులకు దూషిస్తూ వాఖ్యానం చేయడంపై ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపుల వర్కింగ్ ప్రెసిడెంట్, చీపురుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి జమ్ము ఆదినారాయణ తీవ్రంగా ఖండించారు. కాపులను దూషించిన కానీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నాని వాఖ్యలపై జనసేన చీపురుపల్లి నాయకుడు విసినిగిరి శ్రీనివాసరావు మండి పడ్డారు. కాపులపై చేసిన తమ వాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిహానాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు.

## చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం



**గజపతినగరం, మే 30 ప్రభాతవార్త :** మహానాడు వేదికగా మహిళల సంక్షేమం కోసం మహాశక్తి పథకాన్ని తీసుకొస్తున్నట్లు తమ అధినేత చంద్రబాబు నాయుడు మ్యానోఫెస్టోలో పొందుపరచడం హర్షణీయమని తెలుగుదేశం మహిళా విభాగం నాయకులు మాజీ ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, మైథలి ప్రియాంక అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి మహిళా విభాగం మహిళా మణులు పాలాభిషేకం చేపట్టారు. మహిళలకు వరాలు జల్లు కురిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి ఖాయమన్నారు. మహిళలకు చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మునాయుడు, లంక బంగారునాయుడు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రీ జయంతి



**కురుపాం, మే 30 ప్రభాతవార్త :** గాయత్రీ జయంతి సందర్భంగా కురుపాంలో మాతా భగవతీదేవి శర్మ గాయత్రి ప్రజ్ఞా పీఠంలో మూడు కుండీల మహాయజ్ఞం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాయత్రి జయంతి మాత్రమే కాకుండా, గంగ భూమిపైకి వచ్చిన రోజు, పండిత శ్రీరామశర్మ ఆచార్య నిర్మాణం అయిన రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. భక్తులకు అన్న ప్రసాదాలు పంచిపెట్టారు. పరివార్ ఆది నారాయణ, శంకరరావు, గురుమూర్తి, శీర సత్యనారాయణ, గోవింద, నీలయ్య, చప్పటి వెంకట రమణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## మహిళలు కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



**నెల్లిమర్ల, మే 30 ప్రభాతవార్త :** మహిళలు కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెలుగు జాబ్స్ విభాగం జిల్లా మేనేజర్ డి.మార్టిన్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం క్యాంపస్‌లో డ్వాక్రా భవనంలో డిఆర్‌డిఎ, వైఎస్ఆర్ క్రాంతి పథం (వెలుగు) సంయుక్త ఆద్వర్యంలో కొద్ది కాలంగా జరుగుతున్న కుట్టుశిక్షణా కార్యక్రమాన్ని ఆయన మంగళవారం సందర్శించి పరిశీలించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. వారి అభిరుచులను తెలుసుకున్నారు. శిక్షణ జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ఉద్యోగాలపై ఆసక్తి లేని వారు ఇంటి వద్దనే స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. పిఎంఇజిపి, స్త్రీనిధి ద్వారా రుణాలను పొంది టైలరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం లోపింటి సత్యనారాయణ, టైలరింగ్ యూనిట్ శిక్షకులు నాగమణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబుకు లక్ష విరాళం అందజేసిన

## టిడిపి నేత కర్రోతు సత్యనారాయణ



**భోగాపురం, మే 30 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ భోగాపురం మండల కమిటి అధ్యక్షుడు, ఎఎంసి మాజీ చైర్మన్ కర్రోతు సత్యనారాయణ తెలుగుదేశం పార్టీకి లక్ష రూపాయిల విరాళం ఇచ్చారు. రాజమండ్రిలో గత రెండు రోజుల పాటు జరిగిన మహానాడు కార్యక్రమంలో కర్రోతు సత్యనారాయణ పార్టీ అధినేత చంద్రబాబునాయుడును వేదికమీదే కలుసుకుని లక్ష రూపాయిల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణను చంద్రబాబు అభినందించారు.

## ఆర్టీసీ పోర్టర్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్



**విజయనగరం టౌన్, మే30 (ప్రభాత వార్త) :** ఆర్టీసీ కార్గో పార్సిల్ సర్వీస్‌లో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు చేస్తున్న కళాశీలతో గొడ్డు చాకిరీ చేయించుకుంటున్నారు కానీ అగ్రిమెంట్ కాలపరిమితి గడిచి మూడు మాసాల కావస్తున్నా కూలిరేట్లు పెంచాలని కనీస ఆలోచన ఎందుకు చేయడం లేదని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ప్రశ్నించారు. మంగళవారం ఉదయం విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రీజనల్ మేనేజర్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ లైసెన్స్‌డ్ పోర్టర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు నాయకత్వంలో నిరసన ధర్నా చేపట్టి అనంతరం డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్నాకి ముఖ్య అతిథిగా హాజరైన ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చందర్రావు, లక్షణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవతల పండుగ





**పార్వతీపురం, మే30 (ప్రభాత వార్త) :** పార్వతీపురం నియోజకవర్గ కేంద్రమైన పురపాలక సంఘం ప్రాంత ప్రజల ఆరాధ్య దైవాలుగా కొలుస్తు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న శ్రీశ్రీశ్రీ ఇప్పల పోలమ్మ తల్లి, యర్రకంచమ్మ తల్లి, బంగారమ్మ తల్లి గ్రామ దేవతల అమ్మవారి పండుగలను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా అమ్మవార్లను దర్శించుకున్నారు. తిప్పలపాలమ్మ తల్లి సినిమాను ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిరిమానును దర్శించుకుని, డోలు వాయించి వేలాది భక్తులను ఉత్సాహపరిచారు. పట్టణ ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లేటట్లు అమ్మవార్లు ఆశీర్వదించి పట్టణ ప్రజానీకాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వేలాది సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బ్రాందీషాప్‌లో దొంగతనం



**లక్కవరపుకోట, మే 30 ప్రభాతవార్త :** మండలంలోని లచ్చింపేట గ్రామంలో గల ప్రభుత్వ బ్రాందీషాప్‌లో దొంగతనం జరిగిందని ఇక్కడ అమ్మకానికి సంబంధించిన లక్షాముప్పై రెండువేలు సూపర్ వైజర్ లాకర్‌లో ఉండగా ఆ సొమ్మును ఎవరో దొంగతనం చేసినట్లు మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ ముకుందరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం షాప్ సూపర్‌వైజర్ కుప్ప మహాలక్ష్మినాయుడు ప్రతిరోజు షాప్‌లో మద్యం అమ్మిన డబ్బులు షాప్‌లాకర్‌లో ఉంచి మరుసటి రోజు ఉదయం బ్యాంకులో జమ చేస్తుంటామని 29వ తేదీ రాత్రి వరకు అమ్మిన డబ్బులు ఇలాగే లాకర్‌లో ఉంచి వెళ్ళిపోయి మంగళవారం ఉదయం షాప్ తెరవగా లాకర్ ఓపెన్ చేసి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ ముకుందరావు, ఎఎస్ఐ యువరాజులు మంగళవారం పరిశీలించి దొంగతనం ఎలా జరిగింది ఆరా తీశారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## వీరభద్రపేటలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



**లక్కవరపుకోట, మే 30 ప్రభాతవార్త :** మండలంలోని వీరభద్రపేట గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం 198వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైఎస్సార్‌సిపి ప్రభుత్వం పాలన వ్యత్యాసాలు వివరించారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించటం, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకుని అక్కడికక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ, నేరుగా ప్రజలతో కలిసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఇంకా మెరుగైన పరిపాలన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమవుతుందని ప్రతి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పంపిన లేఖను అందజేసూత, మూడేళ్ళలో దేవుడి దయతో ,ఈ అందరి ఆశీస్సులతో మంచి చేశామని, ఇక ముందు కూడా మంచి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గేదెల శ్రీనివాసరావు, జెసిఎస్ మండల ఇన్‌చార్జి యడ్ల కిశోర్, ఎ.ఎం.సి డైరెక్టర్ కొట్యాడ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ ఏడువాక పాపమ్మ, ఏడువాక కిశోర్, ఎంపిటిసి ఏడువాక లక్ష్మి, సచివాలయం కన్వీనర్లు ఏడువాక జగన్నాథరావు, ఏడువాక చిన్నమ్మలు, పృధ్వీ, కొట్యాడ మహేష్, కిత్తన్నపేట పిల్లల జ్యోతిరామ్, మండలంలో ఉన్న ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వెయిట్ లిఫ్టింగ్ జాతీయ స్థాయి పోటీల్లో

## రాజేశ్వరికి కాంస్య బహుమతి




**నెల్లిమర్ల, మే 30 ప్రభాతవార్త :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని నొయిడాలోని గౌతమబుద్ద యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయ స్థాయి ఖేలో యూనివర్సిటీ క్రీడాపోటీల్లో నెల్లిమర్లకు చెందిన బయిరెడ్డి రాజేశ్వరి వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో 45 కిలోల కేటగిరీలో కాంస్య బహుమతి సాధించింది. ఈమె శ్రీకృష్ణా డిగ్రీ కళాశాలలో బిఎ ప్రదమ సంవత్సరం చదువుతూ ఆంధ్ర యూనివర్శిటీ తరపున ఈ పోటీల్లో పాల్గొంది. రాజేశ్వరి ఈ పోటీల్లో స్నాచ్‌లో 60కిలోల బరువు, క్లీన్ అండ్ జర్క్‌లో 79 కిలోల బరువు ఎత్తి ఈ బహుమతి సాధించింది. జాతీయ స్థాయి పోటీల్లో బహుమతి సాధించిన రాజేశ్వరిని శిక్షకుడు చల్లా రాము, టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పల నాయుడు, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి లెంక మైమావతి తదితరులు అభినందించారు.

## నాలుగేళ్లలో ప్రజా రంజక పాలన


### – ఎమ్మెల్యే బొత్స



**గజపతినగరం, మే30, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని తమ ప్రభుత్వం నాలుగేళ్ల పాలన ప్రజా రంజకంగా సాగిందని, ఎన్నో అద్భుత విజయాలకు నాంది పలికిందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మంగళవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు సాధించలేని, అమలు చేయలేని సంక్షేమ అభివృద్ధి పథకాలను తమ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యయంగా నిలుస్తుందన్నారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని 3,648 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టి, ప్రజల కష్టాలను తెలుసుకొని, అధికారంలోనికి రాగానే ఇచ్చిన హామీలన్నీ నూటికి నూరుశాతం అమలు చేసిన ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు. నాలుగు లక్షల వాలంటీర్లను నియమించడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతాల్లో సైతం వైద్య కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. తన నియోజకవర్గానికి వస్తే ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న గజపతినగరం బైపాస్ రోడ్డు నిర్మాణం, 30 పడకల కమ్యూనిటీ ఆసుపత్రిని వంద పడకల ఏరియా ఆసుపత్రిగా మార్చామన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ పాలనలో సంతోషంగా ఉన్నారన్నారు.

**చంద్రబాబు మోసకారి మాటలు ప్రజలు నమ్మరు :** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మోసకారి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. మహానాడు వేదికగా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో ఓ బూటకమని విమర్శించారు. 14 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఏమీ చేయలేదని, ఇప్పుడు అధికారంలోకి వస్తే ఏదో చేస్తామని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడును ప్రజలు విశ్వసించరన్నారు. ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేక దత్తపుత్రుడుతో పొత్తు పెట్టుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, ఎంపీపీ చల్ల చల్లంనాయుడు, జడ్పిటిసి రాపాక సూర్యప్రకాష్, వైకాపా నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, దేవుడు, రేగ సురేష్, కర్రి రామినాయుడు, కర్రి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## వాహన కాలుష్యంపై తనిఖీలు




**విజయనగరం కార్పొరేషన్, మే30 (ప్రభాత వార్త) :** మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి, రవాణా శాఖ సంయుక్తంగా వాహనదారులకు కాలుష్య నియంత్రణపై అవగాహన కలిగించాయి. నగరంలోని బాలాజీ జంక్షన్, సంతకాల వంతెనపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాహన కాలుష్యంపై తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ టి.సుదర్శనం, రవాణా శాఖకు చెందిన మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు యు.దుర్గా ప్రసాద్, కె.ఎస్.రవిశంకర్, అసిస్టెంట్ మోటార్ ఇన్‌స్పెక్టర్ ఐశ్వర్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీవిశ్వేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణోత్సవం



విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త

సూర్యాబాగ్‌లో శ్రీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 31 నుంచి జూన్ 31 నుంచి జూన్ 5వ తేదీ వరకు వార్షిక కళ్యాణమహోత్సవాలను శోభాయమానంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 31వ తేదీ రాత్రి 8.5 నిమిషాలకు శ్రీ విశ్వేశ్వరస్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ వంశపారంపర్యం ధరకర్త బాదంపూడి సూర్యకాంతం మేనేజర్ అదపా దేముళ్ళు ప్రధాన అర్చకులు బాదంపూడి రమేష్ అప్పాజీ తెలిపారు. బుధవారం ఉదయం శ్రీస్వామి వారి దేవస్థానంలో విఘ్వేశ్వర పూజ మండపారాధన త్రిశూల పూజ. సాయంత్రం ధ్వజారోహణం స్వామివారి కళ్యాణాన్ని నేత్రపరంగా నిర్వహిస్తమన్నారు. జూన్ తేదీన 1వ సాయంత్రం హెూమములు, 2వ తేదీ ఉదయం హెూమాలు సాయంత్రం ఐదు గంటలకు సదస్యం 3న హెూమాలు, 4న సాయంత్రం ఐదు ంగలకు నాగవల్లి హెూమం, 5వ తేదీ రాత్రి పుష్పాంజలి సేవా జరుగుతుందని ప్రతిరోజు సాయంత్రం లలితా మహిళా మండలిచే లలితా విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతుందన్నారు. నాలుగో తేదీ సాయంత్రం 6 గంటలకు కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు. ఐదవ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి శ్రీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో సమాధానం జరుగుతుందని వెల్లడించారు. భక్తులు ఈ ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు ప్రీతి పాత్రులు కావాలని కోరారు.

# శ్రీ లక్ష్మిగణపతి శ్రీ దత్తాత్రేయ సహిత శ్రీసాయిబాబా విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న దామా

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గం కూర్మన్నపాలెం 86వ లో మంగళవారం జరిగిన సర్వదేవతా మండల మండపార్చనలు ప్రాతరౌపాసన, విశేష హోమంలు మూల మంత్రి జప హవనములు సూర్య నమస్కారమలు క్షీరాధివాసము రుద్రభిషేకములు, నీరాజన మంరతపుస్పములు ధాన్యాది వాసము పున:పూజలు, హోమములు,



శయ్యాదివాసము దర్బర్ సేవ, దిగ్బలి ప్రధానము నీరాజన మంత్ర పుష్పములు, వేదస్వాస్తి మహాదాశీర్వచనములు, ప్రసాద వితరణ పూజా కార్యక్రమంలో పాల్గొన్న వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు వారి సతీమణి దామా దమయంతి పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

# జపనీష్ లాంగ్వేజ్ కోర్సు బలోపేతానికి కృషి

## -వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయం ద్వారా అందిస్తునన జపనీస్ లాంగ్వేజ్ కోర్సు బలోపేతానికి మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తెలిపార. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య ఎం జగన్నాధరావుతో కలిసి జపాన్ కు చెందిన తోషిబా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ పీఎం బాలాజీ మంగళవారం ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. విద్యార్థుల ద్వారా ఆంధ్రాయూనివర్సిటీ లో స్టార్టప్ ఇన్నోవేషన్ కల్చర్ వేగంగా అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో జపనీస్ లాంగ్వేజ్ శిక్షణ అవసరమని వీసీ అభిప్రాయపడ్డారు. పీఎం బాలాజీ కు జపాన్ ప్రతినిధులుతో సత్సంబందాలు ఉన్న నేపధ్యంలో ఏయూలో జపాన్ ల్యాంగ్వేజ్ శిక్షణ కు ఒక సర్టిఫికేట్స్ కోర్సు అందుబాటులో కి తెచ్చేలా సహకారం అందించాలని వీసీ ప్రసాదరెడ్డి కోరారు. దీనికి సమ్మతి తెలియజేసినబాలాజి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు.

# ఫిషింగ్ హార్బర్‌లో జగన్ నాలుగేళ్ళ సంబరాలు చేసిన కోలాగురువులు

జగదాంబ, మే 30, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి నేటికి నాలుగేళ్ళు పూర్తయిన శుభసందర్భంగా ఫిషింగ్ హార్బర్‌లో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్, విశాఖదక్షిణ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కోలాగురువులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార క్రమంలో 38వ వార్డు అధ్యక్షులు సన్యాసిరావు, మత్స్యకార సంఘాల నాయకులు సింహాద్రి అప్పన్న, పెద్ద అప్పారావు, కోలాస్వామి, వాసుపల్లి ఎల్లారావు, ఎ.దానయ్య, టి.ఎల్లారావు, ఎ.అప్పన్న, కె.వెంకట్రావు, అర్జుళ్ళ అప్పన్న, డి.అప్పారావు, పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్, [illegible], డి.తాతారావు, అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.1010/2018/తేది.02.11.2019, 2018-యుఎల్‌సి నెం.సి-2841

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీమతి శ్రీగాకోళపు ఇంధిర, భర్త : ఎస్.సురేష్ కుమార్ గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 7 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.1011/2018/జెఎ/యుఎల్‌సి/ తేది.28.04.2023,

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీ ఎస్.కె. రవళి, తండ్రి : ఎస్.సురేష్ కుమార్ గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 4 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

# వైసీపీ కార్యాలయంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగేళ్ళు పూర్తి

## సంబరాలు నిర్వహించిన వైసీపీ నాయకులు



విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నాలుగేళ్ళు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి బాణాసంచ పేల్చి ఘనంగా విజయోత్సవ వేడుకలు జరిపారు.



విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గోలగాని హరివెంకట కుమారి, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, వివిధ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేసన్ చైర్మన్లు కోలా గురువులు జాన్ వెస్లీ పార్టీ నాయకులు రవిరెడ్డి, కంప హనోక్, రాజబాబు, విజయ్‌చందర్ కృప జ్యోతి పేడాడ రమణికుమారి రాజబాబు విజయచందర్ చొక్కర శేఖర్, కె వి బాబా, బొండా ఉమ మహేశ్వరరావు పీల వెంకటలక్ష్మీ మాధవి వర్మ, పద్మావతి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

జగదాంబ, మే 30, ప్రభాతవార్త



జివింసి 33వ వార్డులో టిడిపి రాష్ట్ర పార్టీ ,విశాఖదక్షి ణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గండిబాబ్జి ఆదేశాల మేరకు రాజమండ్రిలో జరిగిన మహానాడులో టిడిపి అధికారంలోకి వచ్చినతర్వాత అమలుచేసే పథకాలపై భవిష్యత్‌కు గ్యారెంటీపేరుతో మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన మొదటి పథకాలు ప్రజాహర్షదాయకంగా ఉందని,ఆ కార్యక్రమాన్ని పురస్కరించుకుని 33 వ వార్డుపరిధిలో ఉన్న బూత్‌నెంబర్ 69లో విశాఖ టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు డా.చక్రవర్తి,జివిఎంసి 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి టిడిపి, రాష్ట్ర గవర బిసి సామాజిక వర్గం సాధికారక సమితి సభ్యురాలు తిరుమలదేవి చక్రవర్తిఆధ్వర్యంలో సింహాలదేవుడు,వెంకటేసవ్వరస్వామి పాదాలవద్ద టిడిపిజాతీయపార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు నిలువెత్తుచిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ చంద్రబాబు చేపట్టిన పథకాల విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళలు ప్లకార్డులు చేతపట్టుకుని ఎన్టీఆర్ అమర్‌రహే, అమర్‌రహే ,చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, నారాలోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి వర్తిల్లాలి, గండిబాబ్జి నాయకత్వం వర్ధిల్లాలి..వర్ధిల్లాలి అంటు నినాదాలిచ్చారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్లు, మంగరత్నం, పల్లవి, ఆదినారాయణ,రజిని,వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశ్రాంత అధ్యాపకుడికి ఎన్టీఆర్ అవార్డు

జగదాంబ, మే 30, ప్రభాతవార్త



ఎవిఎన్ కళాశాల డైట్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ రఘుపాత్రుని గణేశ్వరబాబ్జి ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ స్మారక అవార్డును అందుకున్నారు. మానస సాహిత్య సాంస్కృతిక అకాడమి ఈ మేరకువిజయవాడలో నిర్వహించిన నందమూరి శతజయంతి అవార్డుల ప్రధానోత్సవంలో ప్రముఖ సినీ హాస్యనటుడు డాక్టర్ గుండుసుదర్శన్, సంస్థ అధ్యఓఉలు సిహెచ్‌వి.ఎస్ బ్రహ్మనందరావు తదితరుల చేతుల మీదుగాఈ అవార్డును స్వీకరించారు. సాహిత్యరంగంలో ఎనలేని కృషిచేస్తున్న డాక్టర్ బాబ్జి సేవలను కొనియాడుతూ వారికి మెమెంటో, సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు సాహిత్య సమితి అధ్యక్షులు తులసినాదంనాయుడు, లలితకుమారి, లక్ష్మీ, అపర్ణ, నాగమని,సుందర్‌రావు, గుప్తా తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బాబ్జికి అవార్డు రావడం పట్ల సోషల్‌మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి, వైజాగ్‌ఫిల్మ్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి నరవప్రకాశరావు, చిన్నారావు తదితరులు అభినందనలు తెలిపారు.

# ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ దాతృత్వం

విశాఖపట్నం, మే 30, ప్రభాతవార్త



ప్రముఖ గృహోపకరణాల సంస్థ ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ తమ 26వ వార్షికోత్సవం సందర్భంగా నగరంలో గల మదర్ అండ్ ఫాదర్ వృద్ధాశ్రయం నందు నీటి శుద్ధి యంత్రాలను ప్రారంభించింది. ఈసందర్భంగా వృద్ధాశ్రమం నిర్వహకులు బంగారుబాబు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల పట్ల సంస్థ దృక్పదాన్ని కొనియాడారు. ఎల్‌జీ బ్రాంచ్ మేనేజర్ యుగంధర్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా నీటి నాణ్యత లోపిస్తుందని ఇటువంటి యంత్రల ద్వారా ఆశ్రమంలో ఉన్న పెద్దలందరికి నాణ్యమైన త్రాగు నీరు అందించడం ఎంతో సంతోషంగా ఉందని సేవా కార్యక్రమాల పట్ల సంస్థ దృక్పధాన్ని తెలియజేశారు.

# ఘనంగా అభయ ఆంజనేయస్వామి వార్షికోత్సవం

ఆరిలోవ, మే 30, ప్రభాతవార్త



జీవీయంసీ 9వ వార్డు పరిధిలోగల హనుమంతవాక జంక్షన్‌లో ఉన్న అభయ అంజనేయస్వామి 21వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండే స్వామి వారిని దర్శించుకునేందు భక్తులు అధిక సంఖ్య పూజల్లో పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవాలకు ముఖ్యఅతిధిగా విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గోవింద్ పాటు తెదేపా నాయకులు ఒమ్మి పోలరావు, బాదరు బాలరాజు, మామిడి మోహన్, ఫణింద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలను మేయర్ ఆకస్మిక తనిఖీ





ఆరిలోవ, మే 30, ప్రభాతవార్త

మహా విశాఖ నగరపాలకసంస్థ పరిధిలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను మంగళవారం మేయర్ గొలగాని హరివెంకటకుమారి అకస్మిక తనిఖీలు నిర్వహించారు. తోటగరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పాత ఆరిలోవ జీవీయంసీ కళ్యాణ్ మండపం, సెంట్ అన్స్ హైస్కూల్, డ్రైవర్స్ కాలనీలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిభిరాలను పర్యవేక్షించారు. వేసవి శిక్షణ శిబిరాల్లో విద్యార్థులకు ఏఏ క్రీడలకు కోచింగ్ ఇస్తున్నారని, విద్యార్థులు ఎంతమంది పాల్గొంటున్నారని, వారికి అందించే డైట్ మొదలైన అంశాలను క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నగర పరిధిలో 333 సమ్మర కోచింగ్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో దాదాపు పదివేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. బాస్కెట్బాల్, వాలీబాల్, కబడ్డీ, యోగా, బాక్సింగ్ లాంటి 33 ఆటలకు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. విద్యతో పాటు ఏదో ఒక క్రీడలో కూడా విద్యార్థులు రాణించాలని, విద్యార్థుల తల్లిద ండ్రులు కూడా తమ తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహం అందించాలని కోరారు. అనంతరం మేయర్ చేతుల మీదుగా విద్యార్థులకు డైట్ అందజేశారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, 11వ వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, వివిధ కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో వైకాపా శ్రేణులు సంబరాలు

ఆరిలోవ, మే 30, ప్రభాతవార్త



ప్రజా సంకల్ప యాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు 98శాతం పూర్తి చేసి, ఎన్నడూ లేనివిధంగా పేదలకు పూర్తి స్థాయిలో ఉపయోగ పడేలా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కార్పొరేటర్ రోహిణిరామన్ అన్నారు. ఈమేరకు మంగళవారం 12వ వార్డులో జగన్ ప్రమాణస్వీకారం చేసి నేటికి నాలుగేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. పార్టీ ఆఫీసులో కేక్‌కట్ చేసి అందిరికీ పంచిపెట్టారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడి జగనన్నను గెలిపించుకోవాలని రోహిణి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సత్తిమందారెడ్డి, కన్నెటీ సుబ్బారెడ్డి, అర్జున్, శ్రీను, సచివాలయం అడ్మిన్లు, సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆశిర్వాద్ హ్యాపీ టమ్మీన ఫైబర్ మీటర్ టెస్ట్ వివరాలు వెల్లడి

అల్లిపురం, మే 30, ప్రభాతవార్త

భారతీయుల్లో అత్యధిక శాతం మంది తమ రోజువారీ ఆహారంలో అవసరమైనంత మేరకు ఫైబర్ తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఇటీవల నిర్వహించిన సర్వేలో వెల్లడైందని ఐటిసి లిమిటెడ్ న్యూట్రిషన్ సైనెన్ విభాగం హెడ్ డాక్టర్ భావనశర్మ చెప్పారు. ప్రపంచ జీర్ణక్రియ ఆరోగ్య దినం సందర్భంగా ఐటిసి లిమిటెడ్ ఆశిర్వాద్ ఆటా విత్ మల్టీ గ్రెయిన్స్ ప్రొటీన్ ఫుడ్స్ న్యూట్రిషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియాతో కలిసి పనిచేసు ందన్నారు. తమ వెబ్‌సైట్ హ్యాపీ టమ్మీలో 69వేలకు మందికిపైగా వ్యక్తులపై నిర్వహించిన ఫైబర్ మీటర్ టెస్ట్‌లో ఈ సమాచారం సేకరించమనానరు. రోజువారీ ఆహారంలో నిర్దేశిత పరిమాణంలో 69శాతం భారతీయులు తక్కువ ఫైబర్ తసీఉకుంటుున్నారే విషయం తెలిందని, ఈ అధ్యయనములో ఒక వ్యక్తి సంపూర్ణశ్రేయస్సులో జీర్ణక్రియఅరోగ్యం అనేది ఎంతో కీలకమైన పాత్ర.


## వార్త CLASSIFIEDS

### CHANGE OF NAME

★ I, MUSTAFA BURHANI MARFATIA S/O BAKIR MARFATIA R/O 3-77/10, MUBARAK COLONY, YENDADA, VIZAG changing my name from MUSTAFA BURHANI MARFATIA to MUSTAFA MARFATIA S/O BAKIR MARFATIA henceforth being called as MUSTAFA MARFATIA for all purposes.

(Ro.No. 9319)

★ I, MARAMREDDY SIVA KUMAR S/O MARAMREDDY VARA PRASAD REDDY, R/O I4, I BLOCK, JEWEL PARK RESIDENCY, PEDDA RUSHIKONDA, VIZAG changing my name from MARAMREDDY SIVA KUMAR to MARAMREDDY SIVAKUMAR REDDY S/O MARAMREDDY VARA PRASAD REDDY henceforth being called as MARAMREDDY SIVAKUMAR REDDY for all purposes.

(Ro.No. 9318)

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.74/2023/జెఎ/యుఎల్‌సి/ తేది.13.04.2023,

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీమతి పెంటపాటి జయలక్ష్మి, భర్త : పి.యం.రావు, తండ్రి : జి. సత్యనారాయణ గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 13 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

ఎస్.ఎల్.నెం.1009/2018/జెఎ/యుఎల్‌సి/ తేది.28.04.2023,

### పత్రికా ప్రకటన

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీమతి శ్రీగాకోళపు ఇంధిర, భర్త : ఎస్.సురేష్ కుమార్, తండ్రి : జి. సత్యనారాయణ గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 6 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RASMECCC CUM SARC ASANSOL, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రెమిసెస్, 1వ ఫ్లోర్, బిజాయ్ పాల్, బి.ఎన్.ఆర్ మోర్ దగ్గర, అసన్‌సోల్, బురుద్వాన్ జిల్లా, పశ్చిమబెంగాల్ - 713304.

### (రూలు 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECCC ASANSOL బ్రాంచ్,** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: 1.శ్రీ పొన్నాడ శ్యామ్ సుందర్‌రావు, 2. శ్రీమతి భ్రమరరావు, 3. పొన్నాడ సూర్యప్రకాశరావు (హామీదారు), చిరునామా :** ఇ.నెం.0460234, సూర్య కమల్ భవనం, అప్పర్ ధరమ్‌పూర్ (హనుమాన్ మందిర్ దగ్గర), బిర్నపూర్ పోస్ట్, బురుద్వాన్ జిల్లా, పిన్ - 713325 మరియు **4. శ్రీమతి కుప్పిలి సావిత్రి (హామీదారు), చిరునామా :** రత్నప్రియ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.3, 3వ ఫ్లోర్, డి.నెం.8-4-66/2/13, డాక్టర్స్ కాలనీ, ప్లాట్ నెం.7, వార్డు నెం.24ఎ, పెదవాల్తేరు, విశాఖపట్నం. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.03.02.2023** నాటికి **రూ.34,60,135/-** (అక్షరాల ముప్పై నాలుగు లక్షల అరవై వేల నూట ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.04.02.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, సంభవనీయ ఖర్చులు, ఛార్జీలు, మొ॥నవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.03-02-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీత ఏవైనా చెల్లించిన యెడల తీసివేయబడును).

ఋణగ్రహీత/హామీదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 & 9 ప్రకారము **తేది.30-05-2023న** దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.03.02.2023** నాటికి **రూ.34,60,135/-** (అక్షరాల ముప్పై నాలుగు లక్షల అరవై వేల నూట ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) + ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECCC ASANSOL బ్రాంచ్, బురుద్వాన్ జిల్లా.,** వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీమతి కుప్పిలి సావిత్రి, భర్త : కుప్పిలి శ్యామ్ సుందరరావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, 7టిపి నెం, బ్లాక్ -4, ప్లాట్ నెం.7, టి.ఎస్.నెం.52/IB,IC 4, వాల్తేరు వార్డు వద్ద 705 చ॥గ॥లు లేదా 593.3 చ॥మీ॥లలో 30 చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥ల అవిభాజ్యపు వాటాతో గల రత్నప్రియ ఎన్‌క్లేవ్, 3వ అంతస్తులో 925 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.3 (మూడు) ఆస్తి శ్రీమతి కుప్పిలి సావిత్రి గారి పేరున 1999 సంవత్సరం, వాల్యూమ్ నెం.4, బ్లాక్ నెం.1లో రిజిష్టర్డు కాబడిన డీడ్ నెం.334/1999 ప్రకారం కలదు. **ఆస్తి హద్దులు: ఉత్తరం :** ఆంధ్ర యూనివర్శిటీ క్వార్టర్స్, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **తూర్పు :** డా॥ ప్రసాదరావు గారికి చెందిన ఫ్లాట్ నెం.8 ఖాళీ స్థలం, **పడమర:** డి.నెం.8-4-65 'అనుపమ్" & డి.నెం.8-4-63/75పితో గల ఎస్.నెం.49లోని ఇల్లు.

*గమనిక : రెక్టిఫైడ్ నోటీసు. *ఇంతకు ముందు తేది.23.05.2023న జారీ చేసిన నోటీసు ఉపసంహరించబడినది.

తేది : 30-05-2023 — అధీకృత అధికారి

ప్రదేశం : RASMECCC ASANSOL — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా సంబరాలు



యలమంచిలి, మే 30, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయంలో వైసిపి ప్రభుత్వం నాలుగేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే యూవి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పెట్టిన సంతకం ఎంత విలువైనదో ఇప్పుడు తెలుస్తుందని ఆయన పెట్టిన సంక్షేమ పథకాలు భారతదేశంలో ఎక్కడ అమలు చేయడం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల ప్రకారం ఈ నాలుగు సంవత్సరాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారని ఇలాంటి ముఖ్యమంత్రిని ఎక్కడా చూడలేదని కొన్ని లక్షల వేల కోట్లు రూపాయలను సంక్షేమ పథకాలు అందజేశారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నా నియోజకవర్గంలో వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టమని త్వరలోనే యలమంచిలి పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న హాస్పటల్ సముదాయాన్ని ప్రారంభోత్సవం జరుగుతుందని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణం జూలై నాటికి పూర్తవుతుందని వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి మంచినీళ్లు కుళాయిల ద్వారా అందించే పథకాన్ని ఇప్పటికే చాలా గ్రామాల్లో అందించామని మిగతా గ్రామాల్లో త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని ప్రత్యేకంగా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారని ఒక్కొక్క మండలంలోని ఇంచుమించు 18 సచివాలయాలు ఉన్నాయని ఈ సచివాలయాల ద్వారా తక్షణమే ప్రభుత్వ ఏ పథకం అమలు చేసిన లబ్ధిదారులకు చేకూరేలా వీలు ఉంటుందని ఎంతో దూరదృష్టితోటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ సచివాలయం వాలంటీర్ వ్యవస్థను రూపొందించారని అన్నారు. గత ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వంలోని ఏ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇచ్చారో తెలపాలని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిలో చూసి తప్పుడు ప్రకటన చేస్తూ ఉన్నారని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్ల రామకుమారి డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ, ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, కొత్తలి సర్పంచ్ రాజు, దాసరి కుమార్, బియ్యపు గోపి, శేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితురాలికి సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం



యలమంచిలి, మే 30, ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతున్న ఇత్తంశెట్టి కుమారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న యలమంచిలి మండలం కొత్తలి గ్రామానికి చెందిన ఇత్తంశెట్టి కుమారికి వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయలు చెక్కును ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ, ఎంపీపీ బోదుపు గోవింద్ కొత్తలి సర్పంచ్ రామలక్ష్మి రాజు, వైఎస్ఆర్సిపి యలమంచిలి పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రెజ్లర్ల అక్రమ అరెస్టులకు నిరసనగా ర్యాలీ



చోడవరం, మే 30, ప్రభాతవార్త

న్యాయం కోసం, ఆత్మ గౌరవం కోసం ఢిల్లీలో పోరాడుతున్న మహిళా రెజ్లర్లపై అక్రమ అరెస్టులకు పూనుకున్న కేంద్ర ప్రభుత్వ నీచ వైఖరిని ఖండిస్తూ రెజ్లర్ల పోరాటానికి సంఘీభావంగా చోడవరం బస్ కాంప్లెక్స్ నుండి కొత్తూరు జంక్షన్ వరకు ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ నాయకులు కె.గౌరీ శంకర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిల్లో ఎన్నో బహుమతులు భారత దేశానికి అందించిన మహిళా రెజ్లరు తమ ఆవేదన తెలియ చెప్పడానికి నూతన పార్లమెంట్ భవనం దగ్గరికి వెళ్తుండగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసు బలగాలు వారిపై విరుచుకుపడి అక్రమంగా అరెస్టులు చేసి, నడి రోడ్డుమీద ఈడ్చుకు వెళ్లడం, కేసులు బనాయించడం, నిరసన ప్రదేశాన్ని నాశనం చేయడం అన్యాయమని, ఇది పూర్తిగా అప్రజాస్వామిక నిరంకుశ చర్య అని తెలుపుతూ.. లైంగికంగా వేధించిన భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు 66 ఏళ్ల బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే విధుల నుండి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓ వి విఎస్ లక్ష్మి కుమారి మాట్లాడుతూ దేశం నడిబొడ్డున ఢిల్లీలో ఐదు నెలలుగా వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్ వంటి రెజ్లర్లు న్యాయం కోసం పోరాడుతున్నా అక్కడే ఉన్న ప్రధానమంత్రి గానీ కేంద్ర మంత్రులు గానీ కనీసం స్పందించకపోగా, రెజ్లర్లను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధానికి గురి చేయడం అన్యాయం అని, నేరస్థుడైన బ్రిజ్ భూషణ్ కళ్ళముందే ఉన్న కనీసం అతనిని విచారించకుండా బాధితులైన మహిళా రెజ్లర్లను జైల్లో పెట్టడాన్ని దేశం అంతా ముక్తకంఠంతో ప్రశ్నించాలని, న్యాయంగా పోరాడుతున్న రెజ్లర్లకు ప్రజలంతా సంఘీభావాన్ని తెలియజేయాలని కోరారు. పిడిఎస్ఓ నాయకులు ఎన్.భాస్కర్, ఎస్.రుద్రి అలాగే రామలక్ష్మీ, ఏ.మౌనిక, మోహన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమాంతంగా కూలిన కిరణా షాప్.. తప్పిన పెను ప్రమాదం



చోడవరం, మే 30, ప్రభాతవార్త

చోడవరం గవరవరం రోడ్డులో కిరణా షాపు అమాంతంగా కూలీ నేలమట్టమయింది ప్రక్కనే ఉన్న మసీదు షాపింగ్ కాంప్లెక్స్‌కు రూ.33 లక్షలు మంజూరు అయ్యింది. అందులో భాగంగా మంగళవారం ఉదయం పాత షాపులన్నీ ఖాళీ చేయించి ప్రొక్లైనేర్‌తో షాపులు తీసి శుభ్రం చేశారు సాయంత్రం సుమారు ఆరున్నర గంటలకు పూసర్ల లక్ష్మణరావు కిరాణా షాపు శబ్దాలు రావడంతో షాపు ఓనరు పనిచేసే సిబ్బంది హుటాహుటిన పరుగులు తీశారు. వారు బయటకు వచ్చిన వెంటనే షాపు అమాంతంగా కూలీ నేలమట్టమయింది. సుమారు 12 లక్షల రూపాయల సరుకులు నేలపాలైనాయి ఎవరికీ ప్రాణనష్టం జరగలేదు. సుమారు 30సం.ల నుండి జ్యోతుల వారి షాపులో కిరాణా వ్యాపారం చేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే వర్తక సంఘం సభ్యులందరూ హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు.

## చోడవరంలో మజ్జిక చలివేంద్రం ఏర్పాటు



చోడవరం, మే 30, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ విఘ్నేశ్వర దేవాలయం వద్ద శ్రీ లక్ష్మి దుర్గ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా వూర్కింగ్ ప్రెసిడెంట్ జంపా సూరి బాబు ఆర్థిక సహాయంతో 500 మందికి మజ్జిక చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్నవారు ప్రధాన అర్చకులు కె.చలపతి రావు, మల్లువలస గోవిందా సన్యాసిరావు, తనవరపు ప్రసాద్, జంపా శివాజీ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ దుర్గ నాయి బ్రాహ్మణ సంఘానికి మొదటి అంతస్తుకు శంకుస్థాపన



చోడవరం, మే 30, ప్రభాతవార్త

శ్రీ లక్ష్మీ దుర్గ నాయి బ్రాహ్మణ సంఘానికి మొదటి అంతస్తుకు అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మశ్రీ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు వచ్చి కళ్యాణ మండపం మొదటి అంతస్తుకు గ్రాంట్ ఇవ్వాలని కోరగా ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశామని తెలియజేశారు. సంఘానికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నానని అలాగే ఈ మండపంలో శుభకార్యాలు చేసుకుని అందరూ సంతోషంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ బండి నూకలమ్మ శ్రీనివాస్, ఓరుగంటి నెహ్రూ బాబు, పందిరి శ్రీను, జ్యోతుల రమేష్, పంచాయితీ కార్యనిర్వహణాధికారి నారాయణరావు, నాయి బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు జంపా సూరిబాబు, మలువలస గోవిందా, నాయి బ్రాహ్మణ సంఘం యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసుల వల్ల జగన్ భయంతో బతుకుతున్నాడు



నర్సీపట్నం, మే 30, ప్రభాతవార్త

నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎం జగన్, ఎమ్మెల్యే గణేష్ తీరును ఐటిడిపి ప్రధాన కార్యదర్శి విజయ్ దుయ్య బట్టారు. సి.ఆర్‌డిఏలో ఐదు శాతం పేదలకు కేటాయిస్తూ గతంలోనే చంద్రబాబు జీవోలో పేర్కొన్నారని ప్రస్తుతం సిటీ మధ్యలో ఇచ్చి రెండు ప్రాంతాల మధ్య సీఎం చిచ్చు పెడుతున్నారని పేదలకు స్థలాలు ఇచ్చేందుకు టిడిపి ప్రభుత్వం ఎప్పుడు ప్రాధాన్యతిస్తుంటుందని అయ్యన్న వల్లే నర్సీపట్నం అభివృద్ధి చెందిందని జిల్లా తెస్తానని డాంభికాలు పలికిన ఎమ్మెల్యే దాన్ని మధ్య పెట్టేందుకు మెడికల్ కాలేజీ తెరపైకి తెచ్చాడని అయ్యన్నపాత్రుడు జీవోలు తెస్తే దాన్ని ఎమ్మెల్యే తన అభి వృద్ధిగా చెప్పుకోవడం విశేషమని ప్రసంగాల్లో బూతులు మాని హుందాగా ప్రవర్తించడం నేర్చుకోమని నర్సీపట్నం అభివృద్ధి కోసం సీఎం వద్ద నోరు తెరవలేని నువ్వు, సెల్ఫీ ఎమ్మెల్యేగా మిగిలిపోయావంటూ దుయ్యబట్టారు. చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో త్వరలో నర్సీపట్నంలో అన్నా క్యాంటీన్ ప్రారంభం అవుతుందని విలేకరుల సమావేశంలో విజయ్ తెలిపారు.

## టిడిపి మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీలో మహిళలకు పెద్దపీట

### చంద్రబాబు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం



అరకులోయ, మే 30, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మానిఫెస్టోలో మహిళలకు పెద్ద పీట వేశారని, ఇది ఎంతో మంచి పరిణామమని అరకులోయ నియోజకవర్గం టిడిపి మహిళా నాయకులు అన్నారు. మంగళవారం టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ మంత్రి కేదారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు, పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు నేతృత్వంలో ఆ పార్టీ అరకుల నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు, యూనిట్ ఇన్‌చార్జి ఎల్‌బి కళావతి ఆధ్వర్యంలో మహిళలు అరకు నియోజకవర్గ సీనియర్ మహిళా నాయకులు భూర్జ లక్ష్మి, అరకు అసెంబ్లీ టిడిపి పార్టీ అధికార ప్రతినిధి కొర్రా నీరజ లక్ష్మీ కుమారి, సివేరి ఇచ్చావతి, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ద్రౌపతి, మాజీ ఎంపీటీసీ బిబి లక్ష్మి, సౌజన్య, విజయ తదితరులు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రతి ఒక్కరిని ఆనందింప చేసిందన్నారు. ముఖ్యంగా మహిళల భవిష్యత్తుకు గ్యారెంటీ లభించిందని చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పేద మహిళలు, టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో అమలుతో ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. కాగా ఆడబిడ్డ నిధి పథకం కింద 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 వారి ఖాతాలో జమ చేయడం, మహిళలందరికీ టికెట్ లేని ప్రయాణం సౌకర్యం, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అందించడం వంటి మ్యానిఫెస్టో పేద ప్రజలకు ఆర్థికంగా చేయూతనిస్తుందని వారు చెప్పారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంకు చెందిన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బోరకవలస గ్రామంలో సొంత నిధులతో తాగునీటి సమస్యను పరిష్కరించిన యువత



అరకులోయ, మే 30, ప్రభాతవార్త

అరకులోయ మండలం లోతేరు పంచాయితీ పరిధిలోకి వచ్చే బోరకవలస గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను ఆ పంచాయితీ యువ నాయకుడు కూన రమేష్ చొరవతో గ్రామ యువత సహకారంతో పరిష్కారం అయ్యింది. గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడిపై గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ వారి నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో యువత ముందుకు వచ్చి సొంత నిధులతో సమస్యను పరిష్కరించుకున్నారు. ఈ మేరకు మంగళవారం కూన రమేష్ విలేకరులతో మాట్లాడుతూ బోరకవలస గ్రామంలో తాగునీటిని అందిం చేందుకుగాను గత ప్రభుత్వం సోలార్ మంచినీటి పథకాన్ని మంజూరు చేసిందన్నారు. అయితే సోలార్ పథకం పనిచేయకపోవడంతో గ్రామస్తులు రెండు వారాల నుండి తాగునీటి కొరకు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఆయన తెలియజేశారు. ఇదే విషయమై సంబంధిత అధికారులకు తెలియజేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో సమస్య, సమస్య గానే మిగిలిపోయింది అని చెప్పారు. దీంతో గ్రామ యువత కిల్లో వెంకటరావు, జి. విజయ్, జి.వెంకటరావు, గ్రామ వాలంటరీ జె.హరికృష్ణ సహకారంతో సొంత నిధులతో సమస్యను పరిష్కరించుకున్నట్లు చెప్పారు. బోరకవలస గ్రామంలో 80 కుటుంబాలు నివసిస్తున్నట్లు తెలిపారు. కాగా యువత ముందుకు వచ్చి తాగునీటి సమస్యను పరిష్కరించడంతో గ్రామస్తులు వారిని అభినందించారు.

## గుండెపోటుతో కూనవరం మండల బిజెపి అధ్యక్షుడు మృతి



కూనవరం, మే 30, ప్రభాతవార్త

కూనవరం మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చిట్టూరి వెంకటస్వామి(63) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఇంట్లో వంట చేసుకునే క్రమంలో గుండెపోటుకు గురై మృతి చెందారు. గత 30సం.గా బిజెపి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. వెంకటస్వామి మృతి చెందారన్న వార్తతో బీజేపీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతి పట్ల బిజెపి నాయకులు నోముల రామారావు, పాయం వెంకయ్య, కారం దొరయ్య, సత్య నారాయణ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతి చెందిన వెంకటస్వామికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వెంకటస్వామి మృతి పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## పేదలను పట్టించుకోని వైసిపి ప్రభుత్వం



నర్సీపట్నం, మే30, ప్రభాతవార్త

నాతవరం మండలం శృంగవరం జనం కోసం జనసేన కార్యక్రమాన్ని గ్రామంలో జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర పర్యటన గ్రామంలో ప్రజలు పలు సమస్యలు తెలియజేశారు. అర్హత ఉన్నప్పుడికి మాకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని మహిళలు వాపోయారు. రెండు మూడు ఇల్లులు ఉన్న వాళ్లకే ఇళ్ల స్థలాలు ఇచ్చారని గ్రామంలో పశువుల ఆసుపత్రి ఉన్న సరే అందుబాటులో డాక్టర్ ఎప్పుడూ ఉండడు అని, నెలకు ఒకసారే డ్యూటీ కి వస్తారని, పశువులకు మందులు కొరత ఎక్కువగా ఉందని మందులన్నీ కూడా బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నారని పాడి రైతులు సూర్యచంద్రకి వివరించారు. దీనిపై సూర్యచంద్ర మాట్లాడుతూ అర్హత ఉన్న వాళ్ళందరికీ కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, అదేవిధంగా పశువుల డాక్టర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటికి నాలుగు సంవత్సరాలు గడిచిన సరే ఒక ఇటుక కూడా వెయ్యలేదని వేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళి, వేగిశెట్టి శ్రీనివాస్, మాగిరెడ్డి వెంకటరమణ, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.


## పాడైన విద్యుత్ స్తంభాలను తొలగించండి... ట్రాన్స్‌కో ఏఈకి వినతి....



నక్కపల్లి, మే 30, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం వేంపాడు గ్రామం ఎస్సీ, బీసీ కాలనీల్లో సుమారు 30సం.కు పైగా నెలకొల్పిన విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరాయని, తక్షణమే వాటిని తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం ట్రాన్స్‌కో ఏఈ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. టిడిపి మండల శాఖ ఉపాధ్యక్షులు ఐనంపూడి అప్పలరాజు, ఎంపీటీసీ కుంచె మధు, యువ నాయకుడు పల్లా రాంబాబులా నాయకత్వంలో ఏఈని కలిశారు. ఈ పాడైన స్తంభాలు వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో భయాందోళన ఉందని దక్షిణ వాటిని తొలగించాలని కోరారు. కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఉప్మాక విద్యుత్ శాఖ ఏఈ వి.కృష్ణ స్తంభాలు వేసేందుకు ఉన్నత అధికారుల దృష్టి తీసుకెళ్లి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ మేరకు వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు మాట్లాడుతూ దీనిపై స్పందించిన ఏఈ వెంటనే స్తంభాలు మార్పించి ఎటువంటి అవాంతరాలు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఏఈని కలిసిన వారిలో, కమిడి వెంకటరమణ (శ్రీను) పల్లా నాగరాజు, దారబాల నరసింహ మూర్తి(బుజ్జి) యాదగిరి నూకరాజు, పిట్టా నాగేశ్వరరావు, కమిడి బాబూరావు, వేంపాడు గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ అయినం పూడి అప్పలరాజు, కమ్మిళ శివరామకృష్ణన్ రాజు, కల్లెపల్లి వరహాలరాజు (బుజ్జి), కల్లేపల్లి వెంకటపతి రాజు (వెంకటపతి) తదితరులు ఉన్నారు.

## బ్యాంకుల్లో దొంగతనాలు జరగకుండా చర్యలు : మేనేజర్లతో సీఐ నారాయణరావు చర్చ



నక్కపల్లి, మే 30, ప్రభాతవార్త

తరచూ కొన్నిచోట్ల ఊహించిన విధంగా పలు బ్యాంకుల వద్ద దొంగతనాలు జరుగుతున్నాయని, అందుచేత నక్కపల్లి మండలంలో వినియోగదారులు దొంగలబారిన పడకుండా బ్యాంకుల పరిధిలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఐ నారాయణరావు సూచించారు. సోమవారం రాత్రి నక్కపల్లి పోలీస్ స్టేషన్లలో పలు బ్యాంకుల మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు సీఐ నారాయణరావు మాట్లాడుతూ బ్యాంకు లోపలే కాకుండా పరిసరాలు, ప్రవేశ ద్వారాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తూ నిరంతరం అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టాలన్నారు. సెక్యూరిటీ గార్డులను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏటీఎంల వద్ద కూడా తగిన బందోబస్తు, నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనుమానితులెవరైనా వుంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇందులో నక్కపల్లి ఎస్ఐ శిరీష, హెడ్ కానిస్టేబుల్ వెంకటరావు, ఏఎస్ఐలు, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## సమస్యలపై ఆందోళన బాట పట్టిన ఉద్యోగులు....

### కార్యాలయం ఎదుట రిలే దీక్షలు -నక్కపల్లిలో ఉద్యోగుల ఆందోళన



నక్కపల్లి, మే 30, ప్రభాతవార్త

రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపాన ఉద్యోగులు నిరాహారదీక్ష చేపట్టారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నక్కపల్లి తాలూకా అధ్యక్షుడు ఎస్. వెంకట్రావ్, సెక్రటరీ యువీఎస్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన శిబిరంలో అనేకమంది ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ సెక్రటరీ యువీఎస్ రావు, ఎం.నాగేశ్వరరావులు మాట్లాడుతూ నాలుగేళ్ల నుంచి తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రతీ నెలా ఒకటో తేదీన జీతాలు పొందలేకపోతున్నామని, సీపీఎస్ రద్దు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. కనీసం తాము దాచుకున్న డబ్బులు కూడా తమకు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పలు ఉద్యోగులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయాలను అడ్డుకోండి -చందనాడ గ్రామస్తుల ఆందోళన



నక్కపల్లి, మే 30, ప్రభాతవార్త

తమ గ్రామంలో నాటుసారా విక్రయాలు ఎక్కువైపోయాయని, దీని వల్ల అనేక మంది తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, ఇటీవల కాలంలో ముగ్గురు నాటుసారా సేవించి మృతి చెందారని చందనాడ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు మంగళవారం ఈ గ్రామంలోని మహిళలు, పెద్దలు, యువకులంతా కలిపి నాటుసారా విక్రయాలు చేపట్టే దుకాణదారులు, గృహాలు వద్ద ఆందోళన చేపటట్టారు. గ్రామంలో ఇకపై నాటుసారా విక్రయిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విషయం తెలుసుకుని అక్కడకు వెళ్లిన పోలీసులకు తమ సమస్యను గ్రామస్తులు వివరించారు. కల్తీసారా వల్ల చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారని, కొందయ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పోలీసులు, వలంటీర్, గ్రామస్తులంతా చందనాడలో నాటుసారా విక్రయించే వారికి హెచ్చరికలు జారీ చేశారు. ఇకపై నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## చంద్రన్నకు పాలాభిషేకం బీసీలు రుణపడి ఉంటారు : జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు



నక్కపల్లి, మే 30, ప్రభాతవార్త

ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు ప్రత్యేక చట్టం చేసి బీసీలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుబాబు నాయుడు చిత్రపటానికి జిల్లా బీసీ సెల్ టిడిపి అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహం ఎదుట మంగళవారం బీసీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీని రానున్న ఎన్నికల్లో అధికారంలోకి బీసీ బీసీలంతా కలసికట్టుగా తీసుకురావాల్సిన అవసరం ఉందని లక్ష్మణరావు అన్నారు. ఈ సందర్భంగా కష్టపడి పని చేస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం జిల్లా నాయకులు కూరందాసు నూకరాజు, కూరందాసు సింహాచలం, వైయిబోయిన రమణ, మనబల కొండబాబు, కోరిమి సూర్య గణేష్, పల్లా రాంబాబు, పల్లా నాగరాజు, మీసాల ఉమా మహేశ్వరరావు (బాబులు), అల్లుచంటి, గింజల శ్రీను, కోసూరు శ్రీను, మునుకోటి అప్పన్న, కుంచె మధు, గరికిన సింహాద్రి, గోసల శ్రీకాంత్, కాళ్ళ సత్తిబాబు, చొప్పా పాప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో నక్కపల్లి పట్టణ వాసులు...



నక్కపల్లి, మే 30, ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారికి అందించే సేవలో నక్కపల్లి పట్టణానికి చెందిన కొన్ని కుటుంబాలు ఆ సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. గత పది రోజులుగా తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉంటూ సేవాదరులుగా పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అల్లాడ కొండబాబుతో పాటు కొప్పిశెట్టి హేమలత, దేశెట్టి పద్మ, వీరబాబు లతోపాటు పలు కుటుంబాలు ఉన్నాయి.

## వైసీపీలోకి భారీగా చేరిన టిడిపి కార్యకర్తలు



మాడుగుల, మే 30, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని కే.జె.పురం గ్రామానికి చెందిన 70 మంది టిడిపి కార్యకర్తలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సమక్షంలో వైసీపీలో చేరారు. మంగళవారం తేజ పురంలో నిర్వహించిన గడపగడపకు మన కార్యక్రమంలో భాగంగా వైసీపీలో చేరిన వారినీ సాదరంగా ఆహ్వానించి వైసిపి కండువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పథకాలు మెచ్చి ఇతర పార్టీ నుంచి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు వైసీపీలో రావడంపై హర్షం వ్యక్తం చేసారు. సమిష్టిగా ఉంటే గ్రామాన్ని మరింత అభివృధి చేయడానికి విలవతుందని నూతనంగా చేరిన కార్యకర్తలకు సూచన చేశారు. ఈ కార్యక్ర మంలో మండల, గ్రామ వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్మికంలో గడపగడపకు మన ప్రభుత్వం



చోడవరం, మే 30, ప్రభాతవార్త

చోడవరం నియోజవర్గం రావికమతం మండలం గర్నికం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. చోడవరం నియోజకవర్గం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీతో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ గ్రామంలో ఉన్న ఇంటింటినీ సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవడం జరిగినది. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన నేటితో నాలుగు సంవత్సరాలు నిండిన నైపద్యంలో వైఎస్ఆర్సిపి, సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మండల ముఖ్యనాయకులు గ్రామ ప్రజల సమక్షంలో ఎమ్మెల్యే, ఎంపీ, కేక్ కట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైఎస్సార్సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాంద్రేగుల విష్ణుమూర్తి, గ్రామ సర్పంచ్ కే గంగరాజు, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రెసిడెంట్ జగ్గారావు మాస్టర్, ఎంపీపీ పైడిరాజు, వైస్ ఎంపీపీ వెంకటరమణ, కోపరేటివ్ డైరెక్టర్ గుమ్మడి సత్యదేవ్, రావికమతం మండలం వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు అండగా ఉండండి ..

### సంక్షేమానికి బాటలు వేయండి : ఉపముఖ్యమంత్రి బూడి



మాడుగుల, మే30, ప్రభాతవార్త

ప్రభుత్వ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మాడుగుల మండలంలోని కే.జే పురం సచివాలయం 1 గ్రామంలో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని గడప గడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. జగనన్న ఇళ్ళు గృహప్రవేశం గ్రామంలోని టి.దీపం శివారులో జగనన్న కాలనీకి మంజూరైన 10 జగనన్న ఇళ్లలో నిర్మాణం పూర్తయిన రెండు ఇళ్ళకు గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ జగనన్న సొంతింటి కల నెరవేర్చారని హర్ష వ్యక్తం చేశారు. మరలా మనకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మరిన్ని అందుబాటులోకి రావాలంటే మరల జగన్ ముఖ్యమంత్రి కావాలని అందుకు ప్రజలంతా సహకారం అందించాలని కోరారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పథకంలో రెండవ విడత రూ71.48 లక్షలతో ఆధునీకరించిన అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం గర్భిణులకు ఏర్పాటు చేసిన శ్రీమంతాలలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామం మొత్తం పర్యటించి కొత్త బోయపాడు రోడ్డును పరిశీలించారు. తెలకల దీపంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం 435 గృహాలు సందర్శించి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల బుక్లెట్లు అందజేశారు. శిథిలావస్థలోను, నిరుపాయా యోగంగా ఉన్న భవనాలను తొలగించి భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో రహదారులు కాలువలు నిర్మాణానికి 20 మంజూరు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మేనిపెస్టోతో వైకాపాలో వణుకు : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, మే 30, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా ప్రకటించిన జనారంజక ప్రజా సంక్షేమ మేనిపెస్టోతో వైకాపా మంత్రులకు వెన్నులో వణుకు పుట్టిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు చరిష్మా రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు తెలుసని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎంతలా అభివృద్ధి చేశారో దేశం నలుమూలలా ఉన్న తెలుగువారందరికీ తెలుసని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పేదలకు అండగా ఉండాలన్న ఏకైక లక్ష్యంతో చంద్రబాబు ప్రకటించిన జనారంజాక హామీలను చూసి వైకాపా మంత్రులకు కంటిమీద కునుకులేకుండా పోయిందని చెప్పారు. మహానాడు, యువగళంకి వచ్చిన ప్రజా స్పందన చూసి ఓర్వలేక మా అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అవాకులు చవాకులు పేలుతున్నారని దుయ్యభట్టారు. స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడిన మాటలు తెలుగువారిని హేళన చేసేవిధంగా ఉన్నాయని అన్నారు. చంద్రబాబు నాయుడుకి జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఎందుకని మాట్లాడటం సరికాదని అన్నారు. ఆయన విలువ మీకంటే దేశ ప్రజలకు తెలుసని అందుకే అంత సెక్యూరిటీ కేంద్రం కల్పించిందని అన్నారు. మీరు ఇప్పుడు స్పీకర్ అయ్యారని, చంద్రబాబు నాయుడుకి 20 ఏళ్ల నుండి బ్లాక్ కమాండో సెక్యూరిటీ ఇందన్న సంగతి మర్చిపోకూడదని చెప్పారు. హైదరాబాద్‌ను హైటెక్ కేంద్రంగా అభివృద్ధి చేయడంలో గాని, నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధాని రూపకల్పనలో గాని చంద్రబాబు కృషి అందరికీ తెలుసని అన్నారు. నేడు తెలుగు రాష్ట్రాల్లో ఐటి రంగాల్లో యువత ఉద్యోగాలు చేస్తున్నారంటే దానికి ప్రధాన కారకులు చంద్రబాబు నాయుడేనని గంటా నూకరాజు అన్నారు.

31-05Pg5Ff:Layout 1 5/31/23 12:45 AM Page 1



# కల్లోలిత మణిపూర్ సందర్శనకు అనుమతివ్వండి
# కేంద్రానికి పశ్చిమబెంగాల్ సిఎం మమతాబెనర్జీ లేఖ

**కోల్‌కతా, మే 30:** ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌ను సందర్శించేందుకు అనుమతి కోరుతూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ కేంద్రానికి లేఖ రాసినట్లు మంగళవారం సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. జాతి హింసతో సతమతమవుతున్న ఆ రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలని వారి పక్షాన నిలబడాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నట్లు ఆయన అన్నారు. హింస, ఆందోళనలతో అట్టుడుకున్న మణిపూర్‌లో పరిస్థితిని టిఎంసి అధినేత్రి మమతాబెనర్జీ నిశితంగా పర్యవేక్షించాలని అనుకుంటున్నారని ఆయన చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో కూడా మణిపూర్ వంటి వివాదాలు సృష్టించేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ గత వారం ఆరోపించారు. పరస్పరం ఘర్షణలకు, హింసకు పాల్పడుతున్న జాతుల మధ్య శాంతిని పునరుద్ధరించడానికి అవసరమైన ఓ పరిష్కారాని కనుగొనేందుకు కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా సోమవారం రాత్రి కల్లోలిత మణిపూర్‌కు చేరుకున్నారు. దాదాపు నెల రోజులపాటు జాతి వైరాలు, ఘర్షణలు, పరస్పర హింసతో అట్టుడికిన మణిపూర్‌లో ఇప్పుడిప్పుడే పరిస్థితులు కుదుటపడుతున్న తరుణంలో గత ఆదివారం ఉగ్రవాదులకు, భద్రతా దళాలకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.



## ఎయిరిండియా విమానంలో క్రూ సిబ్బందిపై ప్యాసింజర్ దాడి

**న్యూఢిల్లీ,మే 30:** గోవానుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిర్ ఇండియా విమానంలో ఒకప్రయాణీకుడు క్రూసిబ్బందిపై దాడిచేసాడు. దీనితో సిబ్బంది ఆ వ్యక్తిని విమానం ఢిల్లీఎయిర్‌పోర్టుకు చేరుకోగానే సెక్యూరిటీ సిబ్బందికి అప్పగించారు. విమానాల్లో ఇటీవలికాలంలోప్రయాణీకుల అసహజవైఖరికి పాల్పడుతున్న సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయి. ప్రస్తుత సంఘటన గోవా నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిర్‌ఇండియా 882 విమానంలో జరిగింది. ప్రయాణీకుడు ముందు క్రూసిబ్బందిని దూషించాడు. ఆతర్వాత సిబ్బందిలో ఒకరిని భౌతికంగా హింసించాడని ఆరోపించారు. ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు విమానం ల్యాండ్ అయిన తర్వాతకూడా ఈప్రయాణీకుడు ఇదే తీరుతో వ్యవహరిస్తుండటంతోసెక్యూరిటీ సిబ్బందికి అప్పగించారు. అలాగే ఈసంఘటనై డిజిసిఎకు కూడా వివరించినటున లెయిర్‌ఇండియా ప్రతినిధి ఒకరు వెల్లడించారు. అంతకుముందు ఇదేనెలలో ఎయిర్ ఇండియా రెండేళ్ల పాటు ఒక వ్యక్తికి రాకపోకాలపై నిషేధాన్ని విధించింది.

## హిమాచల్ హైకోర్టు సిజెగా ఎంఎస్‌రామచంద్రరావు బాధ్యతల స్వీకరణ

**సిమ్లా, మే 30:** హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ మామిడన్న సత్యరత్న శ్రీరామచంద్రరావు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా 28వ హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా ఆయనచేత ప్రమాణంచేయించారు. ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ షుకూ కూడా పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి ప్రభోద్‌సక్సేనా ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పర్య వేక్షించారు. భారత రాష్ట్రపతి చేసిన నోటిఫికేషన్‌ను ఆయన హిందీ ఆంగ్ల భాషల్లో చదివి వినిపించారు. 1966 ఆగస్టు ఏడవ తేదీ హైదరాబాద్‌లోజన్మించిన జస్టిస్ రావ్ బిఎస్‌ఇ గణితంలో భావన్స్ న్యూసైన్స్ కళాశాలలో చదివారు. ఉస్మానియానుంచి ఎల్‌ఎల్‌బిని1989లో చదివారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎం జగన్నాథరావు కుమారుడయిన ఎంఎస్‌ఆర్ 1989లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. ఆ తర్వాత యుకె కేంబ్రిడ్జి వర్సిటీనుంచి 1991లో ఎల్‌ఎల్‌ఎం డిగ్రీని పూర్తిచేసారు. ఆనయ తండ్రి జగన్నాథరావు భారత లాకమిషన్ ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. ఎల్‌ఎల్‌ఎం కోర్సు చదివేందుకు ఆయన అంతర్జాతీయ ఉపకారావేతనం కూడా పొందారు. పెగాసస్ ఉపకారవేతనాలు కూడా లండన్‌లోని స్కాలర్‌షిప్‌ట్రస్టు ఆయనకు అందించింది. 2912లో జస్టిస్ ఎంఎస్‌రామచంద్రరావు హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టుకు కొంతకాలం తాత్కాలిక సిజెగా కూడాపనిచేసారు. పంజాబ్ హర్యానా హైకోర్టుల్లో న్యాయమూర్తిగాపనిచేసారు. ఆయన తాత కూడా ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు 1960నుంచి 1961 మధ్యకాలంలో న్యాయమూర్తిగాపనిచేసారు. ప్రమాణస్వీకారం అనంతరం పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో హైకోర్టులోకి ప్రవేశించారు.





## మణిపూర్ పరిస్థితిపై రాష్ట్రపతి జోక్యం కోరిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మే 30:** హింసాత్మక చర్యలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో పరిస్థితిని చక్కబరిచేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంటనే జోక్యంచేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి విజ్ఞప్తిచేసారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం 12 డిమాండ్లతోకూడిన విజ్ఞప్తిపత్రాన్ని రాష్ట్రపతికి అందచేసింది. రాష్ట్రంలో వెంటనే శాంతిసామరస్య వాతావరణం నెలకొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గుర్తుచేసింది. పరిస్థితిని అదుపులోనికి తీసుకురావడంలో అనేక లోపాలున్నాయని, తొలినాళ్లలోనే హింసను కట్టడిచేయాల్సి ఉందని వారు చెప్పారు. ఇపుడు వాటన్నింటినీ లెక్కపెట్టుకోవడం కాదని, తక్షణమే పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని, రాష్ట్రంలో శాంతి సామరస్య వాతావరణాన్ని ఏర్పాటుచేయాలని వారు కోరారు. మణిపూర్‌లో చెలరేగిన హింసకు పరిష్కారం చూపించాలన్నారు. ఉన్నతస్థాయి విచారణకమిషన్‌ను వెంటనే ఏర్పాటుచేయాలని, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని కోరారు. వెంటనే ఈశాన్యరాష్ట్రంలో సుస్థిర శాంతి వాతావరణం ఏర్పడేటట్లు చర్యలు తీసుకోవాలని ఈమేరకు కేంద్రానికి ఆదేశాలు జారీచేయాలని కాంగ్రెస్ బృందం కోరింది. రాష్ట్రప్రభుత్వం కూడా పునరావాసశిబిరాలు ఏర్పాటుచేసి వారికి ఆరోగ్యవసతి కల్పించాలని, పారిశుధ్యం మెరుగుపరచాలని పార్టీరహితంగా మణిపూం ్రప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. మణిపూర్ ప్రభుత్వానికి రాజ్యాంగ పరంగా ఉన్న రక్షణను కొనసాగించాలని, వివిధ జాతుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు కృషిచేయాలని, చర్చలద్వారానే సమస్యకు పరిష్కారం చూపించాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు చేపట్టే చర్యలకు కాంగ్రెస్ పార్టీ నిరంతరంమ ద్దతిస్తుందని, మణిపూర్‌లో సాధారణపరిస్థితులు నెలకొనేందుకు ఎలాంటి కార్యాచరణకైనా మద్దతునిస్తుందన్నారు. ఖర్గేతోపాటు మాజీ ముఖ్యమంత్రి ఇబోబిసింగ్, కాంగ్రెస్‌నేత ముకుల్ వాస్నిక్, మాజీ డిప్యూటి సిఎం గైకాన్‌గం, పిసిసి అధ్యక్షుడు కీషమ్ మేఘచంద్రసింగ్‌లతోపాటు ఎఐసిసి మణిపూర్ ఇన్‌ఛార్జి భక్తచరణ్‌దాస్‌లు కూడా పాల్గొన్నారు. తర్వాత మీడియా సమావేశంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ విభజన రాజకీయాలవల్లనే ఈపరిస్థితులు దాపురించాయని విమర్శించారు. బిజెపి ఉద్దేశ్య పూర్వక విధివిధానాలే అశాంతికి కారణమన్నారు. గడచిన 22 ఏళ్లలో రెండోసారి మణిపూర్‌లో అల్లర్లుచోటుచేసుకున్నాయన్నారు. 2001లో వాజ్‌పేయి హాంలో ఒకసారి జరిగితే మళ్లీ 2023లో మోడీ హయాంలో ఉన్నకాలంలోనే ఘర్షణలు చెలరేగాయన్నారు. బిజెపి రాజకీయాలు, సిద్ధాంతాల వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మణిపూర్‌ను విభజించి చిచ్చుపెడుతోందని ఆరోపించారు. అనేకమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. వందలాదిఇళ్లు తగులబెట్టారని ఆరోపించారు. వేలాదిగా ప్రజలు శరణార్థులుగా ఇతర రాష్ట్రాలకువెళ్లిపోయారన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ బిజె పి డివైడ్ అండ్ రూల్ విధానమే ఈ ముప్పుకు కారణమని ఆయన అన్నారు. మిలిటెంట్‌గ్రూపుల వల్లనే 15 నెలలక్రితం బిజెపి భారీ మెజార్టీతో రాష్ట్రం లో గెలుపును సాధించిందని, ఎన్నికల్లో గెలుపు కోసం మిలిటెంట్లతో రాజీపడిందని రమేష్ ఎద్దేవా చేసారు.

## పశ్చిమ దేశాలను కాదని.. పుతిన్‌కు అండగా దక్షిణాఫ్రికా!

**మాస్కో, మే 30:** అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిసి) నుంచి అరెస్టు వారెంట్‌ను ఎదుర్కొంటున్న రష్యా అధ్యక్షుడు పుతిన్ విషయంలో దక్షిణాఫ్రికా కీలక నిర్ణయం తీసుకుంది. తన దేశంలో పుతిన్‌ను అరెస్టు చేయకుండా దౌత్యపరమైన రక్షణ ఇచ్చింది. ఈ యేడాది ఆగస్టులో జరగబోయే బ్రిక్స్ సదస్సుకు దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ క్రమంలో పుతిన్‌తో పాటు ఆ దేశ ప్రతినిధులకు ఈ రక్షణ కల్పించింది. గత యేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యను ప్రారంభించింది. ఆ దురాక్రమణపై అంతర్జాతీయంగా వ్యతిరేకత వ్యక్తమవుతూనే ఉంది. ఆ దాడిలో భాగంగా ఉక్రెయిన్‌లోని చిన్నారులను రష్యా అపహరించుకుపోయిందన్న ఆరోపణలపై మార్చిలో ఐసిసి అరెస్టు వారెంట్ జారీచేసింది. దీనిని అప్పట్లోనే రష్యా తోసిపుచ్చింది. ఐసిసి సభ్య దేశంగా పుతిన్ తమ దేశం వస్తే, దక్షిణాఫ్రికా అరెస్టు చేయాల్సి ఉంటుంది. అయితే దీనికి వ్యతిరేకంగా ఆ దేశం తాజా ప్రకటన విడుదల చేసింది. ఇదంతా సాధారణ ప్రక్రియలో భాగమని, తమ దేశంలో జరిగే అంతర్జాతీయ సమావేశాలకు ఈ తరహా నోటీసులు జా రీచేస్తుంటామని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. బ్రిక్స్‌లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా భాగం. ఈ యేడాది బ్రిక్స్ సదస్సులకు దక్షిణాఫ్రికా ఆతిథ్యం ఇస్తోంది. దీనిలో భాగంగా జూన్1-2 తేదీల్లో కేప్‌టౌన్‌లో బ్రిక్స్ మంత్రిత్వ స్థాయి సమావేశం జరగనుంది. ఆగస్టు 22-24 జొహాన్నెస్‌బర్గ్‌లో 15వ బ్రిక్స్ సదస్సు జరగనుంది. దీనికి పుతిన్ హాజరవుతారనే వార్తలు చర్చకు దారితీశాయి. ఐసిసి ఒప్పందంపై రష్యా సంతకం చేయలేదు. ఐసిసి సభ్య దేశాల్లో పుతిన్ పర్యటించనంతకాలం ఆయన్ను అరెస్టు కుదరదని ఇదివరకే నివేదికలు వెల్లడించాయి.




## మణిపూర్ అల్లర్లలో మృతుల కుటుంబాలకు
# రూ.10 లక్షల సాయం
### హింసాత్మక జిల్లాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి అమిత్‌షా

**ఇంఫాల్, మే 30:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్ అల్లర్లలో మృతిచెందిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం పది లక్షలరూపాయలు ఆర్థికసాయంయప్రకటించింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌సా హింసాత్మకంగా ఉన్న జిల్లాల్లో పర్యటించారు. చురచందాపూర్‌జిల్లాలో హోంమంత్రి పర్యటన సందర్భంగా అక్కడి గిరిజన మహిళలు నినాదాలుచేస్తూప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వమే తమ సమస్యకు పరిష్కారంచూపుతుందని పోస్టర్లను పట్టుకుని ప్రదర్శనచేసారు. ఆ తర్వాత ఇంఫాల్‌లో పలువురు గిరిజన నేతలనుకూడా కేంద్ర మంత్రి కలుసుకుని చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి బీరేంద్రసింగ్ ఇతర సీనియర్ అధికారులతో పరిస్థితిపై సమీక్షచేసారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పి సాధారణపరిస్థితులు ఏర్పడందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని హోంమంత్రికి హామీ ఇచ్చారని ఆశాఖప్రకటన విడుదలచేసింది. ముఖ్యమంత్రి సెక్రటేరియట్‌లో అనేక మంది ప్రనముఖులు, గిరిజన తెగలతో హోంమంత్రి చర్చలుజరిపారు. బిఎస్‌ఎన్‌ఎల్ సాయంతో టెలిఫోన్‌లైన్లు కూడా ఏర్పాటుచేసేందుకు కేంద్రం హామీ ఇచ్చింది. అటవీప్రాంతంలోని కుకీ గ్రామస్తులను ఖాళీచేయించడంతో ఈ వివాదం మొదలయింది. చినచిన్న అల్లర్లుగాసాగిన ఈ ఘర్షణలు రానురాను రాజకీయరంగుపులుముకుని మణిపూర్ మొత్తం అట్టుడికిపోయేలాచేసింది. మైతీకులస్తులు తమను ఎస్టీజాబితాలో చేర్చాలని, తమకు ఎస్టీహోదా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతకుముందు త్రివిధదళాల అధిపతి జనరల్ అనిల్‌చౌహాన్ ఈ ప్రాంతాన్ని సందర్శించారు. మణిపూర్‌లో అల్లర్లు సద్దుమణిగేందుకు కొంత సమయం పడుతుందని, రెండుతెగలమధ్య గర్షణ అని ఇదేమీ కల్లోలిత ప్రాంత మిలిటెన్సీకి సంబంధం లేదని స్పష్టంచేసారు. ఇది కేవలం శాంతిభద్రతల సమస్య మాత్రమేఅని రాష్ట్రప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్నట్లు చౌహాన్ తెలిపారు. వందలాది మంది ప్రాణాలు కాపాడేందుకు తమ సిబ్బంది అవిరళ కృషిచేసారని, ఈ సమస్యలన్నీ సద్దుమణిగేందుకు మరికొంత సమయం పడుతుందని చౌహాన్ వెల్లడించారు.

# శ్రీలంకకకు మరో ఏడాది వందకోట్ల డాలర్ల క్రెడిట్‌లైన్!



**కొలంబో, మే 30:** శ్రీలంకకకు మరో ఏడాది కాలానికిగాను వందకోట్ల డాలర్ల క్రెడిట్‌లైన్‌ను భారత్ పొడిగించింది. దేశంలో ఎదురవుతున్న ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేందుకు మందులు ఇతర నిత్యావసరాలను సరిపడేనిల్వచేసేందుకుగానను ఈ క్రెడిట్‌లైన్ ఉపకరిస్తుందని అంచనా. భారతీయ స్టేట్‌బ్యాంకు, ఎలంక ప్రభుత్వం మధ్యనే గత ఏడాది వందకోట్ల డాలర్ల రుణసౌకర్యాన్ని అందచేసారు. శ్రీలంకలో నెలకొన్న ఆర్థిక సంక్షోభపరిస్థితులను పరిగణనలోనికి తీసుకుని ఈ క్రెడిట్‌లైన్ సమకూరుస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. శ్రీలంకప్రజలపట్ల తమకున్న చిత్తశుద్ధిని భారత్‌మరోసారి రుజువుచేసిందని ఈ సవరణ ఒప్పందం ఆదేశ మంత్రి షేహాన్‌సేమా సమక్షంలోనే జరిగిందని శ్రీలంకలోని భారత హైకమిషన్ వెల్లడించింది. 2024 మార్చి వరకూ తొలుత జారీచేసిన క్రెడిట్‌లైన్ ఉన్నప్పటికీ ఈ సౌకర్యాన్ని మరో ఏడాదిపాటు పొడిగిస్తున్నట్లు భారత దౌత్యకార్యాలయం ప్రకటించింది. శ్రీలంక ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రత్యేక విజ్ఞప్తిమేరకు నాలుగు బిలియన్ డాలర్ల పరపతి సౌకర్యాన్ని గత ఏడాది అందించినట్లు భారత రాయభార కార్యాలయం ప్రకటించింది. అప్పటినుంచి కూడా ఈ రుణపరపతిని ఇంధన అత్యవసరకొనుగోళ్లు, మందులు, ఆహార ఉత్పత్తులు, పారిశ్రామిక ముడివనరులు కొనుగోలుకు వెచ్చింది. క్రెడిట్‌లైన్‌పరంగా గత ఏడాది వివిధ పర్యాయాలుగా మొత్తం 400 కోట్ల డాలర్లవరకూ అందించింది. నైబర్‌హుడ్‌ఫస్ట్ విధానంకింద శ్రీలంకను ఆదుకున్నట్లు ప్రకటించింది. 2022లతోనే శ్రీలంక అనూహ్యమైన ఆర్థికసంక్షోభం ఎదుర్కొంది. 1948లో బ్రిటన్‌నుంచి స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఎన్నడూలేనంతగా సంక్షోభం ఎదుర్కొంది. విదేశీ కరెన్సీ రిజర్వులు కిరిగిపోవడం, రాజకీయ తిరుగుబాటు సంభవించడంతో శక్తివంతమైన రాజపక్ష కుటుంబం ఉద్వాసనకు గురయింది. అలాగే గతంలో జపాన్‌నిధులతో తేలికపాటి రైలు రవాణా ప్రాజెక్టును రద్దుచేసింది. ఇపుడు ఆప్రాజెక్టునను పునరుద్ధరిస్తున్నట్లు శ్రీలంక వెల్లడించింది. అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది. విక్రమ్‌సింఘే జపాన్‌లో గతవారం పర్యటించారు. ఆనాటి అధ్యక్షుడు గోటబయ రాజపక్ష ఏకపక్షంగా 1.5 బిలియన్ డాలర్ల వ్యయంకాగల ఎల్లార్టీ ప్రాజెక్టును రద్దుచేసారు. అలాగే కొలంబో పోర్టు తూర్పు కంటైనర్ టెర్మినల్‌ప్రాజెక్టులనుకూడా 2021లో రద్దుచేసారు. జపాన్ ఎల్‌ఆర్‌టి ప్రాజెక్టుకు నిధులు అందించేందుకు ముందుకువచ్చింది. భారత్ శ్రీలంకలతోకలిసి ఇసిటి ప్రాజెక్టును కూడా చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే.

## మిస్ ఎల్జీబిటిక్యూ షోలో విజేత కిరీటం ధ్వంసం
### తన భార్యకు ఫస్ట్‌ప్రైజ్‌రాలేదని ఓ భర్త నిర్వాకం

**బ్రాసిలియా,మే30:** ఎల్జీబిటిక్యూల అందగత్తెల పోటీలో తన భార్యకు రెండో బహుమతి అందచేయడంపై ఆగ్రహించిన ఆయువతి భర్త ఏకంగా వేదికపైకి వచ్చి గేబ్యూటీ కిరీటాని లాక్కుని నేలకేసి కొట్టి ధ్వంసంచేసిన సంఘటనతో నిర్వాహకులు ఆశ్చర్యపోయారు. పోటీల్లో తన భార్యకు మొదటి బహుమతి రావాల్సి ఉందని, అయితే రెండో బహుమతి ఇచ్చారని అరుస్తూ వేదికపైకి వచ్చి ఆమె కిరీటాన్ని లాక్కుని నేలకేసికొట్టాడు. బ్రెజిల్‌లోజరిగిన ఎల్జీబిటిక్యూ బ్యూటీ ప్రదర్శనలో ఈ సంఘటన జరిగింది. మిస్‌గేమాటో గ్రాసో2023గా విజేతను ఆతనిభార్యకు కాకుండా మరొకరికి రావడమే ఇందుకుకారణం అయింది.
పోటీల్లో నాథాల్లీ బెకర్, ఇమ్మాన్యుయెల్లీ బెలినిలు మొదటి రెండుస్థానాల్లో నిలిచారు. అయితే ఈ పోటీలో బెలినిని విజేతగా ప్రకటించారు.

## సాక్షి హంతకుడిని పట్టించిన ఫోన్‌కాల్!



**న్యూఢిల్లీ, మే 30:** ఢిల్లీలో స్నేహితురాలిని నడిరోడ్డుపై 20 సార్లు పొడిచి చంపిన కేసులో హంతకుడు సాహిల్‌ను ఓ ఫోన్‌కాల్ పట్టించింది. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు. సాక్షిని హత్యచేసిన వెంటనే సాహిల్ ఫోన్ స్విచ్ఛాప్ చేశాడు. పోలీసుల నుంచి తప్పించుకొనేందుకు అతడు బులంద్‌షహర్‌లోని తన బంధువుల ఇంటికి వెళ్లాడు. ఇందుకోసం బస్సులో ప్రయాణించాడు. అక్కడి నుంచి తన తండ్రికి ఫోన్ చేశాడు. కానీ, పోలీసులు వెంటనే అతడి కాల్ ఆధారంగా లొకేషన్‌ను గుర్తించారు. ఇక సాక్షి పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ప్రకారం ఆమె పుర్రె భాగం పూర్తిగా పగిలిపోయినట్లు తేలింది. హంతకుడు తొలుత ఆమెపై కత్తితో దాడి చేశాడు. అనంతరం నిర్జీవంగా పడి ఉన్న ఆమె శరీరాన్ని ఒక సిమెంట్ దిమ్మతో పదే పదే కొట్టాడు. మృతురాలికి అతడితో మూడేళ్ల నుంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పోలీసు వర్గాలు వెల్లడించాయి. కానీ, ఆమె అతడి నుంచి విడిపోవాలనుకుంది. ఇదే విషయంలో వీరి మధ్య శనివారం గొడవ చోటు చేసుకొంది. ఈ క్రమంలో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేస్తారని బెదిరించినట్లు సమాచారం. మృతురాలి చేతిపై ప్రవీణ్' పేరిట ఓ టాటూ ఎప్పటి నుంచో ఉంది. దానిపై వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు దర్యాప్తులో తేలింది. మృతురాలు సాక్షి కుటుంబం జేజే కాలనీలో నివాసం ఉంటోంది. ఆమెకు ఓ తమ్ముడు కూడా ఉన్నాడు. 15 రోజుల నుంచి సాక్షి తన స్నేహితురాలు నీతు ఇంట్లోనే ఉంటోంది. నీతు భర్త వేరే పనిపై ఢిల్లీ బయటకు వెళ్లడంతో ఆమెకు తోడుగా ఉంటోంది. శనివారం నీతు కుమార్తె బర్త్‌డే పార్టీ ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఈ హత్య చోటు చేసుకొంది. హంతకుడు సాహిల్‌కు మద్యం, హుక్కా అలవాట్లు ఉన్నట్లు అతడి సోషల్ మీడియా ఖాతా ద్వారా గుర్తించారు. మిత్రులతో కలిసి హుక్కా తాగుతూ సిద్ధూమూ సేవాల పంజాబీ పాటలు వింటున్న విడియో ఒకటి అతడి ఇన్‌స్టాగ్రామ్‌లో ఉంది. దీనిని ఆరు వారాల క్రితం పోస్ట్ చేశాడు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 224, మృతులు ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,90,278

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మే30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటలో దేశవ్యాప్తంగా 224 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,90,278కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,53,908మంది కోలుకోగా 4503 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,867కి చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,199కి చేరగా, 80,20,361 మంది వరకు కోలుకున్నారు. 1,48,552 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,029కి చేరింది. అందులో 68,32,214మంది కోలుకున్నారు. 71,927మంది మరణించారు.
కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,309కి చేరింది. అందులో 40,47,837మంది కోలు కున్నారు. 40,355మంది మరణించారు.
తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,491కి చేరింది. అందులో 35,72,332మంది కోలు కున్నారు. 38,080మంది మరణించారు.

## పరిస్థితులు సద్దుమణిగేందుకు కొంత సమయం పడుతుంది: సిడిఎస్

**ఇంఫాల్, మే 30:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ హింసకు రెండు జాతుల మధ్య నెలకొన్న వైరమే కారణమని, దానికి వేర్పాటువాదంతో ఎటువంటి సంబంధం లేదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన మంగళవారం మాట్లాడుతూ, మణిపుర్‌లో పరిస్థితికి వేర్పాటువాదంతో సంబంధం లేదు. అది కేవలం రెండు జాతుల మధ్య ఘర్షణల ఫలితం. అది శాంతిభద్రతల సమస్య. మేము రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తున్నాం. మా విధులను సమర్థంగా నిర్వహించాం. పెద్ద సంఖ్యలో ప్రజల ప్రాణాలను కాపాడాం. మణిపుర్‌లో సమస్యలు తక్షణమే పరిష్కారం కావు. వాటికి కొంత సమయం పడుతుంది. అవి పూర్తిగా సద్దుమణుగుతాయని భావిస్తున్నాను అని పేర్కొన్నారు. మరోవైపు మణిపుర్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించేందుకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే రాష్ట్రానికి చేరుకొన్నారు. సోమవారం రాత్రి ఆయన ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్, మంత్రి వర్గంతో సమావేశం అయ్యారు. మంగళ, బుధవారాల్లో కూడా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రాష్ట్రంలో హింస చెలరేగిన చురాచాంద్‌పుర్‌లో పర్యటించనున్నారు. దీంతో పాటు కుకీ, మెయితీ వర్గాలతో ఆయన చర్చలు జరపనున్నారు. ఈ జాతుల మధ్య హింసలో మరణించిన వారికి రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కేంద్రం, మణిపుర్ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. దీంతో పాటు బాధిత కుటుంబాల్లో ఒకిరిక ఉద్యోగం కూడా ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. పరిహారం సొమ్ములో చెరి సగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించనున్నాయి.



## షిండే వర్గంనుంచి 22 మంది ఎమ్మెల్యేలు 9 మంది ఎంపిలు బయటకు!



**ముంబయి, మే 30:** మహారాష్ట్రలో మరోసారి రాజకీయ సంక్షోభం తప్పదా? షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారా? ఇదే అంశంపై గత కొద్ది రోజులుగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ వర్గం నేత కీలక వ్యాఖ్యలు చేశారు. ఏక్‌నాథ్ షిండే వర్గంలోని 22 మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని, త్వరలోనే వారంతా బయటకు వస్తారని శివసేన ఎంపి వినాయక్‌రౌత్ పేర్కొన్నారు. అతాగే 13 మంది ఎంపిల్లో 9 మంది తమతో సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన బాంబు పేల్చారు. షిండే సేనలోని ఎంపిలు కూడా తమ పనులు జరగడంలేదని, తమను ధిక్కరిస్తున్నారని కలత చెందారని రౌత్ అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలో భాగమైనప్పటికీ తమ పట్ల బిజెపి సవతి తల్లిగా వ్యవహరిస్తోందని షిండే గ్రూప్ ఎంపి గజానన్ కీర్తికర్ అసమ్మతి వ్యక్తం చేసిన కొద్ది రోజులకే రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మహారాష్ట్ర మంత్రి శంభురాజే దేశాయ్ 15 రోజుల కిందట ఉద్ధవ్ థాకరేకు ఒక సందేశం పంపిరని, వారు ఎలా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారనే దాని గురించి మాట్లాడారని రౌత్ చెప్పారు. కేవలం దేశాయ్ మాత్రమే కాదు తానాజీ సావంత్, గజానన్ కీర్తికర్ తమ అసంతృప్తివెళ్లగక్కారని గుర్తుచేశారు. షిండే సేన తన మిత్రపక్షమైన బిజెపి లోక్‌సభ ఎన్నికల ప్రణాళికపై కలవరపడుతోందని వ్యాఖ్యానించారు. అయితే దీనిపై స్పందించిన దేశాయ్ తాను ఉద్ధవ్‌కు ఎటువంటి మెసేజ్ పెట్టలేదన్నారు. రౌత్ తన ప్రకటనను ఉపసంహరించుకోకుంటే నేను చట్టపరంగా చర్యలు తీసుకుంటాను. పరువు నష్టం నోటీసులు పంపుతాను అని మంత్రి స్పష్టం చేశారు.

## మాస్కోపై డ్రోన్ల దాడి! - ఉక్రెయిన్‌పనే అంటున్న రష్యా



**న్యూఢిల్లీ, మే 30:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. రష్యా రాజ ధాని మాస్కోపై నేడు డ్రోన్ దాడులు జరి గాయి. ఈ విషయా న్ని రష్యా అధి కారులు ధృవీకరించారు. ఈ దాడుల్లో కొంత మంది స్వల్పంగా గాయపడ్డట్లు పేర్కొన్నారు. తమ గగనతల రక్షణ వ్యవస్థలు చాలా వరకు డ్రోన్లను కూల్చివేశామని తెలిపారు. ఈ దాడుల తర్వాత ఆ నగరంలోని అత్యవసర సేవల వ్యవస్థలు మొత్తాన్ని అప్రమత్తం చేశారు. ఈ దాడులపై మాస్కో ప్రాంత గవర్నర్ ఆంద్రీ మాట్లాడుతూ మాస్కో వైపుగా తరలివస్తున్న పలు డ్రోన్లను కూల్చివేశామని టెలిగ్రామ్ చానెల్‌లో పేర్కొన్నారు. ఈ డ్రోన్లను ఎక్కడి నుంచి ఎవరు ప్రయోగించారనే విషయం స్పష్టంగా తెలియలేదు. మాస్కో శివార్లలో కొన్ని డ్రోన్లను కూల్చేశారు. కొంతమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఉక్రెయిన్ ఈ ఉగ్ర దాడులకు కారణమని రష్యా ఆరోపించింది. దాడి కోసం ప్రయోగించిన 8 డ్రోన్లను కూల్చివేసినట్లు ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ దాడికి కారణమైన కుట్రదారులను గుర్తిస్తున్నామని పేర్కొంది. మాస్కోపై డ్రోన్ దాడులతో తమకు సంబంధం లేదని ఉక్రెయిన్ వెల్లడించింది. వాస్తవానికి దాడుల తీవ్రం కావడం చూసి సంతోషిస్తాం. కానీ వాటితోమాకు ఎటువంటి సంబంధం లేదు. ఉక్రెయిన్‌పై చేసిన దాడులకు రష్యా కర్మఫలం అనుభవించడం క్రమంగా పెరుగుతోంది అని ఉక్రెయిన్ అధ్యక్ష సలహాదారు మైఖెలోవ్ పొడల్యాక్ పేర్కొన్నారు. మాస్కో నగర నడిబొడ్డున, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా కీలక పరిపాలనా యంత్రాంగమంతా కార్యకలాపాలు నిర్వహించే క్రెమ్లిన్ భవనాలపై మే తొలివారంలో రెండు డ్రోన్లు దాడి చేవాయి. ఈ భవనాల్లో అధ్యక్ష కార్యాలయం, నివాసం కూడా ఉన్నాయి. అయితే లక్ష్యాలను ఢీకొట్టకముందే ఆ డ్రోన్లను కూల్చేశామని అప్పట్లో రష్యా ప్రకటించింది. పుతిన్‌ను హత్య చేసేందుకే వీటిని ఉక్రెయిన్ పంపిందని, ఇది ఉగ్రవాదచర్య అని పేర్కొంది. దాడి వీడియో దృశ్యాలు స్థానిక మాస్కో న్యూస్‌కు చెందిన టెలిగ్రామ్ ఛానల్‌లో కనిపించాయి.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు - 68.94 కోట్లమందికి వైరస్ 68.84 లక్షలమంది మృతి

**జెనీవా, మే 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నచిన్న దేశాల్లో పలు రకాల ఇన్‌ఫ్లుయేంజా వైరస్‌లు కూడా ఇందుకు తోడవుతుండటంతో ప్రపంచ వ్యాప్తంగా కేసులు పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.84 లక్షలమందిచనిపోయారు. మరో 38,112 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.93 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.61 లక్షలమంది చనిపోయారు. మరో 5786 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.33 లక్షలమందిచనిపోయారు. మరో 6209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.26 కోట్లకుపైగా నమోదు కాగా మరో 24.78 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.74 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షల మంది చనిపోయారు. మరో 15,347 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో ం. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,85 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోప ్రాటం చేస్తున్నారు. ఆఫ్రికాలో 1.28 కోట్లమంది లో బాధితులో 2,58,767 మందిచనపిఓయారు.

31-05Pg6exHMNWJQE:Layout 1 5/31/23 12:48 AM Page 1



# రాష్ట్రంలో తిరిగే పలు వేసవి రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, మే 30 ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌ముగింపు దక సేవల్లలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో నడుస్తున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు గడువును పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-తిరుపతి-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :**

.ప్రతి గురువారం కాచిగూడ నుంచి బయల్దేరే నెంబర్07061 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్01 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07062 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 02వ తేది వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో షాద్‌నగర్, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, తాడిపత్రి, కడప, రాజంపేట, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కాకినాడ-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :**

ప్రతి శనివారం కాచిగూడ నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07417 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 03 వరకు పొడిగించగా, ప్రతి ఆదివారం కాకినాడ టౌన్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07418 వీక్లీప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 04 వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



# జూన్2 నుంచి సైబర్ నెట్ ద్వారా ఫస్ట్‌డే, ఫస్ట్ షో కాన్సెప్ట్‌తో సినిమా ప్రదర్శన

### - సైబర్‌నెట్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి

**విజయవాడ, మే30, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒక సినిమా రిలీజ్ అయిన రోజునే ఫైబర్‌నెట్‌లో తిలకించే అవకాశముంటుందని ఆ సంస్థ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి తెలిపారు. ఫస్ట్‌డే, ఫస్ట్‌డే షో కాన్సెప్ట్‌తో సినిమా ప్రదర్శన సదుపాయాన్ని తీసుకుని ఆనున్నట్లు గౌతమ్ రెడ్డి తెలిపారు.ఒక సారి సబ్ స్క్రైబ్ చేసుకుంటే 24 గంటలు పాటు సినిమా చూసే అవకాశం కల్పించినట్లు తెలిపారు.ఏపీ ఫైబర్ నెట్‌ను ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నదే తమ సంస్థ లక్ష్యమన్నారు.ఇందుకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారన్నారు.జూన్2న విశాఖలో ఫస్ట్‌డే,ఫస్ట్ షో కాన్సెప్ట్ లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. నిర్మాతల మండలి, నటీనటుల సమక్షంలో కాన్సెప్ట్‌ను ప్రారంభిస్తామన్నారు. 55వేల కిలో మీటర్ల మేర ఓఎఫ్‌సీ కేబుల్ వేయాలన్నదు తమ లక్ష్యంగా చెప్పారు.37వల కిలో మీటర్లు ఓఫ్‌సి కేబుల్ వేసామన్నారు.7600పైగా గ్రామ పంచాయ తీలకు చేరువయ్యామన్నారు. పాఠశాలలకు నెట్ అందించడంలో ప్రథమ భాగంలో ఉన్నామ న్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకెలకు కనెక్టివిటీ కలిగి ఉన్నామన్నారు.5 కంపెనీలతో సెటాఫ్ బాక్స్‌లు తయారు చేయిస్తున్నా మన్నారు. సెటాఫ్ బాక్స్‌ల కొరతను అధిగమిస్తా మన్నారు.

# పిడుగు పడి ఒకరు మృతి

**బల్లికురవ, మే 30, ప్రభాతవార్త** బల్లికురవ-మార్టూరు రహదారిలో మంగళవారం సాయంత్రం పిడుగు పడి ఒకరు మృతి చెందగా, మరోకరు గాయాల పాల య్యారు. మార్టూరు జనార్దన్ కాలనీకి చెందిన అక్కయ్యస్వామి (55) ఈ ప్రమాదంలో మరణించాడు. అక్కయ్య స్వామి అమ్మవారి గుడుల్లో పూజాది కార్యక్రమాలు నిర్వహించడంలో పేరొందాడు. బల్లికురవ, మార్టూరు మండలాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని తెలుస్తోంది. ఈ క్రమంలో భాగంగానే బల్లికురవ నుండి మార్టూరు వెళ్తున్న క్రమంలో నక్కబొక్కలపాడు సమీపంలో ఈదురు గాయాలు, ఉరుములతో కూడిన వర్షం కారణంగా పిడుగు పడటంతో తన ద్విచక్రవాహనంపై నుండి కిందపడి మృతి చెందాడు. అతనికి సహాయకుడిగా ఉన్న మరో వ్యక్తి గాయాల పాలయ్యాడు. సమాచారం అందుకున్న ఎస్సై వేమన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ప్రాణాలు హరిస్తున్న కెమికల్ ఫ్యాక్టరీలను తరలించాలి

**జగ్గయ్యపేట, మే 30, ప్రభాతవార్త** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కెమికల్ కర్మాగారాలను తరలించి ప్రజల జీవనప్రమాణాలను కాపాడాలని జిల్లా సిపిఎం కార్యదర్శి డివి కృష్ణ డిమాండ్‌చేశారు. మంగళవారం జగ్గయ్యపేటలో ప్రజా సంఘాలు, విద్యార్థులు, సిపిఎం కార్యకర్తలతో కాలుష్య నివారణ కోరుతూ ర్యాలీ నిర్వహించి రెవిన్యూ అధికారుల ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. మండల, పట్టణ సిపిఎం కార్యదర్శి, ఐద్వా రాష్ట్ర నాయకురాలు సోమోజు నాగమణి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమాలకు ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి డివి కృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రజావాణిని ఎలుగెత్తి చాటారు. మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామ సమీపంలోగల గ్రీన్‌టెక్ ఫ్యాక ్టరీని, ఆటోనగర్‌లో కాలుష్యాన్ని భూగర్భంలోకి, ఆకాశంలోకి చిమ్ముతున్న ఫార్మా ఫ్యాక్టరీలను ఇక్కడి నుండి తరలింపజేయాలని కృష్ణ డిమాండ్‌చేవారు. ఇప్పటికే సిమెంట్ పరిశ్రమల కారణంగా వ్యాపిస్తున్న ధూళి కాలుష్యంతో ఈప్రాంతవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతుంటే ఇప్పుడు అనుమతులు కూడా లేని కెమికల్ ఫ్యాక్టరీలు యధేచ్ఛగా ఉత్పత్తులు చేయటం దుస్సాహసమని ధ్వజమెత్తారు. ప్రజాభిప్రాయ సేకరణ కూడా లేకుండా ఫ్యాక్టరీలు ఎలా పెడుతున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాగా కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, సిపిఎం నాయకులు కాకనబోయిన లింగారావు, కోట కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కోట రవికుమార్, షేక్ గౌస్‌మియా, ఎస్ రామనాధం, రావెళ్ళ శేషు, దంతాల రాజేశ్వరి, కె వెంకటేశ్వర్లు, షేక్ బడేమియా, ఎలకమ్మ, చల్లా శ్రీను, కోలాట శిక్షకులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కాలుష్య సమస్యలపై రెవిన్యూ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కార్యదర్శి డివి కృష్ణ, నాగమణ, నేతలు, విద్యార్థులు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం





**మార్కాపురం, మే 30, ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. ఈ ఘటనలో పెద్దారవీడు సమీపంలోని అంకాలమ్మ దేవాలయం మూల మలుపు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. విద్యార్థులు ఇద్దరూ మోటారు సైకిల్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మండల కేంద్రమైన పెద్దారవీడు గ్రామానికి చెందిన లక్కాకుల రజనీకాంత్ (14), కాయకాకుల అనేష్(14) ఇద్దరూ స్నేహితులు లక్కాకుల రజనీకాంత్ మార్కాపురం పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నారు. కాయకాకుల అనేష్ పెద్దారవీడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరి నివాసాలు పెద్దారవీడులో ఒకే వీధిలో ఉన్నందున చిన్ననాటి నుంచి మంచి స్నేహంగా మెలిగేవారు. లక్కాకుల రజనీకాంత్ అవ్వ, తాతల స్వగ్రామం ఇదే మండలంలోని రామాయపాలెం కాగా.. అక్కడ నుంచి బియ్యం తీసుకువచ్చేందుకు పెద్దారవీడు నుంచి మోటారు సైకిల్‌పై కాయకాకుల అనేష్‌తో ఉదయం వెళ్లడంజరిగింది. రామాయపాలెం నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. పెద్దారవీడు సమీపంలోని అంకాలమ్మ దేవస్థానం సమీపంలో గల మూల మలుపు వద్దకు రాగానే లారీ ఎదురు పడింది. మలుపు కావడంతో మోటారు సైకిల్‌ను కంట్రోల్ చేసుకోలేకపోయారు.

# హిందూపురం ఎమ్మెల్యే టికెట్ ఇక్బాల్‌కే ఇవ్వాలి

### - జగన్‌ను కోరిన ముతావలీలు - రసకందాయంలో హిందూపురం రాజకీయం

**హిందూపురం, మే 30 ప్రభాతవార్త** హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయం రసకందాయంగా మారింది. ఎమ్మెల్యే టికెట్ కోసం నాలుగు స్తంభాల ఆట తరహాలో రాజకీయం నడుస్తుండగా కొద్దిరోజులు క్రితం ఇద్దరు నాయకులను సిఎం పిలిచి ఎమ్మెల్యే టికెట్ అవకాశం వుండదని వేరే రూపంలో న్యాయం చేస్తామని హామి ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో టికెట్ ముస్లింమైనార్టీలకు కేటాయించాలన్న డిమాండ్‌తో ఆ సామాజికవర్గం వారు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి డిమాండ్ చేయడంతో వైసిపి రాజకీయం ఆసక్తికరంగా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే టికెట్‌ను ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్‌కే కేటాయించాలని స్థానిక జామియా మసీదు ముతవల్లిలు, ముస్లింమత పెద్దలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఆల్‌హిలాల్ మైదానంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జామియామసీదు కమిటీ ముతవల్లి నూరుల్లాఖాన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కలీముల్లా, తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కొద్దిరోజులుగా జరుగుతున్న ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే టికెట్ ఇక్బాల్‌కు కాకుండా వేరే వారికి ఇస్తారని వినిపిసో ్తందని అందుకే తాము ఈ ప్రెస్‌మీట్ పెట్టి సిఎంను కోరుతున్నామన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలింగ్‌కు 20 రోజుల ముందు హడావుడిగా మహమ్మద్‌ఇక్బాల్‌కు జగన్ టికెట్ ఇచ్చారని అంత తక్కువ సమయంలో హిందూపురంలోని ముస్లింలు, ఇతరులతో సత్‌సంబంధాల ఏర్పాటు చేసుకునేందుకు సమయం సరిపోనందున ఆ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఇక్బాల్ ఓటమి చెందారన్నారు. అయితే ఆ తరువాత నాలుగేళ్లుగా నియోజకవర్గంలో ఆయన కష్టపడి పనిచేస్తున్నారన్నారు. హిందూపురం టికెట్ ముస్లింలకేనని గతంలో జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఈసారి కూడా ఇక్బాల్‌కు టికెట్ ఇస్తారన్న నమ్మకం వుందన్నారు. ఒకవేళ అభ్యర్థిని మార్చి ఇతరులకు ఇస్తే ముస్లింలంతా సమావేశమై తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మన్సూర్‌ఖాన్ తదితరులు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఇక్బాల్‌కు టికెట్ ఇస్తే మంచి మెజార్టీతో గెలిపించు కుంటామని ఐక్యంగా గెలుపుకు ముస్లింలు, వైసిపి కార్యకర్తలు పనిచేస్తారన్నారు. గ్రూపు రాజకీయాలు హిందూపురంలో ఎక్కువగా వున్నది తెలిసిందేనని అయితే ఎమ్మెల్యే టికెట్ విషయంలో మరోమారు ఇక్బాల్‌కు ఇవ్వడం వల్ల వైసిపి గెలిచి తీరుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు రోషన్‌అలి, అయూబ్, నాయకులు ఆర్‌కె ఖలీల్, బాబా, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ముతవల్లిలు

# దిగ్విజయంగా జగన్మోహనరెడ్డి నాలుగేళ్ల సుపరిపాలన

**జగ్గయ్యపేట, మే 30, ప్రభాతవార్త :** ప్రజల కష్టనష్టాల గురించి అధ్యయనంచేసి, కష్టకాలంలో కూడా ప్రజల సంక్షేమానికి పెద్దపీటవేసి సుపరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సుపరిపాలన జనరంజకంగా నాలుగేండ్లు పూర్తిచేసుకుందని పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేండ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళవారం ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సూచనలతో వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాలర్పించారు. యువజన నేత సామినేని వెంకటదుర్గాప్రసాద్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పార్టీ కార్యాలయం వద్ద డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. 175 అసెంబ్లీ సీట్లకు ఏకంగా 151 సీట్లు సాధించి 2019 మే 30వ తేదీన సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన జగన్మోహనరెడ్డి లోక్‌సభ స్థానాల్లో కూడా 25కు 22 కైవశంచేసుకుని చరిత్ర సృష్టించారని నాయకులు అభినందించారు. రాష్ట్ర ఆదాయం పడిపోయినా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ, ప్రజలకిచ్చిన హామీలను ఇప్పటికే 90 శాతం పూర్తిచేశారని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో టిడిపి ఎన్నికల మ్యానిఫెస్టోలో 600లకు పైగా హామీలు ఇచ్చి ఏఒక్కటీ చంద్రబాబు నెరవేర్చలేదన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి ఇప్పటికే ఇచ్చిన హామీల్లో 98.4 శాతం నెరవేర్చారన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపిని తిరిగి ఎన్నుకోవాలని, నియోజకవర్గంలో సామినేని ఉదయభానును, రాష్ట్రంలో వైఎస్ జగన్మోహనరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంధ్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, యార్డు ఉపాధ్యక్షులు మానేపల్లి నాగబ్రహ్మం, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, విజయవాడ శ్రీదుర్గమ్మ ఆలయ ట్రస్టీ నంబూరి రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల,పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు నేతలు శంకుస్థాపనలుచేశారు.



వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యాలయం వద్ద వేడుకగా కేక్‌కట్‌చేస్తున్న పార్టీ యువజన నేత సామినేని వెంకటదుర్గాప్రసాద్, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

# మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కాన్వాయికి త్రిబుల్ ఆర్ భూబాధితుల బ్రేక్

- భూబాధితులు, పోలీసులకు మధ్య తోపులాట.. ఉద్రిక్తత
- ఆందోళనకారుల్ని అరెస్టుచేసి తుర్కపల్లి పోలీసుస్టేషన్‌కు తరలింపు
- కలెక్టరేట్ ముందు గడ్డి దగ్ధం.. రాస్తారోకో చేసిన రైతులు

**భువనగిరి, ప్రభాతవార్త:** త్రిబుల్ ఆర్ రోడ్డు బాధిత రైతులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి కాన్వాయిని అడ్డుకొని తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఊహించని విధంగా పోలీసుల కళ్లు కప్పి మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకోవడంతో మంత్రితో సహ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కంగుతిన్నారు. ఈ నేపథ్యంలో తీవ్ర అసహనానికి గురైన మంత్రి పోలీస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులు తేరుకొని ఆందోళన కారులను చెదరగొట్టి భూ బాధితుల సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకుడు తంగేళ్లపల్లి రవికమార్ బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, రైతు సంఘాల నాయకులు, ఇతర ఆందోళన కారులను అరెస్ట్ చేసి, డిసిఎం వ్యాన్‌లో తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అరెస్టులకు నిరసనగా రైతులు కలెక్టరేట్ కార్యాలయం ముందు గడ్డిని దగ్ధం చేసి హైదారాబద్ వరంగల్ హైవేపై ధర్నా రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు 21 రోజులపాటు జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలపై మంగళవారం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేల కలెక్టర్ల, అధికారుల సన్నాహ సమావేశానికి ముఖ్యఅతిధిగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి విచ్చేశారు. సుదీర్ఘంగా ఐదు గంటలపాటు ఉత్సవాలు నిర్వహణపై ప్రజాప్రతినిధులతో, అధికారులతో చర్చించారు. సాయంత్రం తిరిగి మంత్రి ఎమ్మెల్యేలతో కలిసి తన కాన్వాయ్‌లో బయలుదేరారుతుండగా అప్పటికే గత రెండు రోజుల నుండి త్రిబుల్ రోడ్ బాధితుల సంఘం ఆధ్వర్యంలో రైతులు 48 గంటల రిలే నిరాహార దీక్షలు కలెక్టరేట్ కార్యాలయం ముందు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రిని కలిసి తమ సమస్యలు విన్నవించుకోవాలని బాధితుల సంఘం పోలీసులను త్వరగా వారందుకు నిరాకరించారు. ఏ విధంగానైనా మంత్రిని అడ్డుకోవాలని, సమస్యను ఆయన దృష్టికి తీసుకురావాలని, 200 మంది రైతులు నినాదాలు చేసుకుంటూ కలెక్టరేట్ ప్రధాన గేటు వద్దకు చేరుకున్నారు. పోలీసులు ముందస్తుగా గేటు మూసి వేయడంతో రైతులంతా అక్కడనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పోలీసులతో వాగ్వాదానికి దిగగా ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జరుగుతుండగానే పోలీసులు మంత్రి కాన్వాయ్‌ని ఎమ్మెల్యేల కారులను, కలెక్టర్ బంగ్లాకు వెళ్లే రెండవ గేటు ద్వారా దారి మళ్లించారు. ఈ విషయాన్ని ముందే పసిగట్టి ఆందోళన కారులు అటువైపు పరిగెత్తి మంత్రి కాన్వాయి మీద పడి ఆడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యేల, అధికారుల కార్లు ఎక్కడెక్కడ ఆగిపోయాయి. పోలీసులు ఆందోళనకారులను చదరగొట్టి మంత్రి కాన్వాయిని ఎమ్మెల్యేల కార్లను పంపించారు. రోడ్డు మీద దొరికిన వారిని దొరికినట్లుగా అరెస్టు ు చేశారు.



మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కాన్వాయికి అడ్డంగా రోడ్డుపై బైఠాయించిన భూబాధితులు

# దోచుకోవడానికి దొంగల్లా వస్తున్న విపక్ష నేతలు

### కాంగ్రెస్, బిజెపి వస్తే సంక్షేమ పథకాలు అంతే

### షాద్‌నగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**షాద్‌నగర్, మే 30, ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచే స్థాయిలో అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే... అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ ప్రతిపక్షా నాయకులు దొంగల్లా రాష్ట్రంపై పడి దోచుకెళ్లాదానికి వస్తున్నారని, వారిని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో 1.70 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురాభివాణిదేవి హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ... ఎన్నో ఉద్యమాలు ఎన్నో పోరాటాలు, ఎంతో మంది ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలనలో రాష్ట్రం అభివృద్ధివైపు దూసుకుపోతుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు దేశాన్ని, రాష్ట్రాన్ని దివాలా తీసేలా పాలనలు చేసిన పార్టీలు ఈ రెండే అని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తీరును దుయ్యబట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాలను కేంద్ర ప్రభుత్వం నిలువున ముంచిందని, సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రం వాటి లెక్క చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**షాద్‌నగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి ఆమోఘం**

షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి మీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కృషి ఎలకట్టలేమని, సిఎం కేసీఆర్‌తో నియోజకవర్గ అభివృద్ధి కోసం కొట్లాడి మరీ నిధులు తెచ్చుకుంటారని ఆయన ప్రశంసించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అంజన్న అంటే ఎంతో ఇష్టమని, ఆయన ఏదీ అడిగిన ముఖ్య మంత్రి కాదన్నారు. షాద్‌నగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు. మొదటగా రూ.15 కోట్ల నిధులతో కేశంపేట రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం పాత జాతీయ రహదారి విస్తరణ రెండో భాగానికి రూ.45కోట్లతో శంకుస్థాపన, నూతనంగా ముస్తాబైన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.95కోట్లతో చటాన్‌పల్లి రోడ్డులోని రైల్వే ఫ్లైఓవర్ పనులకు శంకుస్థాపనలు, ఎమ్మార్వో కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన ప్రయా ణికుల విడిది భవనం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాను ప్రారంభించారు.

# ఢిల్లీకి చేరిన ఎమ్మెల్యే దుర్గం చెన్నయ్య వివాదం

### జంతర్ మంతర్ వద్ద శేజల్ నిరసన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 30:** బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య,అరిజిన్ డెయిరీ నిర్వాహకుల మధ్య తలెత్తిన వివాదం దేశ రాజధాని ఢిల్లీకి చేరింది. లైంగిక వేధింపులకు పాల్పడిన దుర్గం చిన్నయ్యపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ డెయిరీ సీఈవో ఆదినారాయణ, సీఎవో శేజల్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు దిగారు. దీనిలో భాగంగా ఫ్లెక్సీని ప్రదర్శించారు. తనపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై జాతీయ కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిసి పిర్యాదు చేసినట్లు శేజల్ తెలిపారు. దుర్గం చిన్నయ్య వల్ల తమ కంపెనీలో ఉన్న వాళ్లంతా రోడ్డున పడ్డారని బాధితురాలు శేజల్ ఆరోపించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే తమను లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని అంబేద్కర్ విగ్రహాన్ని వినతి పత్రం అందజేశారు. తాము బెయిల్‌పై బయటకు వచ్చినా బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసులకు పిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని శేజల్ పేర్కొన్నారు. దీనిపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. తొలుత ఆయనను తమ కంపెనీ బ్రాంచ్ ఓపెనింగ్‌కు పిలిచామన్నారు.అయితే తమ కంపెనీలో షేర్ అడిగారని,అలా అయితేనే ఇక్కడ బ్రాంచ్ పెట్టేందుకు చాన్స్ ఇస్తానని అన్నారని శేజల్ ఆరోపించారు.

# సికిందరాబాద్ నగల దుకాణం లూటీపై వీడిన మిస్టరీ

- ఐటి అధికారుల ముసుగులో వచ్చి దోపిడీదారుల్లో నలుగురి అరెస్టు.. 573 గ్రాముల బంగారం జప్తు



సికిందరదాబాద్ నగల దుకాణంలో లూటీలో పట్టుబడిన నగలను మీడియాకు చూపుతున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు, మహంకాళి ఎసిపి రమేష్ తదితరులు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** సికిందరాబాద్‌లోని పాట్ మార్కెట్‌లో ఐటి అధికారుల ముసుగులో సిద్ధి వినాయక అనే నగల దుకాణంలో లూటీకి పాల్పడ్డ నేరగా ళ్లలో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం పది మంది నేరగాళ్లు ఈ లూటీలో పాల్గొనగా ఇందులో నలుగురిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 573 గ్రా ముల నగలను జప్తు చేశారు. అక్షయ్ కుమార్ నటించిన హిందీ సినిమా స్పెషల్ 26, తమిళ నటుడు సూర్య నటించిన సినిమా గ్యాంగ్‌లను అనుసరించిన నేరగాళ్లు ఈ లూటీకి పాల్ప డినట్లు పోలీసులు తేల్చారు. దీనికి సంబంధించిన వివ రాలను సిటీ కొత్వాల్ ఆనంద్ మంగళ ావారం మీడియాకు వెల్లడించారు. సికింద్రాబాద్‌లోని పాట్ మార్కెట్‌లో గల సిద్ధి వినాయక నగల దుకాణంలో ఈ నెల 27వ తేదీన ఉదయం 11.30 గంటలకు ఐదుగురు వ్యక్తులు ఉన్నపళంగా వచ్చి తాము ఐటి అధికారులమ ని చెబుతూ తమ వద్ద వున్న నకిలీ గుర్తింపు కార్డులు చూపి, సిబ్బందిని బెదరగొట్టి వారి సెల్‌ఫోన్లను లాక్కుని, అందరిని ఒక గదితో బంధించి, నగల కొనుగోలులో గో ల్‌మాల్ జరిగిందని చెబుతూ 1700 గ్రాముల బరువున్న 17 బంగారు బిస్కట్లను దోచుకోవడం తెలిసిందే. దీనిపై దుకాణం మేనేజర్ ఫిర్యాదు చేయగా మార్కెట్ పో లీసులు కేసు నమోదు చేసు కుని విచారణ చేబ ట్టగా సంచలన నిజాలు వెలుగు చూశాయి. ఐటి అధికారుల ముసుగులో వచ్చిన వారు బందిపోటు దొంగలుగా తేలింది. వీ రంతా మహారాష్ట్ర, కర్నాటక, గోవాకు చెందిన వారుగా తేలింది. పక్కా పథకం ప్రకారం పది మంది సభ్యులు గల ముఠా కొన్ని రోజుల ముందే హైదరాబాద్‌కు వచ్చి లాడ్జిలో బసచేసి వ్యూహాత్మకంగా నగల దుకాణంలో లూటీకి పాల్పడినట్లు గుర్తించారు. ఈ నేరానికి పాల్పడ్డ నేరగాళ్లు లాడ్జిలో తమ వివరాలు తెలియకుండా ఆధార్ కార్డులను లాడ్జి నిర్వాహకులకు వాట్సాప్ ద్వారా పంపి వెంటనే వాటిని డిలీట్ చేశారు. దీంతో పాటు తప్పుడు వివరాలు ఇచ్చారు. అయితే దీనిపై రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్, శాంతి భద్రతల పోలీసులు భిన్న కోణాల్లో విచారించారు. సిసి కెమెరాలలోని ఫుటేజీలను పరిశీలించి సాంకేతికంగా వున్న ఆధారాలను పరిగణలోకి తీసు కుని ముందుకు సాగగా ముఠా గుట్టు రట్టయ్యింది. ఈ ముఠాలో పది మంది నేరగాళ్లు వుండగా ఇందులో జకీర్ ఘనీ అతర్ (35) (ఇతను మహారాష్ట్రకు చెందిన వా డు. చిక్కడపల్లిలో వుం టూ నేరం జరిగిన దుకా ణంలో పనిచేస్తు న్నాడు) లూటీలో కీలక పాత్ర వహించాడు. ఈ ముఠాకు మహారాష్ట్రలోని సంగ్లీకి చెందిన రహమాన్ గ ఫూర్ అతర్ (30), నాయ కుడు కాగా అతని బంధువైన జకీర్ ఘని, మహారాష్ట్ర సంగ్లికి చెందిన ప్రవీణ్ యాదవ్ (32), సంగ్లి నివాసి ఆకాష్ అరుణ్ (31)లు కీలకంగా వ్యవహరించారు.

## జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు

ఇచ్ఛాపురం, మే 30, ప్రభాతవార్త




స్థానిక వైఎస్సార్ కళ్యాణ మండపం ఆవరణలో జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు జరిగాయి. మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, సిఐ ఆర్.ఈశ్వరప్రసాద్‌లు ఈ పోటీలను ప్రారంభించారు. శ్రీకాకుళం, నరసన్న పేట, టెక్కలి సోంపేట, ఇచ్ఛాపురం నుంచి 110 మంది పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కమిషనర్ ఎన్.రమేష్, బి.కృష్ణయ్య, కాళ్ల దిలీప్‌యాదవ్, పిలక విజయ భాస్కర్‌రెడ్డి, ఎల్‌సిరావు, చరణ్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్లు వేగవంతం చేయాలి

ఇచ్ఛాపురం, మే 30, ప్రభాతవార్త



జగనన్న ఇళ్లు నిర్మాణం వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. ఈ మేరకు ఆర్‌పిలకు సమావేశం నిర్వహించారు. హౌసింగ్ అధికారులతో చర్చించి బిల్లు పెట్టిన వారం రోజుల్లోనే లబ్ధిదారుల ఖాతాలో బిల్లులు పడుతున్నాయని చెప్పారు. గతంలో సాంకేతిక కారణాలను అధిగమించామని, ఉచితంగా ఇంటి కరెంట్ మీటరు ఇస్తున్నట్లు చెప్పారు. వెంటనే లబ్ధిదారులకు అవగాహన కల్పించి వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, హౌసింగ్ ఎఇ ప్రసాద్, సర్వేయర్ తవిటినాయుడు, ఎలక్ట్రికల్ ఎఇ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్డేపల్లి రాజగోపాలరావు శత జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, మే 30, ప్రభాతవార్త



దివంగత మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి వేడుకలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎంపీపీ బోర పుష్ప పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ కె.రామారావు, కారంగి మోహనరావు, బలివాడ ప్రకాష్ పట్నా యక్, బాకి లక్ష్మినారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి సాధించాలి : రాష్ట్ర మంత్రి అప్పలరాజు

పలాస, మే 30, ప్రభాతవార్త



మహిళలు ప్రభుత్వ ఇస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించేలా కృషి చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస నియోజకవర్గంలోని మందస వైటీసీలో సీతంపేట ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైటీసీలో ఇచ్చిన శిక్షణను ఉపయోగించి, ప్రభుత్వం ఇచ్చిన కుట్టుమిషన్ల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని అన్నారు. శిక్షణ పొందిన మహిళలు ఒక్కొక్కరుగా కాకుండా ముగ్గురు, నలుగురు కలిసి ఒక యూనిట్‌గా స్థాపించి పని చేస్తే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం కావాలన్నా చేయ దానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అదే విధంగా టైలరింగ్‌తో పాటు ఎంబ్రాయిడరీ కూడా నేర్చుకోవాలని అన్నారు. దానికి సంబంధించిన మిషన్ల కోసం కూడా దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం నుంచి సహాయం చేస్తామని అభ్యర్థులకు సూచించారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన ఈ కుట్టుమిషన్లను వినియోగించుకుని కష్టపడి పని చేయాలని సూచించారు. ఐటిడిఎ పీఓ కల్పకుమారి మాట్లాడుతూ సీతంపేట ఐటిడిఎ ద్వారా మందస వైటీసీలో 35 మంది మహిళలకు శిక్షణ అందించామని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 35 మంది మహిళలకు కుట్టుమిషన్లు అందజేశామని అన్నారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్, సీతంపేట ఐటిడిఎ నిధుల సహకారంతో 90 శాతం సబ్సిడీతో వీటిని అందజేసినట్లు తెలిపారు. మహిళలు అందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. ఐటిడిఎ నుంచి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మందస జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, ఎంపీపీ డొంకర దానయ్య, ఉప ఎంపీపీ సీర ప్రసాద్, ఉప ఎంపీపీ 2 ఆదినారాయణ, కుంటికోట ఎంపీటీసీ మాధవరావు, సర్పంచ్ వైకుంఠరావు, వీజీపురం సర్పంచ్ గోపాలకృష్ణ, ఐటిడిఎ ఏపీఓ రోసిరెడ్డి, సెక్షన్ అసిస్టెంట్ నాగరాజు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డికపేటలో వైఎస్సార్ కంటి వెలుగు

నరసన్నపేట, మే 30, ప్రభాతవార్త



మండలం దూకులపాడు సచివాలయ పరిధిలోని రెడ్డికపేట గ్రామంలో సోమవారం డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు స్క్రీనింగ్ పరీక్షలు కార్యక్రమం నిర్వహించారు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఆధ్వర్యంలో రోగులకు నేత్ర పరీక్షలు చేశారు. అర్హులైన వారికి కంటి అద్దాలకు సిఫార్సు చేయగా కేటరాక్ట్ ఉన్న వారికి శస్త్రచికిత్సలకు పంపిస్తామని వైద్యసిబ్బంది తెలిపారు. సచివాలయ ఎఎన్ఎం ఎం.రాజులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మినేనిపై కూన ఫిర్యాదు

ఆముదాలవలస, మే 30, ప్రభాతవార్త



జెడ్‌ప్లస్ సెక్యూరిటీ చంద్రబాబుకు తీసేయండి... ఫినిష్ అయిపోతాడు అంటూ స్పీకర్ తమ్మినేని సీతారాం సోమవారం చేసిన వ్యాఖ్యలపై టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ స్థానిక పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఐపీసీ 355, 506, 511 ప్రకారం ఆయనపై కేసు నమోదు చేయాలని కోరారు. తమ అధ్యక్షుడిపై భౌతికదాడులు చేయడానికి వీలుగు జెడ్‌ప్లస్ సెక్యూరిటీని తొలగించాలని కేంద్రానికి స్పీకర్ లేఖ రాస్తానంటున్నారని, దీని వల్ల చంద్రబాబు ముప్పు ఉందని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంతకు ముందు కూడా రెండుసార్లు చంద్రబాబుపై దాడులకు ప్రయత్నించడం చూస్తుంటే తమ అనుమానాలు నిజం కాబోతున్నాయనిపిస్తుందని, దీనిపై కేసు నమోదు చేయాలని కూన రవికుమార్ కోరారు. రవి వెంట టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున స్టేషన్‌కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, బోర గోవిందరావు, బోయిన బాల, హనుమంతు బాలకృష్ణ, అన్నెపు భాస్కరరావు, రాడ విజయ్‌కుమార్, సనపల చెల్లంనాయుడు, కోరుకొండ వెంకటరమణ, బెండి రాము తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మేనిఫెస్టోని ప్రజలు నమ్మరు

### వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

ఆముదాలవలస, మే 30, ప్రభాతవార్త




మొన్న మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో వట్టి బూటకమని, ఆ హామీలను ప్రజలు నమ్మరని, వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో గల జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీలలో కనీసం 25శాతం కూడా నెరవేర్చలేదని, అందుకు ప్రజలు తిడతారని భయపడి 2014 మేనిఫెస్టోని తెలుగుదేశం పార్టీ వెబ్‌సైట్ నుంచి తీసేశారని, అట్టి మోసగాడైన చంద్రబాబును ప్రజలు మళ్లీ ఎలా నమ్ముతారని రవికుమార్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గౌరవించి మేనిఫెస్టోని పవిత్ర గ్రంథంలా భావించి బాధ్యతగా అమలు పర్చిన వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తున్న వ్యక్తి మన జగనన్న అని చింతాడ రవికుమార్ అన్నారు. 2019 జగనన్న మేనిఫెస్టోని 2014 చంద్రబాబు మేనిఫెస్టోని పట్టుకుని వాటి అమలు గురించి చర్చించే దమ్ము ఏ తెలుగుదేశం నాయకునికైనా ఉందా అని రవికుమార్ సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి రవికుమార్, ముద్దాడ ఈశ్వరరావు, కొప్పల ఈశ్వరరావు, అన్నెపు కృష్ణ, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## సన్మానసభలో సౌకర్యాలు కరువు

ఆముదాలవలస, మే 30, ప్రభాతవార్త

ఆమదాలవలస మండలంలో గల 19 గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామ వలంటీర్లకు పట్టణంలోగల ఎస్ఎస్ఎన్ కళ్యాణ మండపంలో మంగళవారం వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని మండల పరిషత్ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొని గ్రామాల్లో వారు అందిస్తున్న సేవల గురించి వివరించారు. అయితే ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అధికారులు పూర్తిస్థాయిలో నిర్వహించలేకపోవడంతో గ్రామవలంటీర్లు అసౌకర్యానికి గురయ్యారు. మండలంలో 295 మంది గ్రామ వలంటీర్లు సుమారు 50 మంది పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఉదయం 10 గంటలకు ప్రారంభించిన ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1.30 గంటల వరకు సాగింది. కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో వలంటీర్లు హాజరు కావడం వలన చాలా మందికి కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు తాగడానికి మంచినీరు, టీ, బిస్కెట్ వంటివి వలంటీర్లుకు అందించకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమం సక్రమంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లాస్థాయి అధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. కానీ మండల అధికారులు అందుకు తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చిందని వలంటీర్లు చర్చించుకుంటున్నారు. సన్మాన కార్యక్రమం మండల స్థాయిలో నిర్వహించడానికి ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేస్తుందని జిల్లా అధికారులు చెప్పినా కనీసం మంచినీరు కూడాఅందించకపోవడంపై పలువురు విమర్శలు చేశారు. ఈ అసౌకర్యాల విషయం గురించి స్థానిక ఎంపీడీఓను 'ప్రభాతవార్త' వివరణ కోరగా స్పందించలేదు.

## గ్రంథాలయాల్లో ఉత్సాహంగా ఆటలు, డ్రామాలు

సంతబొమ్మాళి, మే 30, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిధిలోని సంతబొమ్మాళి, నౌపడ శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాల్లో విద్యార్థులు ఆటలు, డ్రామాలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సంతబొమ్మాళి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు ఇండోర్ గేమ్స్ ఆడించారు. నౌపడ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి బి.రూపావతి ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లిప్రేమ అనే లఘు నాటికను విద్యార్థులతో వేయించారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఎలా చూసుకోవాలి అనే అంశంపై నాటిక పలువురికి కంట తడి తెప్పించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నౌపడలో ఘనంగా వెంకటేశ్వర ఆలయ వార్షికోత్సవం

సంతబొమ్మాళి, మే 30, ప్రభాతవార్త



మండలం నౌపడలో శ్రీవెంకటేశ్వర ఆలయంలో మంగళవారం ఆలయ 18వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమై స్వామి వారికి అభిషేకం, యజ్ఞం, కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సాయంకాలం స్వామి వారికి పురవీధుల్లో ఊరేగింపు జరిగింది. ఊరేగింపులో కోలాటం అందరినీ ఆకర్షించింది. భక్తులు పెద్ద ఎత్తున వార్షికోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి పాల్గొని వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

## బోరుబావి ప్రారంభించిన జెడ్పీటీసీ



సంతబొమ్మాళి, మే 30, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం హనుమంతునాయుడపేట పంచాయతీ పరిధిలోని పెద్దకేసునాయుడుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన బోరుబావిని జెడ్పీటిసి పాల వసంతరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ గ్రామంలో నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని బోరుబావి కోసం జెడ్పీ నిధుల నుంచి నిధులు మంజూరు



చేయించారు. ఈ మేరకు పూర్తయిన బోరుబావిని కొబ్బరికాయ కొట్టి గ్రామస్తులకు త్రాగునీరు అందించారు. అలాగే వైసీపీ ప్రభుత్వ పాలన నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సంతబొమ్మాళి మండల నాయకులు, ప్రజలు సమక్షంలో జెడ్పీటీసీ కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైస్ ఎంపీపీ ప్రతినిధి నక్క భీమారావు, స్థానిక సర్పంచ్ పాల మహాలక్ష్మి, మహేష్, అట్టాడ అప్పలనాయుడు, నక్కిట్ల నరేష్, తిప్పనశంకర్‌రెడ్డి,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే పల్లెలు ప్రశాంతత

కోటబొమ్మాళి, మే 30, ప్రభాతవార్త

ఆధ్యాత్మిక చింతనతోనే పల్లెలు ప్రశాంతంగా ఉంటాయని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపురామ్మోహన్‌నాయుడు అన్నారు. హరిశ్చంద్రపురం పంచాయతీ వింజాంపాడు గ్రామంలో శ్రీ ఉమాసర్వేశ్వర ఆలయ బాలలింగ శ్రీవినాయకస్వామి, సుబ్రహ్మణ్వేరస్వామి, శ్రీఉమాదేవి, శ్రీఅభయాంజనేయస్వామి, శ్రీఆదిత్యాది నవగ్రహ, సద్గురు శ్రీషిర్డి సాయినాథ్, శ్రీదత్తాత్రేయ ధ్వజస్తంభ నందీశ్వరస్వామి వార్ల విగ్రహ శిఖర ప్రతిష్ట మహోత్సవంలో మంగళవారం ఆయనపాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఆలయాలు నిర్మాణాలకు ముందుకు వచ్చిన స్వర్గీయ చంద్రయ్య మాస్టారు జ్ఞాపకార్థం ఆయన సతీమణి రమణమ్మకు ఆయన అభినందనలు తెలుపుతూ దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరూ ముందుకు రావాలని ఆయన కోరారు. హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ మహిళ విభాగంఅధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ,శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు తదితరులుకు దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. వీరితో పాటు జిల్లా తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి దాసరి కృష్ణవర్ధన్ (కిట్టు), హనుమంతు అప్పలరాజు, బగాది రాము, దుంపల జగన్,బగాది సూర్యనారాయణ, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.



# శ్రీకాకుళం వార్త



## మోబిల్ నూతన బ్రాండ్ అంబాసిడర్‌గా హృతిక్‌రోషన్

సరుబుజ్జిలి, మే 30, ప్రభాతవార్త

మోబిల్ ట్రేడ్ మార్క్ లూబ్రికేషన్ సాంకేతిక ఆవిష్కరణలో విశ్వగురువు, వీరు నేడు బాలీవుడ్ సూపర్‌స్టార్ హృతిక్‌రోషన్‌ను వారి సరికొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్టు ప్రకటించారు. ఆత్మవిశ్వాసానికి, అసామాన్య శక్తికి ప్రతీక అయిన హృతిక్ మానవ పురోగతికి, విశ్వాస నిర్మాణానికి, కస్టమర్‌లు వారి అసలైన శక్తిని తెలుసుకునేలా చేయాలనే మోబిల్ బ్రాండ్ విలువలకు సిసలైన ఉదాహరణగా నిలుస్తారని భాగస్వామ్యా న్ని ప్రకటిస్తూ ఎక్సాన్ మొబైల్ లూబ్రికెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ విపిన్ రానా అన్నారు. భారతదేశంలో మోబిల్ లూబ్రికెంట్స్ కోసం హృతిక్‌రోషన్‌తో భాగస్వామ్యం చెందడం మాకు ఎంతో ఉత్తేజాన్ని కలిగిస్తుందన్నారు.

## స్పీకర్ తమ్మినేని అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే




కొత్తూరు, మే 30, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర శాసనసభా స్పీకర్ తమ్మినేని సీతారాం ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయు డుపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై పాతపట్నం మాజీ ఎమ్మెల్యే పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి తీవ్రస్థాయిలో ఖండించారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తూరులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాతూ ఒక స్పీకర్‌గా ఉండి నువ్వు ఏం మాట్లాడుతున్నావో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. రాజకీయాలతీతంగా ఉండి నీ పదవీ బాధ్యతలు మర్చి స్పీకర్ తన హద్దులు దాటి అతిక్రమించి మా అధినేతపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సమంజసం కాదన్నారు. నీకు రాజకీయ బిక్ష పెట్టిన పార్టీని అలానే చాలాసార్లు మంత్రగా కలిసి పనిచేసిన నాయకునికే ఇన్ని మాట్లాడడానికి నీకు నోరు ఎలా వచ్చిందని అడుగుతున్నానన్నారు. మా అధినేత చంద్రబాబునాయుడుకి ప్రజల్లో పెరుగుతున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక అసహనంతో మాట్లాడుతున్నారే తప్ప మరొకటి కాదని కలమట నొక్కి వక్కానించారు. జెడ్ ప్లస్ సెక్యూరిటీ తొలగిస్తే నారా చంద్రబాబునాయుడు ఫినిష్ అని అనడం చాలా తప్పు అని అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రానికి రాజ్యాంగ బద్ధమైన పదవి స్పీకర్ పదవిని ప్రతిభ భారతి, నాదెండ్ల మనోహర్, కిరణ్‌కుమార్‌రెడ్డి, నారాయణమూర్తి, యనమల రామకృష్ణుడు వంటి ఎంతో మంది చేశారు కాని ఇలాంటి స్పీకర్‌ను ఇంత వరకు చూడలేదని వ్యాఖ్యానించారు. మా అధినేతపై హత్యకుట్ర జరుగుతుందని ఏదైనా జరిగితే పూర్తి బాధ్యత స్పీకర్ తమ్మినేని సీతారాం పూర్తి బాధ్యులని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో పాతపట్నం తెదేపా ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి, మండల నాయకులు పొత్రకొండ మోహనరావు, అగతముడి అరుణ్‌కుమార్, నెల్లి అచ్చుతరావు, లోతుగెడ్డ భగవాన్‌నాయుడు, ముగితి కృష్ణ, పెద్దిన అమర్, సంతోష్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న కమలానంద భారతి మహాస్వామిజీ



కోటబొమ్మాళి, మే 30, ప్రభాతవార్త

కోటబొమ్మాళిలో వేంచేసి యున్న శ్రీకొత్తమ్మ తల్లిని విజయవాడకు చెందిన భువనేశ్వరి పీఠాధిపతులు పూజశ్రీ కమలానంద భారతి మహాస్వామిజీ మంగళవారం దర్శించుకున్నారు. అనం తరం భక్తులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ హిందు సనాతన ధర్మాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపైన ఉందని భక్తులకు ప్రబోధించారు. ఇలా నిరంతర పూజలు ఆచరించడం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరిగి గ్రామాల్లో శాంతి, భక్తులకు మనశ్శాంతి పెరుగుతుందన్నారు. అంతకు ముందు ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ, దేవాలయ పాలక మండలి చైర్మన్ బోయిన మాధవి కృష్ణారావు, వేదపండితులు పూర్ణకుంభంతో మంగళవాయిద్యాల మధ్య ఆలయ ప్రధాన ద్వారం నుంచి అమ్మవారి గర్భగుడి వరకు తోడ్కొని వచ్చారు. అనంతరం ప్రవచనకారులు స్వామిజీకి ఘనంగా సన్మానించారు.

## అమ్మవారికి చల్లదనం...

కోటబొమ్మాళి, మే 30, ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలో వెలసియున్న శ్రీఊరమ్మతల్లి ఉత్సవాలు జరిగి ఒక సంవత్సరం గడచిన సందర్భంగా మంగళవారం అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో చల్లదనం కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి మేళతాళాలతో మహిళలు పెద్దఎత్తున ముర్రాటలతో వచ్చి చల్లదనం చేశారు. ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక చింతన నెలకొంది.

## లైన్‌మేన్ ఈశ్వరరావు సేవలు మరువరానివి

మెళియాపుట్టి, మే 30, ప్రభాతవార్త



పరశురాంపురం సచివాలయంలో జూనియర్ లైన్‌మెన్ వీడ్కోలు సభ నిర్వహించారు. సర్పంచ్ ప్రసాదరావు లైన్‌మెన్ ఈశ్వరరావు సేవలు గుర్తు చేసుకున్నారు. అతని సేవలు మరువురానివని కొనియాడారు. అనంతరం కార్యక్రమంలో జూనియర్ లైన్‌మెన్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో చేసిన సేవలను గుర్తు చేస్తూ నన్ను ప్రోత్సహించి అభినందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.లైన్‌మెన్‌కు సర్పంచ్‌లు, సచివాలయం సిబ్బంది,వలంటీర్లు కలిపి శాలువ, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

సోంపేట. మే 30, ప్రభాతవార్త

సోంపేట మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టుల భర్తీకి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సోంపేట ఎంపీడీఓ వెంకటరమణ తెలిపారు. మండలంలో సోంపేట 4, కొర్లాం 1, జింకిభద్ర 1 ఖాళీగా ఉన్న వాలంటీర్లు పోస్టులకు అర్హులైన అభ్యర్థులు బుధవారం ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

# పెర్ఫార్మెన్స్ ఎక్కువ.. పేమెంట్ తక్కువ!

## సిఎస్కేటీమ్‌లో చెలరేగిన యువ క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ గత సీజన్‌లో పాయింట్ల పట్టికలో చివరినుంచి రెండోస్థానంలో ఉన్న చెన్నై ఈసారి ఏకంగా ఛాంపియన్‌గా వచ్చి ఆశ్చర్యం కలిగించింది. టోర్నీ ఆసాంతం ఆల్ రౌండ్‌ప్రదర్శన చూపించి ఐదో టైటిల్‌ను ఖాతాలో వేసుకుంది. సిఎస్కే సక్సెస్‌క్రెడిట్‌కు కెప్టెన్‌ధోనీ పాత్రకీలకమే. అంతగా సీనియర్లుకాని యువకులను ప్రోత్సహించి జాతిరత్నాల్లా వారిని మలిచాడు. ఈసీజన్‌లో చెన్నై ఛాంపియన్‌గా నిలవడంలో కీలకపాత్ర పోషించిన క్రికెటర్లలో కొంతమందికి తక్కువ పారితోషికాలే ఉన్నాయి.

కానీ తమ పేమెంట్‌కు మించిన ఆటతీరుతో వారంతా ఔరా అనిపించుకున్నారు. ఫైనల్‌మ్యాచ్‌లో చివరి రెండు బంతులకు జడేజా కొట్టిన ఆరు, నాలుగు ఎంత విలువైనవో ఇన్నింగ్స్ ఆరంభంలో ఓపెనర్ డేవాన్‌కాన్వేచేసిన 47 పరుగులుకూడా అంతేకీలకం. 25 బంతుల్లో నాలుగుఫోర్లు రెండుసిక్సులసాయంతో 47 పరుగులుచేసాడు. సీజన్‌లో కాన్వే 16 మ్యాచ్‌ల్లో 48.63 సగటుతో 672 పరుగులుచేసాడు. అయితే ఆతడి పారితోషికం కోటిరూపాయలు. పారితోషికం సీనియారిటీకి తక్కువే అయినా పెర్ఫార్మెన్స్ ఎక్కువేనని తెలుస్తోంది. అలాగే అజింక్యా రహానెను రూ.50 లక్షలకే సొంతంచేసుకున్న సిఎస్కేకు చివరిమ్యాచ్‌లో చెలరేగిపోయాడు.

దూకుడుచూపించాడు. ముంబయిపై 61, రాజస్థాన్‌పై 31, బెంగళూరుపై 37, కోల్‌కత్తాపై 71 పరుగులు మేటి ఇన్నింగ్స్ ఆడి సెలక్టర్ల దృష్టిలోపడి డబ్ల్యుటిసి ఫైనల్‌కు వచ్చాడు. ఈసీజన్‌లో 14 మ్యాచ్‌ల ఆడిన రహానె 326 పరుగులుచేసాడు. అలాగే శ్రీలంక యువపేసర్ మతిసా పతిరణకూడా చెలరేగిపోయాడు. ఆతడిని జూనియర్ మలింగా అంటారు. 20 లక్షలకే సొంతంచేసుకున్న సీఎస్కే పేమెంట్‌కు మించి ఆటను చూపించాడు. 19 వికెట్లుతీసాడు.

అలాగే తుషార్‌దేశ్‌పాండేను 20 లక్షలకే కొనుగోలుచేసింది. ఈసీజన్‌లో 16 మ్యాచ్‌లు ఆడి 9.92 ఎకానమితో 21 వికెట్లుతీసాడు. పవర్‌ప్లేలో వికెట్లు తీయడం దేశ్‌పాండే ప్రత్యేకత. ఆతడికి చెల్లించిన మొత్తంకంటే ఆటతీరు అదిరిపోయింది. ఇక రవీంద్రజడేజా తర్వాత ప్రధాన స్పిన్నర్ మహీశ్‌తీక్షణ ఒక్కడే. 22 ఏళ్ల స్పిన్నర్‌కు గత ఏడాదికూడా సిఎస్కేతో పరిచయం ఉంది. ఈసీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో ఎనిమిది ఎకానమీతో 11 వికెట్లుతీసాడు. గుజరాత్‌తో క్వాలిఫయర్‌వన్‌లో హార్ధిక్ పాండ్య, విజయ్‌శంకర్‌లను పెవిలియన్‌కు పంపించాడు. చెన్నై సూపర్‌కింగ్స్ ఆతడికి రూ.70 లక్షలుచెల్లించింది.

# జైషాపై చెన్నై ఫ్యాన్స్ ఆగ్రహం

**అహ్మదాబాద్:** బిసిసిఐ సెక్రటరీ జైషాపై సిఎస్కే ఫ్యాన్స్‌తోపాటు దక్షిణభారత నెటిజన్లు సైతం ఆగ్రహంతో ఉన్నారు. సోషల్‌మీడియాలో జైషాను ఏకిపారేస్తున్నారు. ఐపిఎల్ 2023 సీజన్‌ఫైనల్ సందర్భంగా జైషాచేసిన సంజ్ఞలు వారి ఆగ్రహానికి కారణం అయ్యాయి. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ఐదు వికెట్ల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసింది. ఈమ్యాచ్‌లో జైషా తన సొంత రాష్ట్ర ఫ్రాంచైజీ అయిన గుజరాత్‌టైటాన్స్‌కు మద్దతు తెలిపారు. గుజరాతీగా ఆరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌తో ఉన్న అనుబంధం నేపథ్యంలో జైషా మద్దతు ఇవ్వడంలో తప్పులేదు. కానీ బిసిసిఐ కార్యదర్శిగా ఆసియా క్రికెట్‌కౌన్సిల్ అధ్యక్షుడుగా కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా తనయుడిగా చాలాబాధ్యతాయుతంగా ఉండాలి. ఒకదశలో గుజరాత్ టైటాన్స్ విజయం ఖాయమని అంతా అనుకున్నారు. చెన్నై అభిమానులు ఓటమి తప్పదనే బాధను దిగమింగుకోలేక కన్నీటిపర్యంతం అయ్యారు. టైటాన్స్ యువ ఆటగాళ్లు శుభ్‌మన్‌గిల్ విజయం తమదేనన్నట్లు వేడుకలుచేసాడు. డగౌట్‌లో ఉన్న జౌషా తన చేతితో అసభ్యకరమైన సంజ్ఞచేసారు. అంటే మంచిగా అయిందని తన చేతిని ఊపుతూ సంతోషం వ్యక్తంచేసారు. అయితే జైషా ఉపయోగించిన ఆసంజ్ఞ బూతు సంజ్ఞకు ఎక్కువ వినియోగిస్తారు. దీనిపై నెటిజన్లు మండిపడుతున్నారు. దక్షిణాది జట్లన్నా, ప్రజలన్నా జైషాకు ఎంత వివక్ష ఈ విడియో అర్థంచేస్తోందని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేసారు.



# ఐపిఎల్ విక్టరీతో ధోనీ భావోద్వేగం

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ చాంపియన్‌గా అవతరించేందుకు రవీంద్రజడేజా కీలక ఇన్నింగ్స్ దోహదంచేసింది. చివరి బంతికి బౌడరీ బాది డక్‌వర్త్‌లూయిస్‌ప్రకారం ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. రవీంద్రజడేజా తన అసాధారణ బ్యాటింగ్‌తో చెన్నై తన చరిత్రాత్మక విజయం సాధించింది. 16 ఏళ్ల లీగ్ చరిత్రలో ఐదో టైటిల్‌ను సొంతంచేసుకున్న చెన్నై ముంబయి ఇండియన్స్ తోపాటే నిలతిచింది. ఎప్పుడూ మిస్టర్‌కూల్‌గా కనిపించే కెప్టెన్ మహేంద్రసింగ్ దోనీ ఈసారి భావోద్వేగానికి లోనయ్యాడు. ఉబికి వస్తున్న కన్నీటిని ఆపుకోలేకపోయాడు. మ్యాచ్‌ను గెలిపించిన రవీంద్రజడేజాను ఎత్తుకుని మరీ మనసారా ఏడ్చేసాడు. అభిమానులు తనపై చూపించిన ప్రేమకే భావోద్వేగానికి లోనయ్యానని మ్యాచ్ తర్వాత ధోనీ చెప్పాడు. నా కెరేర్‌కు చివరిదశకావడంతో కాస్త భావోద్వేగానికి లోనయ్యా. ఇక్కడే తొలిమ్యాచ్‌కోసం బరిలోకి దిగినపుడు అభిమానులు నాపేరును పలుకుతుంటే ఎమోషనల్ అయ్యా. డగౌట్‌లో ఉన్న నాకళ్లల్లో నీళ్లు తిరిగాయి. అప్పుడే ఈ సీజన్‌ను ఆస్వాదిస్తూ ఆడాలనిభావించే అలాగే చెన్నై జట్టుకూడా ఇదేపరిస్థితి. నాగేమ్‌చూసేందుకు వచ్చిన అభిమానులకు రుణపడి ఉంటా. నావ్యక్తిత్వం ఎప్పటికీ మాచర్చుకోను. ప్రతి ట్రోఫీ ప్రత్యేకమే. ప్రతిమ్యాచ్‌లోనూ ఉత్కంఠ ఉండటమే ఐపిఎల్ స్పెషల్ అందుకోసం ఎప్పుడూ సిద్ధంగా ఉండాలనిధోనీ చెప్పుకొచ్చాడు.

# గుజరాత్ కోచ్ అత్యుత్సాహం వల్లే ఓటమి

## ఫైర్ అవుతున్న జీటీ ఫ్యాన్స్




**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్ టైటిల్ డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ చేజేతులా వదులుకుంది. చెన్నై సూపర్‌కింగ్స్‌తో చివరిబంతివరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ ఐదు వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. మ్యాచ్ ఆసాంతం పూర్తి ఆధిపత్యం చెలాయించిన గుజరాత్ టైటాన్స్ చివరి రెండుబంతుల్లో తడబడి రన్నరప్‌గా నిలిచింది. గుజరాత్ టైటాన్స్ హెడ్‌కోచ్ ఆశిష్‌నెహ్రా అత్యుత్సాహమే ఆజట్టు కొంపముంచింది. తనదైన కోచింగ్‌తోజట్టుకు విజయాలు అందించి అరంగేట్రసీజన్‌లోనే ఛాంపియన్‌గా నిలబెట్టిన నెహ్రా ఈసీజన్‌లోనూ అదేజోరు చూపించాడు. ఫుట్‌బాల్‌కోచ్‌మాదిరి బౌండరీ లైన్‌వద్ద నిలబడి పదేపదే ఆటగాళ్లతో మాట్లాడుతూ కీలకసూచనలు ఇస్తూ జట్టు విజయాల్లో కీలకపాత్రపోషించాడు. తన కోచింగ్‌ను వీరేంద్రసెహ్వాగ్ వంటి మాజీ క్రికెటర్లువిమర్శించినా పట్టించుకోలేదు. టేటుబల్‌టాపర్గఆ గుజరాత్ నిలవాలన్న లక్ష్యంతోపనిచేసాడు. సిఎస్కేతోజరిగిన ఫైనల్‌లోనూ నెహ్రా తన మార్కుకోచింగ్‌ను చూపించాడు. శుభమన్‌గిల్‌ఔట్ అయినా సాయిసుదర్శన్‌తో చెన్నై బౌలర్లకు చెక్‌పెట్టాడు. ఆతని బ్యాటింగ్‌లో భారీ లక్ష్యం అందుకున్నా వర్షం వారిప్రణాళికలు తల్లకిందులుచేసింది. అయితే చిట్టచివరి బంతుల్లోనే కోచ్‌గా ఆశిష్‌నెహ్రా ఘోర తప్పిదంచేసాడు. మంచి మూవ్‌మెంట్‌లో బౌలింగ్‌చేస్తున్న మోహిత్‌శర్మకు అనవసర సలహాలిచ్చాడు. వాటర్‌బాయ్‌తో ఆతనికి ప్రత్యేకసందేశం పంపించాడు. బౌలింగ్‌ప్రణాళికలో మార్పులుచేయాలనిసూచించినట్లు తేలింది. చివరి రెండు బంతులువేసేందుకు టైమ్ తీసుకోవడంతో జడేజా ఊపిరి తీసుకున్నాడు. ఒతిత్తడిని పక్కనపెట్టి స్వేచ్ఛగా భారీ షాట్లుఆడాడు. నాలుగు బంతులను కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసిన మోహిత్‌శర్మ నెహ్రా అనవసర ఉత్సాహంతోపాటు పాండ్యా చిట్‌చాట్‌తో ఒత్తిడికి గురయ్యాడు. యార్కర్‌వేసే ప్రయత్నంలో ఐదో బంతిస్లాట్‌లోపడగా జడేజా లాంగాన్‌దిశగాసిక్స్ బాదాడు. చివరి బంతిని లైన్‌మిస్ అయి లెగ్‌స్టంప్‌దిశగా ఫుల్‌టాస్ వేస్తే జడేజా షార్ట్‌ఫైన్‌లెగ్‌దిశగా బౌండరీ రాబట్టి విజయాన్ని తీసుకొచ్చాడు.

# జడేజాకు భార్య పాదాభివందనం

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023ఫైనల్‌మ్యాచ్ అభిమానులకు అసలైన క్రికెట్‌మజా అందించింది. చివరి రెండు బంతుల్లో పదిపరుగులుచేయాల్సి ఉండగా జడేజా ఒక సిక్స్, ఒక ఫోర్ బాదిసిఎస్కేను ఐదోసారి చాంపియన్‌గా నిలిపాడు. ఈ ఫైనల్‌మ్యాచ్‌కోసం జట్టు ఆటగాళ్ల కుటుంబసభ్యులుకూడా స్టేడియానికివచ్చారు. వీరిలో జడేజా భార్య జామ్‌నగర్ నార్త్ ఎమ్మెల్యే రివాబా జడేజాకూడా ఉంది. చివరి బంతికి ఫోర్‌బాది జట్టును గెలిపించగానే అభిమానులతో పాటు ఆటగాళ్ల కుటుంబసభ్యులుకూడా ఆనందంలో మునిగితేలిపోయారు. ఈ క్రమంలో స్టాండ్స్‌నుంచి మ్యాచ్‌ను వీక్షిస్తున్న రివాబా భావోద్వేగానికి లోనయింది. క్రీడామైదానంలోకి వెళ్లి జడేజాపాదాలకు నమస్కరించింది. తర్వాత జడేజాను కౌగలించుకుంది. తర్వాత ట్రోఫీతో కెప్టెన్‌దోనీతో కలిసి వీరు ఫోటోలు దిగారు.

# ఆటకు అంబటి అల్విదా!

## ఐపిఎల్ టోర్నీ విక్టరీతో మహదానందం



**చెన్నై:** తెలుగు క్రికెటర్ అంబటి రాయుడు ఆటకు పూర్తిగా గుడ్‌బై చెప్పాడు. అంతకుముందే అంతర్జాతీయ క్రికెట్‌నుంచి వైదొలిగిన రాయుడు ఐపిఎల్‌ఫైనల్‌ముగిసాక లీగ్‌క్రికెట్‌కు కూడా రిటైర్మెంట్‌ప్రకటించాడు. ఐపిఎల్ టైటిల్ గెలిచిన ఆనందంలో సగర్వంగా ఆటనుంచి తప్పుకున్నాడు. చెన్నై ఆటగాడిగా రాయుడి ఖాతాలో ఆరుటైటిళ్లు చేరాయి. ఐపిఎల్ చరిత్రలో ఇప్పటివరకూ రోహిత్‌శర్మ మాత్రమే ఆరుఐపిఎల్ టైటిళ్లు గెలుపొందగా తాజాగా రాయుడు కూడా రోహిత్‌కు జతకలిసాడు. 2010లో ఐపిఎల్‌లోకివచ్చిన రాయుడు రెండు దిగ్గజ ఫ్రాంచైజీలు ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌తరపున ఆడాడు. అంబటి రాయుడు ఎనిమిదిసార్లు ఐపిఎల్ ఫైనల్‌చేరగా ఆరుసార్లు టైటిల్ గెలిచాడు. కేవలం రెండుసార్లుమాత్రమే ఆతడిజట్టుఫైనల్‌లో ఓడింది. ధోనీ అత్యధికంగా 28 సార్లు ఐపిఎల్‌లో ప్లే ఆఫ్స్‌కి చేరితే రాయుడు 23సార్లు ప్లేఆఫ్స్ ఆడాడు. అంబటిరాయుడు ముంబయి ఇండియన్స్, చెన్నై జట్లతరపున ఐపిఎల్ టైటిల్లు గెలిచారు. 2013, 2015,2017ల్లో ముంబయి తరరపున ఆడినరాయుడు టైటిల్ గెలిచాడు. 2013లో చెన్నైతో జరిగిన ఫైనల్‌లో రాయుడు కీలక ఇన్నింగ్స్‌లో 37 పరుగులుచేసాడు. 2015లో అదేజట్టుపై 36 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 2018లో చెన్నై జట్టుతరపున ఆడిన రాయుడు బ్యాటింగ్‌తో చెలరేగాడు. 43 సగటున 149.75 స్ట్రైకురేట్‌తో 602 పరుగులుచేసాడు. ఆసీజన్‌లో సన్‌రైజర్స్ ఆతడు సెంచరీనమోదు చేసాడు. రాయుడు సిఎస్కేకు ఆడిన ఈ ఆరేళ్లలో 2018, 2921, 2023ల్లో జట్టు ఫైనల్ గెలిచింది.

# భారత్ ఆర్థికవృద్ధి భేష్: ఆర్‌బిఐ

**ముంబై, మే 30:** మునుపటి ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టమైన పనితీరును ప్రదర్శించిందని ఆర్‌బిఐ విడుదల చేసిన వార్షిక నివేదికలో వెల్లడించింది. ఈ క్రమంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా అవతరించిందని పేర్కొంది. ద్వితీయార్థంలో గ్రామీణ డిమాండ్ తగ్గడం, వినియోగం బలహీన పడడం కనిపించాయని నివేదించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒత్తిళ్ల కారణంగా వృద్ధి మందగించడం, కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మార్కెట్లలో అస్థిరతలను పెంచాయి. వీటి మధ్య భారత ఆర్థిక వ్యవస్థ ప్రతికూల నష్టాలను ఎదుర్కొంటుందని ఆర్‌బిఐ తెలిపింది. ఈ అనిశ్చితి వాతావరణంలో భారతదేశంలో ప్రైవేట్ పెట్టు బడులు తగ్గుముఖం పట్టాయని ఆర్‌బిఐ హైలైట్ చేసింది. అలాగే ద్రవ్యోల్బణం ఒత్తిళ్ల వినియోగదారుల నుంచి డిమాండ్ తగ్గించి వృద్ధి నెమ్మదించేలా చేయవచ్చని హెచ్చరించింది. ప్యాసింజర్ కార్లలో రికవరీతో పోలిస్తే ధర సెన్సిటివ్-ఎంట్రీ-లెవల్ కార్లలో వృద్ధి నెమ్మదిగా ఉండవచ్చని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పేర్కొంది. దేశంలోని గ్రామీణ డిమాండ్ అణచివేయబడినందున ద్విచక్రవాహనాల అమ్మకాల్లో తగ్గింది. 2023లో వ్యవసాయ, వ్యవసాయేతర కార్మికుల వేతన వృద్ధి వరుసగా 5.8శాతం, 4.9శాతం తగ్గాయి. కరోనా సమయంలో గ్రామీణ డిమాండ్, పట్టణ ఆర్థిక వ్యవస్థతో పోలిస్తే నెమ్మదిగా ఉన్నప్పటికీ కోలుకుందని రిజర్వ్ బ్యాంకు గుర్తించింది. అయితే ఆర్థిక కార్యకలాపాల్లో పెరుగుదల కనిపించినప్పటికీ, వాస్తవ గ్రామీణ వేతన వృద్ధి నిలిచిపోయిందని పేర్కొంది. అంతర్జాతీయ ప్రతికూలతల మధ్య భారత ఆర్థిక వ్యవస్థ క్రితం యేడాదిలో వాస్తవ జిడిపిలో 7శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆర్‌బిఐ అంచనా వేసింది. గత ఐదేళ్లలో సగటున 12శాతం ప్రపంచవృద్ధికి భారత్ దోహదపడినట్లు ఆర్‌బిఐ పేర్కొంది.




# రెండు మారిషస్ కంపెనీలపై ఐటి నజర్

**ముంబై, మే 30:** అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి హిండెన్‌బర్గ్ నివేదికలో పేర్కొన్న రెండు మారిషస్ కంపెనీలు పదేళ్లకు పైగా భారతీయ పన్ను అధికారుల విచారణలో ఉన్నాయంటూ ఒక నివేదిక వెల్లడించింది. 2017 ప్యారడైజ్ పేపర్స్ దర్యాప్తులో పొందిన రికార్డులు మావి ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ లిమిటెడ్ సెప్టెంబరు 2012లో మారిషస్ రెవెన్యూ అథారిటీ నుంచి నోటీసును అందు కుంది. ఈ నోటీసు సమాచారాన్ని పంచుకోవడానికి, ప్రత్యక్ష పన్ను ఎగవేత ఒప్పందం కింద భారతీయ పన్ను అధికారులకు ఫార్వర్డ్ చేయడానికి ఉద్దేశించబడింది. అలాగే 2005లో అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించిన లోటస్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ జులై 2014లో ఇదే తరహా నోటీసులను అందుకుంది. అయితే అమెరికాకు చెందిన రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ తన నివేదికలో మొత్తంగా మారిషస్‌కు చెందిన ఐదు కంపెనీల గురించి ప్రస్తావించింది. అవన్నీ దాదాపు ఒకటిన్నర దశాబ్ధంగా అదానీ గ్రూప్ కంపెనీ ల్లో గణనీయమైన వాటాలను కలిగి ఉన్నాయి. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన



నిపుణుల కమిటీ ప్రకారం మార్కెట్ రెగ్యులేటరీ సెబి అక్టోబరు 2020 నుంచి పరిశీలిస్తున్న 13 విదేశీ సంస్థలలో నాలుగు అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినవి ఉన్నాయి. క్రెస్టా, లోటస్, మావి, ఇతర కంపెనీల కోసం ఫండ్ డాక్యుమెంట్ లను సవరించడం, రికార్డింగ్ చేయడం కోసం ఆపిల్‌బై ఆగస్టు 2010లో మోంటెరోసాపై ఛార్జీ విధించిం దని రికార్డులు చూపిస్తున్నాయి. సెబి నిబంధనలను ఉల్లంఘించినందుకు సెటిల్‌మెంట్ ఫీజు కోసం మావి రూ.10 లక్షల చెల్లింపును మే 2010లో సెబి ఆమోదించింది. అప్పట్లో మావికి అదానీ ట్రాన్స్‌మిషన్‌లో 1.86 శాతం, అదానీ టోటల్ గ్యాస్ కంపెనీలో 2.72శాతం వాటాలున్నాయి. అలాగే అదానీ గ్రూప్ ఎనర్జీలో 2021 వరకు 1.19శాతం వాటాలను కలిగి ఉంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మే 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా లాభనష్టాల మధ్య ఒడుదుడుకులకు లోనయ్యాయి. ఎట్టకేలకు చివరి గంటన్నరలో కొనుగోళ్ల మద్దతులో లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా నాలుగో రోజూ లాభపడ్డాయి సూచీలు. చివరికి సెన్సెక్స్ 122.75 పాయింట్లు లాభపడి 62,969.13 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 35.20 పాయింట్లు పెరిగి 18,633.85 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, టాటా స్టీల, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్, టైటాన్ కంపెనీ, ఎస్‌బిఐ, భారతీ ఎయిర్‌టెల్, టిసిఎస్ వంటి షేర్లు నష్టపోయాయి. జనవరి-మార్చి త్రైమాసికంలో వీగార్డ్ ఇండస్ట్రీస్ నికర లాభంలో 48.9శాతం తగ్గింది. ఆదాయం మాత్రం 2.7శాతం వృద్ధి చెందింది. దీంతో కంపెనీ షేరు విలువ 0.64 శాతం క్షీణించి రూ.248.25 వద్ద నిలిచింది.

# క్షీణించిన పసిడి ధరలు

**ముంబై, మే 30:** రెండు నెలల క్రితం బంగారం ధరలతో పోలిస్తే ప్రస్తుతం బంగారం ధరలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఓ దశలో బంగారం ధరలు రూ.62వేలకు చేరుకోగా, ప్రస్తుతం రూ.61వేల దిగువకు చేరింది.

అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా తగ్గాయి. తాజాగా ఔన్స్ బంగారం ధర అంతర్జాతీయ మార్కెట్లో 1941 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దేశీయంగా బంగారం ధర విషయానికి వస్తే మంగళవారం 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.100, 24 క్యారెట్లకు రూ.110 చొప్పునతగ్గాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,450, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.60,490గా నమోదైంది. అదేవిధంగా దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,600, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.60,630గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,450 కాగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.60,490గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,500, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.60,530గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాములు 22 క్యారెట్లు రూ.55,450, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.60,490గా నమోదయ్యాయి.



# చైనాలో రికార్డ్ స్థాయికి యువత నిరుద్యోగం

**చైనా, మే 30:** చైనాలో నిరుద్యోగిత రేటు భారీగా పెరిగింది. ఏప్రిల్ నెలలో దేశంలో 16-24 యేళ్ల మధ్య వయస్సు వారి నిరుద్యోగిత రేటు రికార్డుస్థాయిలో 20.4శాతానికి చేరుకుందని చైనా అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నట్లు తెలిపింది. మరో 11.6 మిలియన్ల మంది విద్యార్థులు కాలేజీ, వృత్తి విద్యా పాఠశాలల నుంచి గ్రాడ్యుయేట్ కానున్నారు. అంటే వీరు జాబ్ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధంగా ఉన్నారు. వీరు జాబ్ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి ఒక నెల ముందు గణాంకాలు విడుదలయ్యాయి. చైనా ప్రభుత్వం జీరో-కొవిడ్ విధానంతో లాక్‌డౌన్ విధించింది. దీంతో ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నట్లు నార్త్‌వెస్ట్రన్ విశ్వవిద్యాలయంలో ఎకనామిక్స్ ప్రొఫెసర్ నాన్సీ కియాన్ తెలిపారు. ఈ నివేదికల ప్రకారం చైనా ఆర్థిక పునరుద్ధరణలో ఇతరుల కంటే వెనుకబడి ఉంది. అమెరికాలో 2020లో మహమ్మారి సమయంలో నిరుద్యోగిత రేటు గరిష్టంగా 14.85 శాతానికి చేరుకుంది. 2021లో 9.57శాతానికి తగ్గినట్లు నివేదిక వెల్లడించింది. చైనాలో కరోనా పరిస్థితులు తగ్గాయి. కానీ యువత ఉపాధి రేటును తగ్గించడానికి ప్రాథమిక పరిస్థితులు మాత్రం మెరుగుపడడం లేదు.

# వాణిజ్యం

# నోట్ల రద్దుపై ఆర్‌బిఐ ద్వంద్వ వైఖరి: చిదంబరం

**న్యూఢిల్లీ, మే 30:** రూ.2వేల నోట్ల ఉపసంహారణపై ఆర్‌బిఐ చెబుతున్న కారణాలు సహేతుకంగా లేవని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఆర్థికశాఖ మంత్రి పి.చిదంబరం విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత రూ.2వేల నోట్లను తీసుకురావడం వెర్రి ఆలోచనగా ఎద్దేవా చేసిన ఆయన, ఇప్పుడు దాన్ని ఉపసంహారణకు మూర్ఖపు కారణాలను ఆర్‌బిఐ చెబుతోందన్నారు. రూ.2వేల నోట్ల ఉపసంహారణపై ఆర్‌బిఐ ఇచ్చిన వివరణతో పూర్తిగా విభేదిస్తున్నట్లు ముంబైలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన స్పష్టం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడేందుకు ముంబైలో ఈ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టేందుకు, ఉపసంహరించుకోవడానికి ఆర్‌బిఐ చెప్పిన రెండు కారణాలు సంతృప్తి కలిగించడం లేదన్నారు. తక్షణ అవసరాల కోసమంటూ రూ.2వేల నోట్లను ఆర్‌బిఐ ప్రవేశపెట్టిందని, అయితే 15-20 రోజుల్లోనే ఈ నోటును వినియోగించేందుకు ఎవరూ ఆసక్తి చూపలేదన్నారు. దుకాణదారులు ఈ నోట్లను తీసుకునేందుకు నిరాకరించారని అన్నారు. బ్యాంకులో క్యాషియర్లు రూ.2వేల నోట్లు ఇస్తే, చాలా మంది కస్టమర్లు వాటిని తీసుకునేందుకు నిరాకరించి, రూ.100 నోట్లు ఇవ్వాలని కోరారని గుర్తు చేశారు. చాలా చోట్ల రూ.2వేల నోట్లు చెల్లుబాటు కాని పరిస్థితి నెలకొందని చిదంబరం అన్నారు. ఆర్‌బిఐ ముద్రించిన రూ.2వేల నోట్లలో 50శాతం మేరకు ప్రజా వినియోగానికి రాలేదని, అవి బ్యాంకుల వద్దే ఉండిపోయాయని చిదంబరం అన్నారు. రూ.2వేల నోట్ల జీవన ప్రయాణం నాలుగైదు యేళ్లే ఉంటుందని ఆర్‌బిఐ చెబు తోందని, అయితే రూ.2వేల నోట్లు పెద్దగా చేతులు మారిన దాఖలాలు లేవన్నారు. అయితే 100 రూపాయలు, రూ.50 నోట్లు నిత్యం వందలాది మంది చేతులు మారుతున్నాయని, మరి వాటిని ఎందుకు ఉపసంహరించుకోవడం లేదని ప్రశ్నించారు. ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని, మూర్ఖపు నిర్ణయమని ఎద్దేవా చేశారు. తన నిర్ణయానికి ఆర్‌బిఐ వెర్రి కారణాలు చెబుతోందని విమర్శించారు.



# హెచ్‌యుఎల్ సిఇఒకు రూ.22 కోట్లు పరిహారం

**ముంబై, మే 30:** త్వరగా అమ్ముడయ్యే వినియోగ వస్తువుల (ఎఫ్ఎంసిజి) వ్యాపార దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సిఇఒ, ఎండి భారీ పరిహారాన్ని అందుకున్నారు. వచ్చే నెలలో దిగిపోతున్న సంజీవ్ మెహతా 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.22 కోట్లకుపైగా పరిహారాన్ని అందుకున్నారు. ఇందులో రూ.6.3 కోట్ల బోనస్ కూడా ఉంది. బోనస్ దాదాపు 50శాతం పెరగడంతో సరాసరిగా మొత్తం పరిహారం గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే భారీగా పెరిగింది.




2022-23 ఆర్థిక సంవత్సరంలో 5శాతం అంతర్గత వ్యాల్యూమ్ వృద్ధిని సాధించిన హెచ్‌యుఎల్ 16శాతం వృద్ధితో రూ.58,154 కోట్ల టర్నోవర్ సాధించింది. దాదాపు దశాబ్దం పాటు కొనసాగిన సంజీవ్ మెహతా పదవీ కాలం జూన్ నెలలో ముగియనుంది. ఇన్‌పుట్ కాస్ట్ ద్రవ్యోల్బణం కారణంగా తలెత్తిన కఠినమైన పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని కంపెనీ పోర్ట్‌ఫోలియో అత్యధిక మార్కెట్ వాటా పొందేలా చేసిన ఘనత సంజీవ్ మెహతాకు దక్కుతుంది. జూన్ 27న పదవి నుంచి దిగిపోతున్న సంజీవ్ మెహతా కొత్త సిఇఒ రోహిత్ జావాకు బాధ్యతలు అప్పగించనున్నారు. సింగపూర్ పౌరుడైన రోహిత్ జావా కూడా రూ.21 కోట్లకుపైగా రెమ్యునరేషన్ అందుకుంటారు. ఇందులో రూ.7 కోట్ల టార్గెట్ బోనస్ కూడా ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.